ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా 2లో

తిరుమలలో ఓ మఠం అక్రమ నిర్మాణాలపై విచారణ! 3లో



తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

11-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 11 పేజీలు: 10+4 వెల: 8.00


# ఎన్నికలకు ముందే సిఎఎ అమలుచేస్తాం: అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పౌరసత్వ సవరణ చట్టంను ఈ ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటిమికి 400 సీట్లు వస్తాయిని కేంద్ర మంత్రి అమిత్‌షా అన్నారు. సిఎఎను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వస్తుందని బిజెపి అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధీమా వ్యక్తంచేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. మన ముస్లిం సోదరుల్ని సిఎఎకి వ్యతిరేకంగా తప్పుదోవ పట్టిస్తున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్‌లో హింసను ఎదుర్కొని భారత్‌కు వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడమే సిఎఎ ఉద్దేశం. ఏ ఒక్కరి భారత పౌరసత్వాన్ని లాక్కోవడం కోసం కాదు'అని ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమత్‌షా స్పష్టం చేశారు. సిఎఎ అమలుకు ముందు దానికి సంబంధించిన నిబంధనలను జారీ చేస్తామన్నారు. ఇక, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370 సీట్లు గెలుచుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. మే ఆర్టికల్ 370ని రద్దు చేశాం. అందుకే దేశ ప్రజలు బిజెపి 370 సీట్లు.. మొత్తంగా ఎన్డీయేకు 400సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో ఈ మేరకు మాట్లాడారు. రాష్ట్రీయ లోక్‌దళ్, శిరోమణి ఆకాలీదళ్ వంటి ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరతాయా? అని ప్రశ్నించగా..'మేం ఫ్యామిలీ ప్లానింగ్‌ను నమ్ముతాం. కానీ రాజకీయాల్లో కాదు' అని సమాధానమిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి కూడా అమిత్‌షా స్పందించారు. 1947లో దేశ విభజనకు కారణమైన ఆపార్టీ నేతకు ఈ తరహా యాత్రతో ముందుకు వెళ్లే అర్హతలేదని విమర్శించారు.

## సవాళ్లను ఛేదించి.. అభివృద్ధిని సాధించి..



### సాహస నిర్ణయాలతో సాగిన 17వ లోక్‌సభ

### 18వ లోక్‌సభలోనూ మరిన్ని కీలక నిర్ణయాలు

### బడ్జెట్ సమావేశాల చివరిరోజు ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పదేళ్లపాలనలో ఎన్నో సవాళ్లు ఎదురయినా ప్రజాభీష్టమైన పాలన అందించామని, గడచిన ఐదేళ్లలో అద్భుత ఫలితాలు సాధించామని కరోనా వంటి అనేక ఆటంకాలు వచ్చినా దేశంలో అభివృద్ధి మాత్రం ఆగలేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 17వ లోక్‌సభ బడ్జెట్‌సమావేశాల చివరిరోజున మోడీ కీలక ఉపన్యాసం చేసారు. ట్రిపుల్ తలాక్, అధికరణం 370 రద్దు వంటి అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలిగామని గుర్తుచేసారు. 17వ లోక్‌సభలో తమ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో సంస్కరించు, పనితనం పెంచు, పరివర్తనం చూపించు అన్న మూడు సూత్రాల ఆధారంగానే నడిచిందని అనేక సంస్కరణలు చేసామని, ఎన్నో గేమ్‌ఛేంజర్స్ వంటి నిర్ణయాలు అమలుచేసామని మోడీ అన్నారు. 17వ లోక్‌సభలో నేటితరం కోరుకున్నవన్నీ అమలుకు వచ్చాయని, భావితరం కూడా 17వ లోక్‌సభ చరిత్రాత్మక నిర్ణయాలను విస్మరించబోదని అన్నారు. దేశం ఒక మార్పుదిశగా పయనిస్తోందని, ట్రిపుల్ తలాక్‌రద్దుతోపాటు 370వ అధికరణం రద్దు, ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జి20 సదస్సు నిర్వహణ వంటివి చేపట్టి దేశప్రతిష్టను మరింతపెంచామని అన్నారు. డేటా పరిరక్షణ బిల్లు, ఉగ్రవాదం నిర్మూలనకు కఠిన చట్టాలు, బ్రిటిష్ కాలం నాటి కాలం చెల్లిన బూజుపట్టిన చట్టాలరద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటివి ఎన్నో సాధించుకోగలిగామని అన్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలోనే కొత్తపార్లమెంటుభవనం నిర్మించుకున్నామని, పార్లమెంటు లైబ్రరీని ప్రజల

>>2

## అసంఘటిత మహిళా శ్రామిక భద్రతకు ప్రాధాన్యం

### • వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి • 36 నెలలలోపు చిన్నారులకు 'బాలామృతం' • యేటా రూ. 1861.11 కోట్లతో పౌష్టికాహారం: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి10. ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగం,.ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసే మహిళా శ్రామికుల ఆరోగ్యానికి, భద్రతకు.ఇతర ప్రయోజనాలనికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారికి నిర్దేశిత కాలవ్యవధిలో అన్ని వైద్యపరీక్షల నిర్వహణతో పాటు,వ్యక్తిగత బీమా వంటి సదుపాయాలు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. శ్రామిక రంగాల్లో ఉండే మహిళలకు ఎటువంటి భద్రత కల్పిస్తున్నారనే అంశంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుం దన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ,అర్బన్ ప్రాంత పేద వర్గాలకు చెందిన స్త్రీల్లో రక్తహీనతో పాటుగా సర్వేకల్ క్యాన్సర్ ఎక్కువగా కన్పిస్తోంది.ఈ ఆరోగ్యసమస్యలను నియంత్రణకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని విధాలుగా వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ అధికార యంత్రాంగం, కార్మికశాఖలు చర్యలు చేపట్టాయి. ఆరోగ్యశాఖ కీలకంగా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వ్యవసాయమహిళా కార్మికులు గర్భిణీలుగా ఉన్నప్పుడు వారికి ఆరోగ్యసంరక్షణ, ఇతరంశాలపై ఆరోగ్య కార్యకర్తలు,ఆశావర్కర్లు తగిన పరీక్షలు, మార్గనిర్దేశనంతో పాటు మందులు అందిస్తారు. ఐసిడిఎస్ నుంచి పౌష్టికాహారం అందుతుంది. వారికి మంచి కాన్పుతో పాటు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే విధంగా చర్యలు తీసుకుంటారు. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వైద ్యఆరోగ్యశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. పిపి-1.,పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీషు మీడియంలో గట్టి పునాదివేసే విధంగా అంగన్ వాడీల్లో మార్పు తీసుకుని వచ్చామన్నారు.

వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత ్వం రూ.500కోట్లు కూడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు.ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల పాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36 లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80 లక్షల

>>2

## హామీల అమలులో జగన్ సర్కార్ విఫలం



శనివారం నాతవరం మండలం ములగపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

### ప్రత్యేక హోదాకోసం ఎంపిలు ఎందుకు రాజీనామా చేయరు?

### జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు మోసం: పిసిసి చీఫ్ షర్మిల

**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాం గ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శించారు. శనివారం నాతవరం మండలం ములగ పూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన షర్మిల మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఎంపీలు ఎందుకు రాజీనామాలు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా తీసుకురాకుండా ఐదేళ్లుగా రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు గాడిదలు కాసారా అని మాట తప్పను... మడం తప్పను అంటూ అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక ఇచ్చిన హామీని గాలి కొదిలేశారని విమర్శించారు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ చేశారని ఆమె ఆరోపించారు. డిఎస్సీ నోటిఫికేషన్ రెండునెలల్లో ఎన్నికలు ఉండగా ఇప్పుడిస్తారాఅని ప్రశ్నించారు. మద్యం అనేది లేకుండా చేసి ఓట్లు అడుగుతా అన్న జగన్మోహన్ రెడ్డి సర్కారీ మద్యం అమ్ముతుందన్నారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి.. వాళ్లు బూమ్ బూమ్ అమ్మితే అదే కొనాలి... స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలి అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అమ్ముతున్న బ్రాండ్లు తాగి 25 శాతం మంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. నా పుట్టింటికి అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టానన్నారు. భూములు కబ్జా చేస్తున్నారని విమరి ్శంచారు. కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వైఎస్సార్ కు సీఎం పదవి ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిజెపికి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఒక ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఎపిలో బిజెపి రాజ్యం చలాయిస్తుందన్నారు. టిడిపి, వైఎస్సార్సీ పార్టీలతో బిజెపి ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతుందన్నారు. చంద్రబాబు జగన్ బిజెపి కాళ్లు పట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

పోలవరం కావాలన్న, కాంగ్రెస్ గెలిపించాలన్నారు. ఇది మా రాజధాని అని చెప్పుకోవడానికి ఒక ఊరుఉందన్నారు. ఎన్నికల్లో పంచే డబ్బులు తీసుకోండి అది మీడబ్బే... కానీ రాష్ట్రభవిష్యత్తును కోరుకునే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. మనం చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు జెడి సీలం, ఎం.పల్లంరాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామూర్తి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పొత్తులపై ఇంకా ఆలోచిస్తున్నాం..

### దక్షిణాదిలో నిర్ణయాత్మక శక్తిగా మారిన బిజెపి: అమిత్‌షా


**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపితో సహా దక్షిణాది రాష్ట్రాల్లో పొత్తులపై భారతీయ జనతపార్టీ ఒక అవగాహనకు రాలేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆ రాష్ట్రాల్లో నమ్మదగిన విశ్వసనీయమైన మిత్రుల కోసం తమ పార్టీ ఎదురు చూస్తుందన్నారు.

ఆంధ్ర వంటి రాష్ట్రాలో ఇప్పుడు కొన్ని పార్టీలు తమతో పొత్తు కోరుతు న్నాయన్నారు.గత అనుభవాల దృష్ట్యా తమ పార్టీ ఆయా పార్టీలతో పొత్తు గురించి ఆలో చిస్తుందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో అత్యధికంగా తమపార్టీ బలీయంగా ఉందని తెలిపారు. తాము ఈ రాష్ట్రాలో ఒంటరిగా

>>2

## లేపాక్షి శిల్పకళ అద్భుతం.. అమోఘం!

### - సుప్రీం కోర్టు న్యాయమూర్తులు



లేపాక్షి ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న న్యాయమూర్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు వెంకటనారాయణభట్టి, అసనుద్దీన్ అమానుల్లా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అనంతపురం నగర సమీపంలోని లేపాక్షి దుర్గా ఆలయాన్ని వారు సందర్శించారు. లేపాక్షికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు పర్యాటక గెస్ట్ హౌస్‌లో ఎస్‌పి మాధవరెడ్డితోపాటు పోలీసులు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్, రఘులు వారికి పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవిత వినాయకుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు చరిత్ర వేలాడే స్తంభం గర్భగుడిలోని ఉత్తమ జాతి పురుషుడు, స్త్రీచరిత్రను తెలుసుకున్నారు. అనంతరం

>>2




శనివారం కావలి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న ట్రావెల్స్ బస్సు

## కావలి జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### రెండు లారీలు నుజ్జునుజ్జు

### ఓ ట్రావెల్ బస్సు ధ్వంసం

### ఏడుగురు మృతి, 30 మందికి తీవ్ర గాయాలు

**కావలి (నెల్లూరు) ఫిబ్రరి 10 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరు జాతీయరహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది మృతి చెందారు. 30 మంది ప్రయాణీకులు తీవ్రగాయాలపాలయ్యారు. జాతీయరహదారి రక్తసిక్తమైంది. గాఢనిద్రలోఉన్న ప్రయాణీకులు కొంతమంది తిరిగిరాని లోకాలకు తరలివెళ్లారు. ఈ ఘోర రోడ్డుప్రమాద సంఘటనవివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లాలోని కావలి జాతీయ

>>2

## ప్రభుత్వ వ్యతిరేక ఓటులో చీలిక రానివ్వం

### జనసేన నేతలు సంయమనంతో ఉండాలి: పార్టీ అధినేత పవన్



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగానే తన అడుగులు ముందుకు పడతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఈ విషయంలో పార్టీ క్యాడర్ ఆలోచన విధానాలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు.జనసేన కార్యాలయం నుంచి పవన్ మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో కీలక వ్యాఖ్యలు చేసారు.రాష్ట్రంలో అధికార పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ వ్యతిరేక ఓటులో చీలిక రాకూడదనే విపక్షాలన్ని కలిసి ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఇందులో లక్ష్యం ఒక్కటే జగన్ ప్రభుత్వాన్ని, వైకాంగ్రెస్‌ను రాష్ట్రంలో కనుచూపు మేరలో లేకుండా తరమికొట్టడమన్నారు. జనహితం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికే జనసేన ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు.ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దశలో పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చెయవద్దని హితవు పలికారు. జనసేన విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దన్నారు.

ఇటు వంటి ప్రకటనలతో రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించవద్దన్నారు.

>>2



## జనసేన పార్టీకి సిద్ధాంతాలు లేవు

### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పవన్ కల్యాణ్ ఆశంయం ఎవరికీ తెలియదని మంత్రి వేణుగోపాలకృష్ణ ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కాసేపు బిజెపితో పొత్తు అంటారు అది నికరమో కాదో తెలియదన్నారు. ఆయన మాత్రం నిరంతరం టిడిపితో కలిసి తిరుగుతారు. పవన్‌పెట్టిన పార్టీలో ఆశయం ఎక్కడా కనిపించడంలేదని ఫైర్ అయ్యారు మంత్రి వేణుగోపాలకృష్ణ. కాపు నేత ముద్రగడ కుటుంబాన్ని తీవ్రంగా హింసించిన చంద్రబాబు తోనే ఇప్పుడు పవన్ కలిసి వెళ్తున్నారు.

>>2



శనివారం పార్లమెంటు ప్రాంగణంలోని గురుద్వారా వద్ద మొక్క నాటుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# భద్రతకు ప్రాధాన్యం

>> మంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జ పిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాల న్నింటి సిఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికా రులు సూచించాలన్నారు. ఎకు ్కవ ఖర్చయినా పర్వాలేదు, తినడానికి ఆసక్తికరంగా మెను ఉండా లన్నారు.ప్రతి లబ్ ్ధదారునికి గతంలో రూ.రెండు వందలు కుడా ఖర్చుచేసిన పరిస్థితులేవన్నారు. అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోం దన్నారు. ఆరోగ్యవంతమై సమాజం ఏర్పడాలంటే తల్లుల.పిల్లల ఆరోగ ్యం బాగుండాలన్నారు. తల్లులకు,పిల ్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాలో ్లని బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టి కాహారం అందచేయాల్సి న బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు.

వైఎస్సా ఆర్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సా ర్‌సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. వారికి నిర్దేశించిన పౌష్టికాహారం, గుడ్లు అన్ని వారి చేతికి అందాలన్నారు.బాలింతలు,చూలింతల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామనా ్నరు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్ ్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివా లయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రా ష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం



శనివారం రాజ్యసభలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# అద్భుతం.. అమోఘం!

>> దుర్గాదేవి, వీరభద్ర స్వాములు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు మెమెంటోలను అందజేసి సత్కరించారు. వీరితోపాటు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్‌రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ మాధవరెడ్డి, అదనపు జిల్లా జడ్జి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి, అడ్వకేట్లు రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, ఫణిభూషణ్, డిఎస్‌పి కన్జక్షన్, సిఐ ఈరన్న, ఎస్సై గోపి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని సాధించి..

>> సందర్శనార్థం అనుమతించామన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తభవనం కావాలనే చెప్పారని, అయితే నిర్ణయాలు తీసుకోలేదన్నారు. అందువల్లనే ధైర్యంగా నిర్ణయం తీసుకుని పూర్తిగా అమలుచేయడంవల్లనే కొత్తపార్లమెంటు భవనం వచ్చిందని మోడీ అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హిజ్రాల్లో 17వేల మందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇచ్చామని,అంతేకాకుండా పద్మ అవార్డులతో వారిలో కొందరిని సత్కరించుకోగలిగా మన్నారు. కొవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ మోడీ గడచిన ఐదేళ్లలో ఈశతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభం కొవిడ్‌రూపంలో వచ్చిందని, అయినా కూడా సంక్షోభంనుంచి అధిగమించామన్నారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకహోదా ఇచ్చే అధికరణం రద్దుతోనేడు ఆరాష్ట్రప్రజలు స్వేచ్ఛగాజీవిస్తున్నాం న్నారు.

కాశ్మీర్‌ప్రజలు సామాజిక న్యాయానికి దూరం అయిపోయారని, మా ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలవల్ల వారికి సైతం సామాజిక న్యాయం అందుతున్నదన్నారు. 17వ లోక్‌సభలో 97శాతం ఉత్పాదకత చేకూరిందని ఇపుడు లోక్‌సభ ముగింపుదశకు వచ్చామని, 18వ లోక్‌సభలో కూడా నూటికి నూరుశాతం ఉత్పాదకత సాధించుకోగలమని మోడీ ధీమా ప్రకటించారు. కొవిడ్ సంక్షోభంలో మన ఎంపిలు తమ భత్యాల్లో 30శాతం కోత విధించుకుని సంఘీభావం ప్రకటించా రని, శతాబ్దంలోనే వచ్చిన సంక్షోభం నుంచి బయటపడేందుకు మన ఎంపిలు సమిష్టి కృషి చేసారన్నారు. సభా కార్యక్రమాల్లో నిరసనలు ఎదురయినా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంతో సంయమనంతో అధిగమించారని అన్నారు. పార్లమెంటు క్యాంటీన్‌లో కూడా ప్రతినిధులందరికీ సబ్సి డీ ఆహారాన్ని అందించగలిగామన్నారు. అంతకుముందు బిజెపి ఎంపి సత్యపాల్‌సింగ్ రామ్ మందిర నిర్మాణం, ప్రాణప్రతిష్టలకు సంబంధించి చర్చకు తీర్మానాన్నిప్రవేశపెట్టారు. రాముడు ఉన్నచోటే హిందూమతం ఉందని, ధర్మాన్నిరక్షించే వారిని దేవుడు రక్షిస్తారని, దుష్టబుద్ధితో వ్యవహరించేవారికి ఆభగవంతుడి శిక్ష తప్పదని అన్నారు. శతాధిక వర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి నేటి దుస్థితి దయనీయంగా మారిందని సత్యపాల్ అన్నారు. నిరంతరం శ్రీరాముని విగ్రహప్రతిష్టాపనను వ్యతిరేకించారని ఆయన గుర్తుచేసారు.

# తెలంగాణ బడ్జెట్‌లో 6 గ్యారెంటీలకు ప్రాధాన్యం

## రూ. 2,75, 891 కోట్లతో ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** భారీ ఆర్థిక వృద్ధి క్షీణత నమోదైనప్పటికీ వెరువకుండా ఆరు గ్యారంటీల అమలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ రూ. 2,75,891కోట్ల అంచనాలకు పరిమితమైంది. సంపూర్ణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆరు గ్యారెంటీలకు అనూహ్య ప్రాధాన్యతతో నిధులను కేటాయించింది, శనివారం శాసనసభలో డిప్యుటీ సీఎం భట్టి విక్రమార్క 2024 24 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలకు అందకుండా చరిత్రలో ఏ ప్రభుత్వం గత బడ్జెట్‌లకంటే ఊహకందని రీతిలో బడెజ్ట్ సైజ్ భారీగా తగ్గించుకుని రియలిస్టిక్ పంథాలో ప్రవేశ పెట్టింది. రెవెన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లుగా, మూలధన వ్యయం రూ. 29,669 కోట్లతో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రస్తుత ఏడాది బడ్జెట్‌కంటే రూ. 15వేలకోట్ల తగ్గుదల సంతరించుకున్నది. ఈ బడ్జెట్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం రూ. 2.75 లక్షలకోట్లలో 19శాతం అంటే నిధులుగా రూ. 53196 కోట్లను ఆరు గ్యారెంటీలకే ప్రతిపాదించింది. ఇక పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ. 40,080కోట్లతో, వ్యవసాయానికి రూ. 19746 కోట్లతో ప్రాధాన్య తనివ్వగా, నీటి పారుదల శాఖకు రూ. 28024 కోట్లను కేటాయించింది. ఈ బడ్జెట్ రూ. 4424 కోట్ల మిగులను ప్రతిఫలిస్తుండగా, ద్రవ్యలోటు రూ. 53227కోట్లను సంతరించుకుంది. ఎప్పటి వలెనే అప్పులు, సొంత వనరులు, పన్నుల రాబడులు, పన్నేతర ఆదాయాలపై భారీ ఆశలు పెట్టుకుని ఓటాన్ బడ్జెట్‌పై ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇంది రమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం, గృహ జ్యోతి, రూ.500లకు సిలిండర్‌అందజేత పథకా లకు నిధులను కేటాయించి చిత్తశుద్ధిని చాటుకున్నది.

**తగ్గిన ఆర్థిక వృద్ధి...**

2023 24 ఆర్థిక ఏడాదిలో తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి ప్రసుత ధరలతో పోలిస్తే రూ. 13,02,371 కోట్ల నుంచి రూ. 14,49,708 కోట్లకు పెరిగిందని అంచనావేశారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 14.7శాతంనుంచి 11.3శాతానికి తగ్గింది. ఈ నేపథ్యంలో రియలిస్టిక్ బడ్జెట్‌కు ప్రభుత్వం పెద్దపీట వేసింది.

**రాకడ...పోకడ...**

ఆర్థిక వృద్ధిరేటు తగ్గినప్పటికీ రెవెన్యూ రాబడులను రూ. 2,05,601కోట్లుగా ప్రతిపాదించింది. అయితే గత ప్రభుత్వ తరహాలో ఇబ్బడి ముబ్బడిగా కాగితాలపై అసాధ్యమైన కేంద్ర పన్నుల వాటా నిధులను ఆశించలేదు. గత ప్రభుత్వం ఏడాదిలో రూ. 41వేల కోట్లను ప్రతిపాదించిన కేంద్ర పన్నుల వాటాను తాజా బడ్జెట్‌లో కేవలం రూ. 25,639కోట్లకు ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుత ఏడాది రూ. 2.90 లక్షల కోట్లలో ఈ ఒక్క పద్దులోనే రూ. 20వేల కోట్ల మేర తగ్గుదల నమోదు చేశారు. ఇక తాజా బడ్జెట్‌లో పన్నుల ఆదాయం రూ. 1,38,228కోట్లలో ఎంత మేర పన్నుల పెంపు అనేది పూర్తిస్థాయి బడ్జెట్‌లో వెల్లడికానుంది.

# సిద్ధాంతాలు లేవు

>> చంద్రబాబు ఏనాడు రాష్ట్రంలో సంపద సృష్టించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల కొనగోలు శక్తి పెరిగిందని రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ సుబ్బారావు చెప్పారని గుర్తుచేశారు. ఇక పవన్ కల్యాణ్ ఆశతో పార్టీ పెట్టారో ఆశయం కోసం పెట్టారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశయాలతో వచ్చిన పార్టీలనే ప్రజలు నమ్ముతారని హితవుపలికారు. మంచి ఆశయాలతో ప్రారంభమైన ఎన్టీఆర్ పార్టీని చంద్రబాబు నాశనం చేశారని ఫైర్ అయిన ఆయన కాపు సామాజిక వర్గాన్ని ఆదుకోవాలనే ఆశయంతో చిరంజీవి పార్టీ ప్రారంభించారు. రాజ్యసభ దక్కించుకోవాలని ఆశతో పార్టీని కాంగ్రెస్‌లో కలిపేశారని దుయ్యబట్టారు. ఇక తండ్రి ఆశయాల కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ప్రారంభిం చారు. ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెన్షన్ తండ్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని విస్తృతం చేసి చూపించారు సిఎం జగన్‌అని ప్రశంసలుకురిపించారు. రాష్ట్రంలో పేదరికం 16శాతంనుండి 4 శాతానికి తగ్గిందన్నారు.

# చీలిక రానివ్వం

>> అభిప్రాయాలు, సందేహాలు ఐమైనా ఉంటే జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. తద్వారా కార్యకర్తలు ఆలోచనలు పార్టీకి చేరుతాయన్నారు. పొత్తులపై ప్రకటనలు చేసే వారి నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ నాయకులను ఆదేశించాన న్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త మనోభావాన్ని అంతర్గత సమావేశాల్లో చెప్పండి.గౌరవిస్తాం, బయట మాట్లాడితే చర్యలుంటాయ న్నారు.

| SINGAM KUIL WHITE SATURDAY DrawDate on:10/02/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:225 | DAY - KUIL SERIES Dr No:225 |
| 1st Prize Rs.100000/- 472381 | 1st Prize Rs.100000/- 687242 |
| 2nd Prize Rs.7000/- 02158 | 2nd Prize Rs.7000/- 05064 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00939 07094 13404 29878 37459 | 09853 18733 27456 31697 38404 |
| 47280 69462 72218 72428 80042 | 42143 73165 82214 89246 89588 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1031 1219 2227 2462 2622 3357 6843 | 0423 1339 2157 2649 4090 4328 5581 |
| 7355 7484 9051 | 5682 8234 9380 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0189 0313 2343 4188 4711 5739 5883 | 0333 1083 4078 4277 5847 6267 6892 |
| 7726 8627 9160 | 7447 9560 9821 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 2026 3215 4747 6230 7562 8695 | 0003 1566 3187 4652 5610 7155 9015 |
| 0151 2062 3329 4864 6259 7723 8797 | 0288 1695 3240 4658 5674 7200 9080 |
| 0327 2214 3345 4960 6478 7930 8921 | 0731 1751 3309 4688 6007 7331 9161 |
| 0601 2247 3385 5089 6525 7956 8954 | 0753 1925 3465 4800 6015 7486 9198 |
| 0647 2259 3457 5183 6556 8004 9105 | 0754 1941 3475 4947 6057 7526 9311 |
| 0950 2277 3785 5223 6582 8086 9152 | 0816 2036 3498 5259 6077 7565 9333 |
| 1093 2350 3880 5456 6694 8093 9271 | 0887 2203 3546 5272 6166 7676 9530 |
| 1158 2410 3888 5493 6729 8160 9667 | 1116 2295 3801 5295 6233 8269 9603 |
| 1376 2422 4058 5561 6773 8244 9742 | 1156 2567 4051 5319 6242 8295 9822 |
| 1524 2553 4130 5591 6897 8300 9778 | 1161 2815 4137 5335 6360 8410 9842 |
| 1613 2625 4158 5688 6919 8364 | 1172 2890 4151 5366 6513 8459 |
| 1619 2678 4175 5793 6972 8374 | 1285 2932 4212 5408 6663 8556 |
| 1632 3084 4195 6121 7150 8437 | 1350 2939 4219 5463 6698 8572 |
| 1830 3085 4566 6126 7313 8484 | 1395 2990 4615 5476 6838 8956 |
| 1977 3135 4685 6134 7536 8599 | 1401 3002 4645 5553 7099 9002 |

| ROSA DEAR DIAMOND SATURDAY DrawDate on:10/02/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:225 | DAY - DEAR SERIES Dr No:225 |
| 1st Prize Rs.100000/- 995143 | 1st Prize Rs.100000/- 568268 |
| 2nd Prize Rs.7000/- 09475 | 2nd Prize Rs.7000/- 66320 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06654 23612 30071 39130 43222 | 00304 07543 08957 09622 11710 |
| 46883 54382 62075 79280 84208 | 26137 35173 39269 57725 78356 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1971 2017 5729 7197 7227 7658 8532 | 0118 0300 0764 2556 2562 3327 7064 |
| 9214 9477 9668 | 7127 8939 8993 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2642 4300 4736 5770 5912 5962 6142 | 0701 1381 2240 2455 4502 4630 7176 |
| 6645 8654 8979 | 8203 8991 9241 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1603 3031 4495 6104 7586 8874 | 0061 1320 2767 4325 5707 7010 9163 |
| 0073 1695 3121 4518 6154 7671 8983 | 0149 1396 2926 4350 5879 7019 9237 |
| 0194 1874 3129 4703 6174 7792 9125 | 0232 1595 2940 4364 5926 7143 9332 |
| 0233 1922 3248 5005 6359 7919 9131 | 0351 1714 2951 4429 5945 7274 9341 |
| 0245 2004 3497 5055 6376 7981 9224 | 0390 1780 3045 4571 6069 7600 9447 |
| 0262 2045 3620 5127 6438 8040 9291 | 0487 1998 3137 4656 6108 7654 9542 |
| 0567 2119 3895 5165 6489 8066 9367 | 0536 2075 3329 4725 6277 7669 9640 |
| 0626 2525 3901 5370 6529 8121 9413 | 0713 2301 3334 4753 6561 7878 9772 |
| 0641 2531 3918 5546 6559 8312 9415 | 0733 2337 3403 4935 6595 8122 9886 |
| 0747 2564 3993 5568 6728 8332 9541 | 0754 2358 3543 4949 6614 8402 9927 |
| 0879 2593 4330 5632 6806 8350 | 0793 2489 3654 5319 6641 8557 |
| 1008 2647 4360 5643 6940 8635 | 0866 2542 3950 5325 6713 8607 |
| 1345 2679 4422 5849 7004 8688 | 1065 2589 3957 5447 6812 8869 |
| 1420 2854 4457 5895 7007 8827 | 1109 2652 4011 5587 6869 9097 |
| 1497 2953 4484 6065 7246 8831 | 1112 2758 4203 5670 6954 9102 |

| THANGAM VAIRAM SKILL SATURDAY DrawDate on:10/02/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:225 | DAY - VAIRAM SERIES Dr No:84 |
| 1st Prize Rs.100000/- 229300 | 1st Prize Rs.50000/- 315893 |
| 2nd Prize Rs.7000/- 75218 | 2nd Prize Rs.7000/- 29710 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04986 05007 05493 11926 34823 | 11243 18419 21587 52505 53131 |
| 42594 84689 92280 92833 98628 | 54955 65147 69834 71029 80147 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0721 1528 1720 1795 1848 3643 5625 | 0761 1703 1907 2520 3043 4027 4505 |
| 6797 7937 8865 | 5200 5974 7386 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2338 3262 4198 4934 5047 5632 6561 | 0514 2659 4271 4797 6965 7591 7695 |
| 6600 7662 8131 | 9179 9221 9492 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1731 2822 4678 6275 7449 8781 | 0008 0854 2319 3451 5583 7319 8805 |
| 0235 1872 2916 4759 6385 7455 8784 | 0044 0904 2381 3586 5783 7396 9099 |
| 0371 1931 3138 4889 6437 7473 8792 | 0136 0955 2426 3780 5998 7438 9132 |
| 0452 1964 3344 4945 6489 7567 9061 | 0150 0992 2465 3783 6393 7496 9202 |
| 0515 2005 3516 5022 6496 7644 9111 | 0165 1066 2496 4010 6476 7669 9388 |
| 0523 2183 3537 5036 6685 7840 9164 | 0223 1227 2547 4100 6619 7687 9609 |
| 0552 2245 3662 5077 6748 8013 9175 | 0288 1357 2791 4346 6627 7704 9720 |
| 0649 2288 3673 5252 6819 8142 9351 | 0295 1412 2855 4964 6659 7922 9756 |
| 0810 2398 4052 5310 6952 8301 9501 | 0296 1531 2869 4976 6717 8044 9822 |
| 0961 2434 4092 5427 6960 8349 9617 | 0313 1702 3077 5088 6768 8104 9978 |
| 1092 2531 4193 5457 7161 8396 | 0332 1926 3205 5169 6770 8329 |
| 1132 2540 4271 5565 7235 8521 | 0354 1939 3251 5265 6928 8360 |
| 1567 2680 4403 5633 7250 8570 | 0642 2041 3262 5297 6963 8375 |
| 1628 2686 4507 5817 7399 8601 | 0668 2042 3321 5448 7002 8517 |
| 1693 2726 4562 6234 7442 8726 | 0719 2178 3387 5459 7241 8547 |

| NALLANERAM MANI SKILL SATURDAY DrawDate on:10/02/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:225 | DAY - MANI SERIES Dr No:84 |
| 1st Prize Rs.50000/- 157262 | 1st Prize Rs.50000/- 761945 |
| 2nd Prize Rs.7000/- 02530 | 2nd Prize Rs.7000/- 92238 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00090 24237 27100 35410 43738 | 09360 16182 16288 17439 31705 |
| 60455 65824 71399 87830 98008 | 77603 77628 80498 88443 96892 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0541 1726 1995 3408 4029 5861 5951 | 0004 1372 1542 2196 3539 4442 6083 |
| 7428 7898 9161 | 7870 8206 9428 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2082 2200 2368 2573 2980 3805 4745 | 0701 0775 2935 3436 4312 4935 5853 |
| 5304 6783 7279 | 7178 7516 7656 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1490 3122 4341 5119 7220 8535 | 0008 1155 3328 4439 5959 7674 8522 |
| 0171 1579 3214 4401 5193 7341 8602 | 0072 1178 3382 4533 6077 7730 8585 |
| 0261 1675 3257 4403 5225 7363 8792 | 0138 1269 3546 4829 6270 7794 8662 |
| 0276 1724 3277 4445 5314 7471 8938 | 0232 1572 3636 4838 6310 7817 8871 |
| 0354 1766 3460 4465 5554 7564 9322 | 0242 1747 3674 4848 6338 7857 9153 |
| 0376 1839 3478 4487 5818 7618 9362 | 0254 1773 3800 5203 6436 8003 9159 |
| 0406 2176 3649 4669 6092 7772 9478 | 0361 1818 3868 5273 6519 8036 9304 |
| 0412 2275 3803 4791 6156 7783 9547 | 0484 2329 3969 5343 6804 8043 9338 |
| 0482 2345 3826 4816 6570 7880 9695 | 0495 2627 4143 5522 6845 8178 9476 |
| 0587 2439 3948 4830 6617 7920 9944 | 0613 2728 4181 5624 6972 8212 9933 |
| 0714 2447 4144 4867 6672 7928 | 0863 2970 4242 5629 7148 8242 |
| 0931 2751 4264 4919 6726 8095 | 0978 3050 4273 5691 7173 8266 |
| 1055 2928 4292 4955 6769 8130 | 0990 3092 4315 5721 7277 8321 |
| 1248 3076 4316 5001 6810 8172 | 1037 3197 4318 5730 7333 8329 |
| 1249 3115 4324 5007 6887 8492 | 1045 3285 4372 5903 7664 8508 |

| KUMARAN VISHNU WAVE SATURDAY DrawDate on:10/02/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:225 | DAY - VISHNU SERIES Dr No:225 |
| 1st Prize Rs.50000/- 824436 | 1st Prize Rs.50000/- 763407 |
| 2nd Prize Rs.7000/- 42575 | 2nd Prize Rs.7000/- 52956 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05901 24181 26538 48383 66182 | 28523 47989 53122 55124 55180 |
| 74457 79927 80201 88170 89455 | 65081 76083 80866 96695 97376 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0436 1816 2153 2617 3166 3697 4913 | 0478 0651 1643 2372 2434 2588 2926 |
| 6589 9308 9758 | 4146 4171 9771 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0661 1037 1156 3209 4604 5423 7530 | 2033 2381 2443 3221 3670 4900 6176 |
| 8109 8358 9815 | 7393 8464 9221 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1493 3546 4402 5640 7710 9148 | 0069 1042 2521 4284 5640 7276 9041 |
| 0045 1497 3551 4423 5959 7735 9436 | 0084 1097 2621 4328 5976 7548 9130 |
| 0120 1507 3637 4432 6140 8003 9468 | 0338 1248 2844 4571 5995 7627 9279 |
| 0121 1654 3644 4463 6463 8008 9469 | 0355 1339 2943 4584 6198 7660 9296 |
| 0431 1673 3652 4519 6475 8074 9561 | 0450 1357 3252 4666 6277 7817 9428 |
| 0517 1964 3683 4521 6604 8474 9616 | 0562 1363 3416 4735 6418 7839 9495 |
| 0523 1966 3710 4595 6613 8520 9707 | 0563 1520 3423 4874 6599 7979 9713 |
| 0556 2208 3752 4647 6759 8526 9772 | 0602 1547 3433 4952 6649 7995 9766 |
| 0652 2360 3919 4706 6912 8571 9879 | 0613 1684 3471 5174 6704 8119 9791 |
| 1067 2802 3960 4851 7126 8585 9914 | 0755 1901 3476 5254 6950 8127 9799 |
| 1194 2967 4118 4906 7147 8678 | 0783 1969 3644 5290 6970 8138 |
| 1205 3171 4205 4999 7153 8907 | 0788 1973 3870 5414 6995 8450 |
| 1232 3281 4223 5093 7391 9075 | 0873 2170 3936 5441 7018 8512 |
| 1286 3299 4243 5612 7394 9085 | 0929 2377 4073 5450 7074 8758 |
| 1464 3334 4348 5621 7576 9087 | 0950 2513 4139 5608 7238 8946 |

| SWARNALAXMI LION GOLD SATURDAY DrawDate on:10/02/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:225 | DAY - LION SERIES Dr No:84 |
| 1st Prize Rs.50000/- 351433 | 1st Prize Rs.50000/- 859137 |
| 2nd Prize Rs.7000/- 62738 | 2nd Prize Rs.7000/- 72639 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16334 27537 38641 49290 51613 | 15612 26359 37479 48732 59853 |
| 62350 73210 73794 84969 95389 | 61621 72812 83823 94291 94878 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1221 1632 3447 3617 4429 4933 5284 | 2595 3374 4492 4744 4749 5682 6806 |
| 7884 8021 8291 | 6983 7428 9796 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0619 1048 1318 3150 3521 4392 5796 | 0007 1661 1753 2286 2387 4013 5258 |
| 5875 6457 8284 | 5638 8474 9468 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 1320 2769 3868 5639 7833 9531 | 0182 2192 3651 5371 6537 7891 9694 |
| 0020 1468 3090 3894 5643 7957 9570 | 0217 2215 3679 5541 6671 7925 9772 |
| 0372 1600 3119 3948 5956 8093 9597 | 0226 2247 3708 5559 6673 7934 9784 |
| 0387 1662 3179 3979 5998 8123 9618 | 0317 2327 3726 5652 6759 8044 9800 |
| 0431 1681 3250 4011 6169 8184 9662 | 0766 2634 4002 5804 7000 8046 9812 |
| 0599 1688 3256 4048 6264 8525 9709 | 0855 2731 4127 5993 7019 8117 9836 |
| 0683 1986 3329 4237 6275 8613 9743 | 0986 2890 4224 6115 7173 8875 9926 |
| 0735 1999 3348 4806 6386 8663 9804 | 1011 2994 4295 6262 7189 8907 9927 |
| 0823 2064 3365 4814 6687 9049 9805 | 1063 3029 4706 6352 7353 8951 9987 |
| 0848 2094 3385 4902 6718 9087 9862 | 1427 3080 4739 6374 7383 9052 9991 |
| 0871 2171 3470 5038 6892 9094 | 1776 3140 4941 6437 7583 9114 |
| 0990 2220 3547 5046 6893 9303 | 1958 3450 4976 6443 7711 9407 |
| 1015 2366 3693 5175 7013 9371 | 1999 3460 5064 6489 7762 9451 |
| 1034 2397 3708 5562 7104 9478 | 2173 3536 5160 6521 7788 9493 |
| 1170 2442 3825 5567 7513 9522 | 2188 3559 5360 6534 7870 9691 |

## పార్లమెంటు ఉభయ సభలు

# నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. లోక్‌సభ రాజ్య సభలను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లద్‌జోషి సమావేశం అనంతరం మీడియాతోమాట్లాడుతూ ఈ సమావేశాల్లో 221 బిల్లులు ఆమోదం పొందాయని, స్వల్ప అంతరాయాలు మినహా సభలు సజావుగా ముగిసాయన్నారు. ప్రధానిమోడీ నేతృత్వంలోఈఐదేళ్ల కాలం ఎంతో సజావుగా నడిచిందని, చరిత్రాత్మక బిల్లులు ఆమోదించామన్నారు. 17వ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఈసభలో కొనసాగడం చరిత్రలో మరిచిపోలేని కాలమని పేర్కొన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభించుకోగలిగామని, కొత్త సభ్యులంతా కూడా కొత్త పార్లమెంటు భవనానికి వచ్చారని, పాతతరం నేతలందరూ పాతభవనంలోనే గడిపారని గుర్తుచేసారు. కీలకమైన ప్రతిష్టాత్మక బిల్లులు ఆమోదించామని, మరో వెయ్యేళ్లకాలం పాటు చరిత్రలో స్మరించుకునేవిధంగా అయోధ్య రామ మందిరం గుర్తుండిపోతుందని మోడీ హయాంలోనే సాధించుకోగలిగామని ప్రహ్లద్ జోషి చెప్పారు. మరికొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ ఐదేళ్లకాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలు కీలకనిర్ణయాలు తీసుకోగలిగామని, ఈ ఐదేళ్ల కాలంలో ఇదే చివరి లోక్‌సభ అవుతుందని, వచ్చే 18వ లోక్‌సభలో కూడా ఎన్డీయే కూటమిని ప్రజలు ఆశీర్వదిస్తారని కేంద్రమంత్రి ధీమా వ్యక్తంచేసారు.

# ఆలోచిస్తున్నాం..

>>పోటీ చేస్తామన్నారు.అక్కడ కొన్ని రాష్ట్రాలో తమ పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి అత్యంత సామర్ధ్యవంతంగా ఎదురులేని స్థితిలో ఉందన్నారు. అక్కడ తమ కూటమి ఎప్పటి మాదిరిగానే విజయం దిశలో ఉంటుందన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లోను ప్రధాని మోడీ సమ్మోహిత శక్తి గణనీయంగా ఉందన్నారు.ఆ రాష్ట్రాలో ఇప్పుడు తమ పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఉందన్నారు.ఈ రాష్ట్రాలో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసిన గణనీయ విజయాన్ని సాధించే అవకాశాలు లేకపోలేదన్నారు. టిడిపితో ఆంధ్రాలో పొత్తు, చంద్రబాబు ఇటీవల ఆయనతో కలిసిన అంశాలను మీడియా దగ్గర ప్రత్యేకించి ప్రస్తావించలేదు.

ఈ క్రమంలో టిడిపి బిజెపితో పొత్తుపై ఆశలు పెట్టుకునే ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నా, అమిత్‌షా వ్యాఖ్యలు మరో ఉన్నాయి.

# ఘోర ప్రమాదం

>> రహదారిపై శనివారం తెల్లవారుజామున 2.30 గంటల సమీపంలో మూడు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృత్యువాత పడ్డారు. 30 మంది పైచిలుకు ప్రయాణీకులు క్షతగాత్రులయ్యారు. కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కాళహస్తికి వెళుతున్న పశువుల లారీని వెనుకనుంచి వస్తున్న ఐరన్‌తీగల లోడు లారి ఢీకొట్టింది. దీంతో లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటి చెన్నయ్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కావేరి ట్రావెల్ బస్సు ను ఢీకొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది చనిపోయారు. రెండు లారీలు, బస్సు నుజ్జునుజ్జు అయ్యాయి. హాహాకారాలతో ఆ ప్రాంతం శోక సముద్రమైంది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. పశువుల లోడులారి తిరగబడిపోయింది. పశువులు కూడా కొన్ని మృత్యువాతపడ్డాయి. ఐరన్ తీగల చుట్టలు రోడ్డుమీద పడిపోయాయి. చిమ్మచీకట్లో కొంత మంది ట్రావెల్‌బస్సు అద్దాలుపగలగొట్టుకుని బయటపడి ప్రాణాలను కాపాడుకున్నారు. కొంత మంది అక్కడినుంచే మెరుగైనచికిత్స కోసం వెళ్లిపోయారు. కావలి, నెల్లూరు, ఒంగోలు వైద్య శాలలకు మెరుగైన వైద్యం కోసం ప్రయాణీకులను తరలించారు.

**రోడ్డు ప్రమాదంలోని మృతులు వీరే...**

ఈ ప్రమాదంలో చెన్నయ్ కాంచీపురానికి చెందిన బస్సుడ్రైవర్ మునుస్వామి తంబిరాన్ (36), పశువుల లారీ క్లీనర్ పోలీసు పటేల్ దీపక్ (29), ఐరన్ తీగలలోడు లారీ డ్రైవర్ సోంటి వేణు (23), కృష్ణాజిల్లా ఏసుపురం నాగాయలంక గ్రామానికి చెందిన ప్రయాణీకుడు కొప్పోడి తమ్మిస్వామి (30), హైదరాబాద్‌కు చెందిన అటల్ రూప (30), నర్సాపురంకు చెందిన అంజు సురేష్ (33), గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. వీరిలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఐదు మంది వైద్యశాలలకు తరలిస్తుండగా చనిపోయారు. కావేరి ట్రావెల్ బస్సులో ఇద్దరు డ్రైవర్లు క్లీనర్‌తో సహా 45 మంది ప్రయాణిస్తు న్నారు. పశువుల లారీలో ముగ్గురు, ఐరన్ తీగలలోడులారీలో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృతిచెందారు. బంధువుల రాకపోకలతో కావలి వైద్యశాలలో రోదనలమయమైంది. సంఘటన ప్రదేశానికి జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్పీ సౌజన్య, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ శీనానాయక్, కావలి డిఎస్పీ వెంకటరమణ, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డి, రూరల్ సిఐ శ్రీనివాస గౌడ్, పోలీసు సిబ్బంది సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి చర్యలు చేపట్టారు.

**మూడు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్....**

కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దాదాపు మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు రోడ్డు మీద నిలబడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులు భారీ క్రేన్ల సహాయంతో ప్రమాదంలో చిక్కుకున్న మూడు వాహనాలను పక్కన పెట్టించారు. దీంతో వాహనాల రాకపోకలకు సుగమమైంది.

## వారం - వర్జ్యం

తేది : 11-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.విదియ రా.9.09, శతభిష సా.5.38
వ.రా.11.19-12.44
దు.సా.4.39-5.25 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వారాఫలం

**మేషం :** సంఘంలో హోదా, పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు పెంచుకుంటారు.

**వృషభం :** దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలకు గాను పరిష్కార మార్గం లభిస్తుంది. ఋణాలను తీరుస్తారు.

**మిథునం :** సహోదర వర్గంతో స్వల్పమైన స్పర్థలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా ఉపయుక్తమైన సమాచారం తెలుసుకుంటారు.

**సింహం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** విద్యాపరంగా నూతన కోర్సులను అభ్యసించే విషయంపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

**తుల :** సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదిస్తారు.

**వృశ్చికం :** రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. నూతన అవకాశాలు.

**ధనుస్సు :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. కళాకారులను ప్రోత్సహిస్తారు

**మీనం :** వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# ఎన్నికల్లో సిఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము టిడిపికి లేదు

## - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, దౌర్యం టీడీపీకి లేదని మాజీ మంత్రి.వైకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పేర్నినాని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ప్రధాని నరేంద్రమోడీ దోసెడుమట్టి,చెంబుడు నీరు ఇచ్చి ఏపీని మోసం చేసారని టీడీపీ ఆరోపంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో ఒంటిరిగా నిలబడేశక్తి లేక పవన్‌ను,బీజెపీని తీసుకొస్తున్నారని ఎద్దేవా చేశారు.ఏపీకి బిజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక హోదా ఇచ్చిందా, పోలవరం పూర్తి చేసిందా,కడప సీల్ట్ ప్లాంట్ కట్టిందా,రైల్వే జోన్ ఇచ్చిందా?అని ప్రశ్నించారు. అమరావతి కోసం దోసెడుమట్టి, చెంబుడునీరు ఇచ్చారని కేంద్రప్రభుత్వంపై టీడీపీనే చేసిన విమర్శలు గుర్తున్నాయన్నారు. .రాష్ట్రానికి చేసిన పాపాలకు చంద్రబాబు,బీజేపీ క్షమాపణలు చెపుతారా అని ప్రశ్నించారు.లేదా సిగ్గు,ఎగ్గు లేకుండా జనం మధ్యకు వస్తారా అని అన్నారు.అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డైనా కరుస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భార్యాపిల్లలు లేని వ్యక్తి మోదీ అని చంద్రబాబు తిట్టారన్నారు. ఇప్పుడు ఆయనతో కలిసి పోటీ చేయడపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలను నమ్మించడానికి ఢిల్లీ వెళ్ళి ఫెక్ సర్వే చేయించుకున్నారన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం

## సమాజ ఆరోగ్య ప్రాథమిక సూత్రాలను గుర్తించాలి

## వైద్యఆరోగ్యప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు





**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం ముడిపడి వుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్వాతిరుమల కృష్ణబాబు స్పష్టం చేశారు. విజయవాడలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మల్టీ స్టేక్ హోల్డర్స్ సెన్సిటైజేషన్ వర్క్ షాప్ ఫర్ ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలక ప్రసంగాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్ కు హాజరైన వారి ఆలోచనా విధానాలు, నైపుణ్యాల కలయిక, సహకార బహుళ రంగాల విధానం ద్వారా మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో భాగస్వాయనయ నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. సమాజ ఆరోగ్య యొక్క ప్రాథమిక సూత్రాలను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విధానం మానవ, జంతువు ఆరోగ్య మరియు పర్యావరణం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతోందన్నారు. విభాగాలు మరియు ఆయా రంగాలలో సమన్వయంతో కూడిన చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఒన్ హెల్త్‌ని అవగాహన చేసుకోవటం ద్వారా మన జనాభా యొక్క ఆరోగ్య మన పర్యావరణ వ్యవస్థలు మరియు వాటిలో నివసించే జంతువుల శ్రేయస్సుతో ముడిపడి ఉందన్న విషయం మనకు అర్థమవుతుందన్నారు. అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ కూడా సాంప్రదాయ సరిహద్దులను దాటి అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. జంతు సంబంధిత వ్యాధుల నుండి యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ వరకు మరియు పర్యావరణ కాలుష్యం నుండి ఆహార భద్రత వరకూ మన సవాళ్ల పరిధి చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. ఒన్ హెల్త్ ద్వారా ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు పరిష్కరించడం ద్వారా నివారణ గుర్తించడం మరియు ప్రతి స్పందన కోసం మరింత ప్రభావ వంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. సహకార మరియు సమన్వయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి జూనోసిస్ కమిటీలను ఏరానపటు చేయడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం పశుసంవర్థక పర్యావరణం మరియు వాతావరణ మార్పులు అటవీ మరియు వన్యప్రాణులు, మత్స్య మరియు ఆక్వాకల్చర్ పంచాయితీ రాజ్ మరియు మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా కీలక శాఖల ప్రతినిధులతో కూడిన ఈ కమిటీలు ఒన్ హెల్త్ విధానానికి మూలస్తంభంగా పనిచేస్తాయన్నారు. విభిన్న దృక్కోణాలు మరియు నూపుణ్యాన్ని ఒకచోట చేర్చడం ద్వారా, విస్తరిస్తున్న ఆరోగ్య ప్రమాదాలను బాగా గుర్తించగలమని నివారణా విధానాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని పరిష్కరించుకోగలమని అన్నారు. ఆరోగ్య ప్రమాదాల యొక్క డైనమిక్ స్వభావం చురకైన మరియు అనుకూల ప్రతిస్పందనను కోరుతుందని ఆయన గుర్తు చేశారు.

ఇటీవలి కాలంలో నిపా వైరస్ మరియు గ్లాండర్స్ వంటి జంతు సంబంధిత వ్యాధుల వ్యాపినత ఇతర ఆరోగ్య ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండటం మరియు ప్రతిస్పందించడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తోందన్నారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క సిఫార్సులను ప్రభావితం చేయడం ద్వారా మరియు తమ ప్రాధాన్యతలను నిరంతరం తిరిగి అంచనా వేయడం ద్వారా తమ ప్రతిస్పందన ప్రయత్నాలు బలంగా మరియు ప్రభావవంతంగా ఉన్నాయనే విషయన్ని తాము నిర్ధారించుకోగలుగుతున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ కేవలం డాక్యుమెంట్ మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది పరిస్థితిని మరింత మెరుగుపర్చటానికి మరియు తమ సమూహాల శ్రేయస్సును మెరుగుపరచడానికి ఒక బ్లూప్రింట్ గా ఉపయోగపడుతుందని ఆయన

# తిరుమల సమాచారం

## నగరసంకీర్తనంతో పురందరదాసు

### ఆరాధన మహోత్సవాల ముగింపు



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంక టేశ్వరస్వామి ప్రియభక్తుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు నగరసంకీర్తనతో శని వారం ముగిశాయి. మూడురోజులపాటు జరి గిన పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శనివారం ఉదయం ఆస్థానమండపంలో సుప్ర భాతం, సామూహిక భజన, నగం సంకీర్తనం, హరిదాస రంజని కళాకారులతో సంగీత కార్య క్రమం నిర్వహించారు. టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడుకు చెందిన దాస సాహిత్య భజన మండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.

## టిటిడిలో పనిచేయడం పూర్వజన్మసుకృతం

### - బదలీ అయిన జెఇఒ సదాభార్గవి



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతమని టిటిడి జెఇఒగా సుదీర్ఘకాలం పనిచేసి బదిలీఅయిన సదాభార్గవి తెలిపారు. దాదాపు నాలుగేళ్ళపాటు సమర్థవంతంగా విదులు నిర్వహించానన్నారు. టిటిడిలో ఆరోగ్యం,విద్య విభాగాలతో బాటు ఇతర విభాగాలను ఆమె చక్కగా నిర్వహించారు. టిటిడిలో మొదటి మహిళ ఐఎఎస్ అధికారిణిగా సదాభార్గవి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఇంతకాలం తనకు అన్ని విధాలా సహకరించిన ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ విభాగాల అధికారులకు ఆమె దన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థలను, ఆస్పత్రులను చక్కగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళారని పలువురు కొనియాడారు. టిటిడి నుండి బదిలీపై వెళ్ళిన సదాభార్గవికి తిరుపతిలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలత, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ తదితరులు జెఈఒ సదాభార్గవి సేవలను, టిటిడికి అందించిన సమర్థవంతమైన బాధ్యతలు గురించి కొనియాడారు. సదాభార్గవిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల దొంగ ఓట్ల వ్యవహారంలో

# మరొకరు సస్పెన్షన్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:రుపతి** లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా దొంగ ఓట్ల వ్యవహారం ఇప్పటికి అధికారులను టెన్షన్‌కు గురిచేస్తోంది.ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా పలువురు అధికారు సస్పెండ్ అయ్యారు.మరొకరు తాజా సస్పెండ్ అయ్యారు. బయటి వ్యక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తిరుపతిలో ఓటేశారంటూ విపక్షాలు ఆరోపించాయి. ఈవ్యవహారంలో ఇప్పటికే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాను సస్పెండ్ చేశారు. తాజాగా మరో అధికారిపై వేటు పడింది. విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్ చంద్ర మౌళీశ్వరరెడ్డి నేడు సస్పెండ్ అయ్యారు. 2021లో తిరుపతి ఉప ఎన్నికలు జరిగిన సమయంలో చంద్రమౌళీశ్వరరెడ్డి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా ఉన్నారు. ఆతర్వాత ఆయన విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

# తిరుమలలో మఠం అక్రమనిర్మాణాలపై విచారణ !

## - హైకోర్టుఅడ్వకేట్ కమిషనర్ తనిఖీలు

## - అయిదంతస్తులు నిర్మిస్తుండటంపై హైకోర్టులో ఫిర్యాదు



**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులు,మఠాల నిర్వాహకులు భవనాలను నిర్మించడం నిషేధం, అలాంటిది ఓ మఠానికి తిరుమలతిరుపతి దేవస్థానం గత పాలకమండలి, అధికారులు ఏకంగా నిబంధనలకు విరుద్ధంగా స్థలాన్ని కేటాయించి, ఇదివరకు ఉన్న మఠం భవనానికి అనుబంధంగా ఐదంతస్తులభవన నిర్మాణానికి అనుమతివ్వడం ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు భగ్గుమన్నాయి. అధికారపార్టీకి చెందిన స్వామిగా చలామణి అవుతున్న ఆయనకు చెందిన ఈ మఠం విస్తరణకు టిటిడి స్థలాన్ని ఇవ్వడం, ఆపై చట్టవిరుద్ధంగా అనుమతులివ్వడంపై గతంలోనే ఈ విషయంపై ఆందోళన వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పటివరకు ఐదంతస్తుల భవనం నిర్మాణం కూడా చకచకా పూర్తయ్యింది. టిటిడి దీనిపై చూసీచూడనట్లు ఉండటంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో నిర్మాణపనులు కూడా ఆగాయి. ఈ నేపథ్యంలో తిరుమలలో ఉన్న ఇతర మఠాల కంటే ఏకంగా ఓ మఠానికి ప్రాధాన్యతనిస్తూ నిబంధనలు ఉల్లంఘించడంపై శనివారం హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ వివేకానందవిరూపాక్షి తిరుమలకు చేరుకున్నారు. ఆ మఠం అక్రమనిర్మాణాలపై టిటిడి రెవెన్యూవిభాగం అధికారులతో కలసి మఠం పరిసరాల్లో ఉన్న స్థలాన్ని, మరో మఠానికి చెందిన స్థలం కూడా ఆక్రమించుకున్నారనే ఆరోపణలపై ఆ స్థలాన్ని తనిఖీ చేశారు. పూర్తిగా మఠంకు సంబంధించిన వివరాలు సేకరించారు. ఈ వివరాలన్నీ హైకోర్టు అడ్వకేట్‌కు నివేదించనున్నారు. ఓ మఠం అక్రమనిర్మాణాలపై హైకోర్టులో 14వతేదీ విచారణ జరగనున్న నేపథ్యంలో శనివారం కమిషనర్ రావడం, ఇక్కడ పరిశీలించడం ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమలలో ప్రతిపక్షపార్టీలతో బాటు అమ్‌ఆద్మీకి చెందిన పార్టీ నేతలు కూడా అడ్వకేట్ కమిషనర్‌ను కలసి వివరాలు వెల్లడించారు. ఇప్పుడు తిరుమలలో ఏ మఠానికి లేనంత ప్రాధాన్యత ఓ మఠంకు కేటాయించడం, అందులోనూ అధికారపార్టీ నేతలకు ఆ స్వామి అంటకాగుతుండటం మరీ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై తిరుమలలోని మఠం నిర్వాహకులు మాత్రం ఈ స్థలం కొనుగోలుచేశామని ,అందులోనే నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నారు. మరీ 14వతేదీ హైకోర్టులో ఈ కేసు విషయంగా ఏమి తేలనుందనేది వేచిచూడాల్సిందేనని అమ్ ఆద్మీపార్టీ నేతలు చెబుతున్నారు.



# పద్మావతిఅమ్మవారికి లక్ష్మీకాసుల హారం

**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి విదేశీ భక్తులు లక్ష్మీకాసుల హారాన్ని బహుకరించారు. శనివారం మధ్యాహ్నం యుఎస్‌లో స్థిరపడిన హైదరాబాద్‌కు చెందిన అశ్వినీపుప్పాల కుటుంబం తిరుచానూరుకు చేరుకున్నారు. పద్మావతి అమ్మవారికి తయారుచేయించిన 120 గ్రాముల బంగారు లక్ష్మీకాసుల హారం 9.22 లక్షల రూపాయలు విలువైనది అమ్మ వారికి సమర్పించారు. ఆలయంలో డిప్యూటీ ఇఒ రాజగోపాల్, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ అధికారులకు దాతలు ఈ కాసుల హారం అందజేసి అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొన్నారు.

# న్యాయ వాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి

## న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి పని చేయాలి

## సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో** న్యాయవాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి. కక్షిదారులకు న్యాయం అందించే విషయంలో న్యాయవాదులకు, న్యాయ మూర్తులకు సమాన పాత్ర ఉంటుంది. న్యాయ వాదులు, న్యాయమూర్తులు వేరువేరు కాదని ఇద్దరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని జెఎన్టఇయు ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా, గౌరవ అతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జ్ జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వి.దుర్గా ప్రసాద్‌రావు, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యామసుందర్, చెన్నై బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ అండ్ అడ్వకేట్ ఎస్.ప్రభాకర్, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, ఏపి స్టేట్ బార్‌కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజగదీశ్వరరావు, అనంతపురం జిల్లా అండ్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్, బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కె.విశ్వనాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, సీనియర్, యువ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా ఇంపార్టెన్స్ ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్ అనే అంశంపై ప్రసంగించారు. గత రెండు, మూడు దశాబ్దాల కిందట న్యాయవాదులే ప్రజా ప్రతినిధులుగా, కీలకమైన రంగాల్లో రాణించేవారని, కారణం న్యాయవాద వృత్తిపట్ల ప్రజలకు ఉన్న గౌరవం, నమ్మకం అలాంటిదని, తాజాగా యువ న్యాయవాదులు ఆ తరహా నైతిక విలువలు పెంపొందించుకోవాలని కోరారు. సామాజిక స్పృహతో పాటు నైతిక విలువలు పెంపొందించుకుంటేనే న్యాయవాదులు వృత్తిలో రాణిస్తారన్నారు. సమాజంలో అత్యంత విలువైన, సమాజ సేవకు దోహదపడే న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు పాటించడం ముఖ్యమన్నారు. వృత్తిలో అత్యున్నతంగా ఎదగడానికి ఎలాంటి సత్వర మార్గాలు లేవని, అవి కేవలం తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలుగుతుందని, సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో కృషి చేస్తేనే విజయం సాధ్దిస్తుందన్నారు. అంతిమంగా ఉత్తమ న్యావాదిగా గుర్తింపు దక్కితేనే వృత్తిలో సఫలీకృతమైనట్లు భావించాలన్నారు. మనకు కక్షిదారుడు (క్లైయింట్) ముఖ్యం కావచ్చు, కానీ మనం వాదిస్తున్న కేసు కచ్చితమైనదా..? కాదా..? అనే అంశం మనకు మాత్రమే తెలుస్తుందన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్న పని అని, కేసులోతుల్లోని వివరాలు తెలుసుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులకు పలు ప్రశ్నలు వేస్తుంటారని, ప్రశ్నలు వేసిన కారణంగా కోర్టు తమకు వ్యతిరేకంగా ఉందని న్యాయవాదులు భావించకూడదన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తులు, తీర్పులిచ్చే విషయంలో తీవ్ర ఒత్తిడికి గురువుతుంటారని పేర్కొన్నారు. తమ తీర్పుల ద్వారా కక్షిదారులకు అన్యాయం జరగకూడదని భావిస్తుంటారని తెలిపారు. తీర్పు చెప్పడం తేలికైన విషయం కాదని వ్యాఖ్యానించారు.



సదస్సులో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

**న్యాయవాదులకు కట్-కాఫీ-పేస్ట్ వద్దు-జస్టిస్ ప్రశాంత్‌కుమార్ :**

న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఎఫెక్టివ్ కోర్టురూమ్ అడ్వొకసీ అనే అంశంపై మాట్లాడుతూ.. సమర్థవంతమైన న్యాయవాదం దక్కాలంటే చట్టం దృష్టిలో అందరూ సమానమేనని భావనతో న్యాయవాదులు వృత్తిని ఆరంభించాల న్నారు. కేసు గురించి న్యాయమూర్తిని కేవలం 4 నుంచి 5 నిమిషాల్లోనే ఒప్పించగలన్నారు. ప్రస్తుత కాలంలో న్యాయవాదులు కట్, కాపీ, పేస్ట్ విధానం వినియోగిస్తున్నారని, ఈ విధానంతో సబ్జెక్టు పట్ల నిష్ణాతులు కాలేరని, కృత్రిమ మేదస్సు వినియోగించకుండా అంకితభావంతో కృషి చేయాలన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై శిక్షణ

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఇవీఎంల నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు రాష్ట్ర సచివాలయంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.బీహార్ గోవా రాష్ట్రాలతో పాటు లడక్ లక్షద్వీప్ పుదుచ్చేరి చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులు ఆన్ లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిచబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు సి ఇ ఓ ఎమ్ ఎన్ అధికారుల బృందం పాల్గొని ఇ వి ఎం ల నిర్వహణపై నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఇ వి ఎం ల నిర్వహణలో ఎటువంటి సాధారణ సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా వాటిని తక్షణమే ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలను ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఎన్నికలకు ముందు, తదుపరి ఇ వి ఎం లను ఏ విధంగా భద్రపర్చాలి ఎన్నికల సమయంలో వాటిని ఏ విధంగా తరలించాలి, ఇ వి ఎం ల మొదటి స్థాయి తనిఖా కమిషనింగ్ తోపాటు మొదటి, రెండవ రాండమైజేషన్ ఏ విధంగా చేయాలి, పనిచేయని ఇ వి ఎం లను ఏ విధంగా మరమ్మత్తు చేయాలి ఎన్నికల రోజు ఓట్ల లెక్కింపు రోజు వాటిని ఏ విధంగా వినియోగించాలి అనే పలు అంశాలపై శిక్షణ నివ్వడం జరిగింది. హైద్రాబాదు ఇ సి ఐ ఎల్ కు చెందిన సీనియర్ డి జి ఎం ఎ పి రాజు టెక్నికల్ మేనేజర్ ఎం శంకర్ ఇంజనీరు సి జి ఆధిత్య తదితరులతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయపు పలువురు అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో చంద్రబాబు అమిత్‌షాను కలువలేదు

## నందమూరి లక్ష్మీపార్వతి



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవలేదని ఆంధ్రప్రదేశ్ తెలుగు,సంస్కృతి అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆరోపించారు. ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ..టీడీపీ నుంచి చంద్రబాబు కార్యకర్తలే తరిమేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ,జనసేన పార్టీల మధ్య ఇప్పటికీ సయోధ్య లేదని వ్యాఖ్యానించారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దారి తప్పిన బాణం అంటూ విమర్శించారు.చంద్రబాబు అంటేనే అవినీతి, అక్రమాలకు చిరునామా.ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ఇప్పుడు ఎలా ఉంది?చంద్రబాబు దుర్మార్గాలను టీడీపీ కార్యకర్తలు గ్రహించాలి.టీడీపీలో నుండి కార్యకర్తలే చంద్రబాబును తరిమేయాలి.బీజేపీ అధికారంలోకి వస్తుందని మోదీ పార్లమెంట లో చెప్పగానే చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు.గంటసేపు ఢిల్లీలో చంద్రబాబు కనపడలేదు.వెంటనే ఒకఫేక్ సర్వే బయటకు వచ్చింది.అలాంటి వ్యవహారాలు చేయటంలో చంద్రబాబు దిట్ట.ఎన్టీఆర్‌కీ,ఆయన పిల్లలకీ మధ్య చిచ్చు పెట్టిన వ్యక్తి చంద్రబాబు.ఇప్పుడు జగన్ కుటుంబంలోనూ చిచ్చు పెట్టాడు.జగన్ లాంటి వ్యక్తిని మళ్ళీ సీఎం చేసుకోవాలి.ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అమిత్‌షాను కలవలేదు.. కలిస్తే ఆఫోటో చూపించాలి.

చంద్రబాబు అందరికీ ఒంగి ఒంగి నమస్కారాలు పెడుతున్నారు. చంద్రబాబుకు గెలుపు మీద ఆశలు లేవు.అందుకే అన్ని సీట్లనూ బీజేపీకి ఇచ్చేందుకు సిద్ధపడ్డారు.టీడీపీకి ఈఎన్నికలతో ఎండింగ్ కార్డు పడుతుంది.షర్మిల దారి తప్పిన బాణం..చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టు చదవటమే షర్మిల పని అన్నారు.

# తిరుపతిలో ఓటరు ఎఫిక్ కార్డుల తయారీలో రాజకీయనేతల పేర్లు బయటకు రావాలి

## తెలుగు యువత నిరసన



**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి** దేశంలోనే ఎక్కడా,ఎన్నడూ జరగని విధంగా తిరుపతినగరంలో 2021లో జరిగిన ఎంపి ఉప ఎన్నికల్లో ఎఫిక్ కార్డులు తయారు చేసి దొంగ ఓటర్లు సృష్టించి ఓట్లు వేయించడంలో ఉన్న రాజకీయ నేతల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో విధులు నిర్వహించిన అప్పటి కమిషనర్ ఐడి లాగిన్‌తో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఎఫిక్‌కార్డులు బోగస్‌వి సృష్టించి దొంగ ఓటర్లు నమోదు చేయించారన్నారు. ఈ ఆరోపణలతో ఎన్నికల కమిషన్ ఇప్పటికే అప్పటి ఈఆర్ఒ ,కమిషనర్ గిరీషాను, తాజాగా ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని సస్పెండ్ చేయడంతో రాజకీయ నాయకుల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు గగ్గోలుపెట్టారు. శనివారం ఈ వ్యవహారంపై పాత నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి కంకణా ల రజినీకాంత్‌నాయుడు, తెలుగుయువత కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, సందీప్,ఖాజాషేక్, గాలిపవన్, ప్రశాంత్, ప్రసన్న,గోపి తదితరులు ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. దొంగ ఓటర్లను తయారుచేసి ఓట్లు వేయించిన వైసిపి నేతలు ఎవరనేది ఎన్నికల కమిషన్ వెలుగులోకి తేవాలని కోరారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సస్పెండ్‌కు గురైన గిరీషా, చంద్రమౌళీశ్వర్‌రెడ్డిలను కేంద్రఎన్నికలసంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌లను విచారణ చేయాలన్నారు.

# భార్యా బిడ్డలను చంపిన రామకృష్ణ ఆత్మహత్య


## యాడికిలో జరిగిన ఘటన



రామకృష్ణ (ఫైల్‌ఫొటో)

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** 'నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నన్ను క్షమించు చంద్రావతి' అంటూ చేతిపై చివరి రాతలు రాసుకొని రైలు కిందపడి బలవన్మరణం పొందాడు యాడికిలో భార్య, బిడ్డలను చంపిన హంతకుడు రామకృష్ణ. అంతర్జాల జూదమనే వ్యసనానికి బానిసై, ఆర్థిక ఒత్తిళ్లు తాళలేక భార్య, బిడ్డను చంపి తాను కూడా బలవన్మరణానికి పాల్పడటంతో వారి పెద్దకూతురు శానిత కృష్ణ సర్వం కోల్పోయి అనాథలా మిగిలింది. చరవాణిలో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతూ చేసిన కష్టమంతా అందులోనే కోల్పోతుంటే చూడలేక ఆవేదన వ్యక్తం చేసిన భార్య చంద్రావతిని చంపి, అభం శుభం తెలియని 9 నెలల చైత్రిక కృష్ణపై 10 కిలోల బియ్యం బస్తా ఉంచి ఊపిరి తీసిన రామకృష్ణ మానసిక స్థితి ఎంత దౌర్భల్యంగా మారిందోనని బంధువులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. హతులు చంద్రావతి, చైత్రిక కృష్ణల మృతదేహాలను చూసిన తర్వాత రామకృష్ణ బంధువుల్లో ఒకరు అతను కూడా ఎక్కడో చోట చనిపోయి ఉంటాడని శుక్రవారమే వ్యాఖ్యానించడం గమనార్హం. భార్య, బిడ్డల మృతదేహాలకు శవపరీక్ష కూడా పూర్తి కాకనే రామకృష్ణ కూడా తాడిపత్రి మండలం పెద్దపొలమడ వద్ద రైలుకింద పడి బలవన్మరణం పొందాడు. ఆత్మహత్యకు పాల్పడుతూ చేతిపై "నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నిన్ను కాపాడుకోలేక పోయాను. నన్ను క్షమించు చంద్రావతి " అంటూ రాసుకొని రైలుకింద పడ్డాడు. సమా చారం అందుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తల్లి, చెల్లి ఎందుకు చని పోయారో తెలి యని అయోమయంలో ఉన్న పెద్దకూతురు శానిత కృష్ణ ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి అనాథగా మిగిలింది. ఒక వ్యక్తి వ్యసనానికి మూడు ప్రాణాలు బలయ్యాయని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విన్యాసాలు మాని ఆ ప్రాజెక్టును ఏ రూపంలో ఉపయోగించుకోవాలో నిర్ణయం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. రానున్న వేసవిలో కాళేశ్వరం మరమ్మతులు పూర్తి చేయాలి. నైరుతి రుతుపవాలు మొదలైతే ఇంకా ప్రాజెక్టు దెబ్బతినే అవకాశం ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ప్రధానబ్యారేజి మేడిగడ్డ భవితవ్యం ఆప్రాన్ పొడవుపెంచితే అందులో నీటిని నిలుపుకోవడానికి వీలవుతుందని సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ పూనే నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు సాంకేతికపరమైన లోపాలను సవరించడానికి సిడబ్ల్యుపిఆర్ఎస్ పూనే ఇంజనీర్లను సంప్రదించారు. నీటి వేగం సెకన్‌కు 3.6మీటర్లు మించి ఉండకూడదు కానీ మేడిగడ్డలో నీటి వేగంలో మార్పు



ఉన్నట్లు పూనే అధికారులు గుర్తించినారు. నీటి వేగంకు అనుగుణంగా మేడిగడ్డ వద్ద ఆప్రాన్ పొడవు 50నుంచి 60అడుగల వరకు పెంచితే నీటిని నిల్వచేయడానికి అదే విధంగా బ్యారేజి కట్టడం దెబ్బతినకుండా ఉండటానికి వీలవుతుందని సిడబ్ల్యు పిఆర్‌సి నివేదికలో పేర్కొనట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదేవిధంగా టిఎస్ఇఆర్ఎస్ నిపుణులు కూడా సుందిళ్ళ అన్నారం బ్యారేజి ఆప్రాన్ పొడవు 40నుంచి 50 వరకు పెంచాలని భావిస్తున్నారు. వరద వచ్చినప్పుడు గేట్లుఎత్తితే ఆప్రాన్ దాటినీళ్లు పడటంవల్లప్రాజెక్టుపై భారంపడుతుందని దానిని సవరించాలంటే ఆప్రాన్ పొడవుపెంచాలని సిడబ్ల్యుపి ఆర్‌సి నివేదికలోపేర్కొన్నట్లు తెలిసింది. నీటిమట్టం ఎక్కువగా ఉన్నప్పుడు ఎనర్జీడిస్‌పేషన్ అరెంజ్‌మెంట్ బ్యారేజి దిగువన సిల్లింగ్ బేజిన్‌పొడవు వెడల్పు నమూనాలు నీటివేగంకు అనుగుణంగా డిజైన్‌చేయాలని నిపుణులు నివేదించారు.

# కాళేశ్వరం భవిష్యత్‌పై కొనసాగుతున్న అనిశ్చితి

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భవితవ్యంపై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి 21 అక్టోబర్ 2023న పెద్దశబ్దంతో కుంగిపోవడంతో జలాశయంలో నిల్వ ఉన్న10.33టిఎంసిల నీటిని కిందికి విడుదల చేసి ఖాళీ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన కొద్దిరోజులకే అన్నారం సరస్వతి బ్యారేజికి బుంగపడింది. కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు ఉపయోగంలోకి వస్తుందా లేక వృధా అవుతుందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో అనిశ్చితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ వైఫల్యంను అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరుపుతామని ప్రకటించింది. సుప్రీంకోర్టును కూడా సిట్టింగ్ జడ్జీని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది. జడ్జీని కేటాయించడం తమకు సాధ్యం కాదని రిటైర్డు జడ్జీతో విచారణ చేసుకోవాలని సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వంకు ఇటీవలే తెలిపింది. మరోవైపు రాష్ట్రప్రభుత్వం జనవరి 9న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు కూడా ఆదేశించింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ ఇటీవలే మధ్యంతర నివేదిక కూడా అందించారు. కాఫర్ డ్యామ్ తొలగించకపోవడం కూడా నీటి ప్రవాహం వేగంలో మార్పుల కారణంగా సెకాంట్‌పైలింగ్ విధానం నుంచి కూడా నీటిప్రవాహం కారణంగా లీకేజి ఏర్పడిందని దీనికి కారణం కాంట్రాక్టుసంస్థ నిర్లక్ష్యం, నీటిపారుదల శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం కలిసి మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంకు కారణం అయిందని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజి విషయంలో ఇఎన్‌సి అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని బ్యారేజి పనులు పూర్తికాకపోయినా పలుమార్లు పలు తేదీలు వేసి వర్క్‌కంపీట్ సర్టిఫికెట్ ఇచ్చారని కాంట్రాక్టర్ బ్యాంకు గ్యారెంటీలను కూడా విడుదల చేశారని విజిలెన్స్‌అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజిలో చాలావరకు నిబంధనలకు విరుద్దంగా సబ్‌కాంట్రాక్టర్ చేత కట్టించబడ్డాయి. ముఖ్యంగా ఇప్పుడు కుంగుబాటుకు గురైన ఎడవబ్లాక్ దాని ఇరువైపుల ఉన్న ఆరవబ్లాక్, ఏనిమిదవ బ్లాక్ సబ్‌కాంట్రాక్టర్ కట్టినట్లు విజిలెన్స్ అధికారులు నిగ్గుతేల్చు నివేదిక ఇచ్చారు. కాగ్ నివేదిక కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ఆర్థికంగా లాభదాయకం కాదని ఒకవేళ 2024-25 ఆర్థిక సంవత్సరం మేడిగడ్డ మరమ్మతులు పూర్తిచేసినా దాని అప్పుకిస్తి, వడ్డీ, నిర్వహణ ఖర్చుల కింద 25,109,41 కోట్లు వ్యయం చేయాల్సి వుంటుందని కాగ్ నివేదిక పేర్కొంది. కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం రిడిజైన్ ఖర్చులు నాలుగు వందల శాతం పెరిగింది. ప్రారంభంలో ప్రాజెక్టు వడ్డీభారం ప్రాజెక్టు వ్యయంలో పదిశాతం రూ.8191కోట్లుగా అంచనా వేశారని అయితే ఖర్చులు విపరీతం



గా పెరగడంతో ప్రస్తుతం రూ.15000కోట్లకు పెరిగిందని నివేదిక జతపరిచింది. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ అత్యధిక వడ్డీకి తక్షణ అవసరాల కోసం 539.56 కోట్లరూపాయలు రుణంగా తీసుకొందని దీనివల్ల అత్యధికంగా రూ.8.51 కోట్ల రూపాయలు తప్పించుకోలేని భారం రాష్ట్రప్రజల మెడకు పడింది. ప్రపంచంలోనే భారీ లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టును గోదావరి నదిపై కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూపాలపల్లి జిల్లాలో నిర్మించారు. కాళేశ్వరం విద్యుత్ వ్యయం 4,148 కోట్లు అని అంచనా వేయగా, వాస్తవానికి విద్యుత్ వ్యయం 9,400 కోట్లకు పెరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించకుండా రీ ఇంజనీరింగ్ చేయడంతో ప్రాజెక్టు వ్యయం 81000 కోట్లకు పెరిగిందని కాగ్ పేర్కొంది. ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతిపాదించిన ప్రాజెక్టు 16.4లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేదని అయితే దానితో పోల్చితే కొత్త ప్రాజెక్టు 24.96లక్షలకు నీరు అందించే అవకాశం ఉండేదని ఐతే దాని ఖర్చు 1.2 లక్షల కోట్లు మించి ఉందని అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై కంట్రోల్ అండ్ ఆడిట్ జనరల్ రాష్ట్రానికి నివేదిక అందించింది. శాసనసభలో, మండలిలో ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదిక ఇచ్చినట్లు కాగ్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక, పనులు, అంచనా వ్యయం, అనుమతులు, ఆర్థికవనరులు, సమీకరణ, కాగ్ ఆడిట్ నివేదిక అభ్యంతరాలు లేవనెత్తింది. కాళేశ్వరం పనులు పురోగతి, అంచనా వ్యయాలు, డిజైన్ భూసేకరణ, టెండరింగ్ విధానంపై పూర్తిగా ఆడిట్‌చేశారు. ప్రాజెక్టుపై కాగ్ ఇచ్చిన నివేదిక శాసనసభ, మండలిలో ప్రభుత్వం నివేదించనుంది. మేడిగడ్డ ప్రాజెక్టు బీటలవారి కుంగిపోవడానికి సెకాంట్‌పైల్ విధానమే కారణమని ఇంజనీర్ నిపుణులు అంటున్నారు. సెకాంట్‌పైల్ విధానంతో దేశంలోనే తొలిసారి కాళేశ్వరంలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించారు. ఈసంస్థ కట్టిన ఎల్‌అండ్ టి కూడా సెకాంట్‌పైల్ విధానంపై అనుభవరాహిత్యం ఉండటంతో తెలంగాణ సమాజానికి ఒక గుదిబండగా మారింది. సెకాంట్ పైల్డ్ వాల్ అనేది నేల కోతకు గురికాకుండా అదేవిధంగా నీరుచొచ్చుకొని రాకుండానిరోధిస్తూ ప్రైమరీఫీమేల్ పైల్స్, సెకండరీ మేల్ పైల్స్ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయడం జరుగుతుంది. స్టీల్‌తో చేసిన బార్‌కేజ్‌లు డబ్ల్యు, హెచ్ లేదా ఐ బీమ్ విభాగాలతో మూడు నుంచి ఐదు అంగుళాల వరకు పెనవే సుకోని వుంటాయి. సెకాంట్ పైలింగ్ విధానం ఇంతవరకు భారతీయ ఇంజనీర్లకు కూడా అనుభవం లేదు. సెకాంట్‌పైలింగ్ విధానం సరిగా అమలు చేయకపోవడతో నీరుచొచ్చుకుపోయి రాఫ్ట్‌ల కింద ఇసుక కొట్టుకుపోయి పునాదులు బలహీనపడటానికి కారణం కావొచ్చని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. మెటీరియల్ వాడకంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే వాదనను నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ఎం25 కాంక్రిట్ వాడారాని ఇంత కంటే గొప్ప మెటిరియల్ ఉండదని అయితే సెకాంట్‌పైలింగ్ విధానమే వల్లనే ప్రతి బ్లాక్ నుంచి ఇసుక కొట్టుకుకొని పోడంతో రాఫ్ట్‌పౌండేషన్ అప్పర్ ఆప్రాన్ డౌన్ ఆప్రాన్ రెండు మీటర్లు, నాలుగు మీటర్లు మందంతో ఉన్నా కూడా దానిపై గేట్లబరువు ఇతరలోడ్ పెరగడం కూడా మేడిగడ్డ 7వబ్లాక్‌లోని 19,20,21 పియర్స్ కుంగుబాటుకు కారణమైంది. 8బ్లాక్‌లు 87 పియర్స్‌తో నిర్మించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని మేడిగడ్డ ప్రాజెక్టులో 5,6 బ్లాక్‌ల నుంచి కూడా అత్యంత బరువైన దిమ్మెలు కూడా వందమీటర్ల దూరం వరకు కొట్టుకుని పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. సెకాంట్‌పైలింగ్ విధానంలోని లోపాలను వెల్లడించాలంటే అంతర్జాతీయ ఇంజనీరు నిపుణుల సహకారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని లక్ష్మీ, సరస్వతి, పార్వతి బ్యారేజీల డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపభూయిష్టంగా వుండటంవల్లే గత మూడు సంవత్సరాలుగా అనేక సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. పియర్స్ దిమ్మలు పగుళ్లు వారుతున్నా అధికారులు కనీసం తనిఖీ చేసుకోలేదు. దీనితో జాతీయ డ్యామ్ సేఫ్టీ ఆథార్టీ మేడిగడ్డలో నీటిని నిల్వచేయ వద్దని చెప్పడంతో అందులోంచి నీటిని విడుదల చేశారు. నేషనల్ డ్యామ్‌సేఫ్టీ ఆథార్టీ అడిగిన సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేయడం కూడా పలు అనుమానాలుకు తావుఇస్తున్నది. ఇటీవలవిజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ రతన్ మేడిగడ్డ సందర్శించి రాజీవ్ రతన్ బృందం రెండు రోజులుగా మహదేవ్‌పూర్‌లో తనిఖీ చేసి నివేదికను కూడా సిద్ధం చేశారు. హార్డ్‌డిస్క్‌లు, ఫైళ్లు ఇంకా ఎక్కడ దాచినారనే విషయంలో పక్కా సమాచారం ఆయన సేకరించారు. కాళేశ్వరం నుంచి అధికారుల బృందం మేడిగడ్డ బ్యారేజి వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న పియర్స్‌ను కూడా రాజీవ్‌రతన్ బృందం పరిశీలించింది. మేడిగడ్డప్రాజెక్టు మరమ్మతులు చేసే ముందు అంతర్జాతీయ నిపుణలతో విచారణచేయిస్తేనే దాని మరమ్మతులు చేయడానికి నిర్ణయం తీసుకోవాలి. సెకాంట్‌పైలింగ్ విధానంపై అనుభవంలేని సంస్థ నిర్మించిన ఈ ప్రాజెక్టుకు ఇదే సమస్య మరికొన్ని రోజుల్లో ఇతర బ్లాక్‌లకు విస్తరించే అవకాశం లేకపోలేదు. కేంద్రజలశక్తి సంస్థ కేంద్ర జలసంఘం కమిటీ నిపుణులు విదేశీ సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనావుంది. కాళేశ్వరం లాంటి నిరర్థక ఆస్తులు పెంచుకుంటూ తెలంగాణ ప్రజలకు భారం చేయడం మా విధానం కాదంటూ కొత్త ప్రభుత్వం ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్లో పేర్కొంది. ●

# చీలికే ఏలిక!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఒకపార్టీపై పూర్తి అధికారం దానిని స్థాపించిన వారిదా? చీలిక తెచ్చినవారికా? ఇటీవలి కొన్ని పరిణామాలను పరిశీలిస్తే ఇదే ధర్మ సందేహం కలుగుతుంది. గతవారం ఎన్సీపిపై అధికారం అజిత్ పవార్‌దేనంటూ ఇసి తీర్పు చెప్పింది. దానికి కొద్ది రోజుల ముందు శివసేనపై పూర్తి అధికారం ఏక్‌నాథ్ షిండేకే అంటూ ఇసియే మరో తీర్పు చెప్పింది. అంటే, రెండు ఉదంతాలలోను చీలిక వర్గానికే ప్రాధాన్యం లభించింది. శివసేనలో చీలిక తెచ్చి, తమ గ్రూపుతో బిజెపితో చేయి కలిపిన షిండే ముఖ్యమంత్రికాగా, ఎన్సీపిలో చీలిక తెచ్చి తమ గ్రూపుతో కలిసి బిజెపి ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ డిప్యూటీ ముఖ్యమంత్రిఅయ్యారు. షిండే శివసేనలో ఉన్నా, అజిత్ ఎన్సీపిలో ఉన్నా ఇప్పట్లో వారికి ఆ అధికారం అవకాశాలు వచ్చి ఉండేవి కావు. కానీ పార్టీల్లో చీలిక తేవడంతో సమీకరణాలు మారిపోయాయి. అధికారాలు చేతికి అందాయి. చీలిక వర్గానికి ప్రాధాన్యత ఏర్పడడానికి కారణం వారికి 'బలగం' పెద్దది కావడమే. పార్టీని స్థాపించి, ఇంతకాలం దాన్ని నడిపించి, కొన్ని సందర్భాల్లో అధికారంలోకి కూడా తెచ్చిన వారికి ఇక ఆ పార్టీపై అధికారం లేదు, వారు తమ వర్గానికి మరో పేరు పెట్టుకోవాలని సూచిస్తే అది ఎంతవరకుసబబు? అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతుంది. కొన్ని దశాబ్దాల క్రితం శివసేనపార్టీని ఏర్పాటు చేసి దేశ రాజకీయాలలో చక్రం తిప్పిన నేత బాల్ థాకరే. ఆయన ఉన్నంత వరకు ఆ పార్టీ ఎంతో పటిష్టంగా నడిచింది. తర్వాత ఆయన కుమారుడు ఉద్ధవ్ కూడా పడుతూ లేస్తూ మొత్తానికి పార్టీని నడిపించారు. తగినంత మెజారిటీ లేకపోయినా బిజెపితో జతకట్టి అధికారంలోకి వచ్చారు. అయితే అది స్వల్పకాలమే అయింది. ఉద్ధవ్‌కు తగినంత బలం లేదని తెలియడంతో పార్టీలో చీలిక తేవడానికి చాలా ప్రయత్నాలే జరిగాయి. చివరికి షిండే నాయకత్వంలో ఓ బలమైన వర్గం బయటకు రావడం, బిజెపితో చేతులు కలిపిప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగాయి. గతయేడాది జులైలో ఎన్సీపిలోని మెజారిటీ ఎమ్మెల్యేలతో అజిత్‌పవార్ వేరుకుంపటి పెట్టి, ఆ వెంటనే శివసేన (షిండే), బిజెపి ప్రభుత్వంలో చేరి డిప్యూటీ సిఎం బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు లభించాయి. దానితో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని ఎన్సీపి శరద్‌పవార్ వర్గం ఫిర్యాదు చేసింది. అయితే సంఖ్యాబలం తమకే అధికంగా ఉన్నందున తమ వర్గమే అసలైన ఎన్సీపి అని అజిత్ పవార్ క్లెయిమ్ చేశారు. అప్పటి నుంచి యేడాది పాటు సాగిన పోరు గత మంగళవారం (6,ఫిబ్రవరి) ఒక కొలిక్కివచ్చింది. అజిత్‌పవార్ వర్గమే



అజిత్‌పవార్

అసలైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీఅని కేంద్రఎన్నికల సంఘం ప్రకటించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'గడియారం' కూడా అజిత్ వర్గానికే కేటాయిస్తూ ఇసి తీర్పు చెప్పింది. తనదే అసలైన ఎన్సీపి అంటూ అజిత్‌పవార్ దాఖలు చేసిన పిటిషన్‌పై గత ఆరు నెలల్లో 10సార్లు విచారణ జరిపిన ఇసి చివరికి శరద్‌పవార్‌ను పక్కన పెడుతూ అజిత్‌కే అందలం అందించింది. రాజ్యసభ సీట్లకు ఎన్నికలు సమీపిస్తుండడంతోశరద్‌పవార్ వర్గానికి 'నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ -శరద్‌చంద్ర పవార్' పేరును ఖరారు చేసింది. పార్టీ గుర్తుగా పవార్ గ్రూపు,'మర్రి చెట్టు'ను కోరింది. ఇప్పుడు ఈ పేరు, గుర్తుతోనే పవార్ ఎన్సీపి రాజ్యసభ ఎన్నికలకు, తర్వాత లోక్‌సభ ఎన్నికలకు వెళ్లవలసి ఉంటుంది. ఎన్నికలకు వ్యవధి అతి తక్కువగా ఉండడంతో కొత్తపేరు, కొత్త గుర్తుతోపవార్ గ్రూపు ఎన్నికలను ఎంతవరకు ఎదుర్కొనగలుగుతుంది? సందేహమే. ఈపరిణామంపై సుప్రీంకోర్టుకు వెళ్తామని శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రకటించారుగానీ, దానివల్ల వెంటనేవారికి అనుకూలమైన ఫలితం లభించకపోవచ్చు. ఈ లోగా రాజ్యసభ, లోక్‌సభ ఎన్నికలు పూర్తయిపోతాయి. ఆ తర్వాత విషయం పలుచబడుతుంది. క్రమంగా అజిత్‌పవార్ వర్గమే అసలైన ఎన్సీపిగా ప్రజలలో కూడా బలపడుతుంది. మరి శరద్ పవార్ పరిస్థితి? దేశ రాజకీయాలలో'స్ట్రాంగ్‌మాన్'గా పేరు తెచ్చుకొన్న పవార్ కాంగ్రెస్‌లో చక్రం తిప్పి ప్రధాని పదవికూడా అధిష్టిస్తారనుకొన్నారు. కానీ అప్పట్లో పార్టీకి సోనియా గాంధీ నాయకత్వం వహించడాన్ని తిరస్కరిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ కూడా అయ్యారు. ఆ తర్వాత మరో ఇద్దరు అసమ్మతి నేతలు పిఎ సంగ్మా, తారిఖ్ అన్వర్‌తో కలిసి నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించారు. పాతికేళ్ల క్రితం అదో సంచలనం. ఇప్పుడు ఆయన స్థాపించిన పార్టీ ఆయనకు కాకుండా పోవడం ఇదో సంచలనం. అటు శివసేన, ఇటు ఎన్సీపి ఇలా వాటిస్థాపకులకు దక్కకుండా పోవడం వెనుక బిజెపి హస్తం ఉన్నదనే ఆరోపణలూ ఉన్నాయి. లోక్‌సభకు ఎన్నికలు సమీపిస్తున్న వేళ శివసేనలోని ఆధిక్యవర్గం, ఎన్సీపిలోని ఆధిక్యవర్గం బిజెపితో చేతులు కలపడంతో సమీకరణాలు మారవచ్చు. మొత్తం మీద బిజెపికి మద్దతునిచ్చే పార్టీలు, సీట్లు దీనివల్ల బాగా పెరగవచ్చు. ఫలితాలు మారవచ్చు. కానీ అసలు శివసేన, అసలు ఎన్సీపి ఇప్పట్లో కోలుకోలేకపోవచ్చు. శరద్‌పవార్ ఎన్సీపిలో సుప్రియాసూలే, జయంత్ పాటిల్ వంటి కొందరు ముఖ్యనేతలు ఉన్నా వారుతిరిగి పార్టీని పూర్వస్థితికి తేలేకపోవచ్చు. శాసనసభలో కనిపించే బలాబలాలతో పార్టీల చరిత్రలే మారిపోతున్నాయి. శివసేన, ఎన్సీపి పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ పార్టీలు తమ నియమావళి, అంతర్గత ప్రజాస్వామ్యం విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం కనిపిస్తోంది. ఆ రెండిటికి ప్రాధాన్యం తగ్గడం వల్లనే ఆ రెండు ప్రాంతీయ పార్టీలకు ఇటువంటి విషాదకర పరిస్థితి ఏర్పడింది. అందుకే ఈ పరిణామాల నుంచి మిగిలిన ప్రాంతీయ పార్టీలు గుణపాఠాలను నేర్చుకోవలసి ఉంది. చీలిక వర్గాలు ప్రధాన పార్టీలుగా మారిన పరిణామం ఎన్నికలలో ఎటువంటి ఫలితాలనిస్తుందో చూడాలి. ఈ ప్రయోగాలు విఫలమైతే సమీకరణాలు మళ్లీ మారిపోవచ్చు. ●

# సంకీర్ణం వైపే మళ్లీ పాక్ అడుగులు!

పాకిస్థాన్

**గన్ని మోహన్**

ఓవైపు ఉగ్రవాదం, మరోవైపు ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత అన్ని రంగాల్లోను ఘోరంగా దెబ్బ తిన్న పాకిస్థాన్‌లో ఈవారం జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచ దేశాల దృష్టిమళ్లించాయి. అవినీతి, అవకతవకలతో పదవీచ్యుతిపొందిన క్రికెటర్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలునుంచే రాజకీయాలు నడుపుతున్న సంగతి తెలిసిందే. మరోపక్క చిన్నచితకా పార్టీలన్నీ కూటమిగా ఆవిర్భవించి ఏర్పాటుచేసిన సంకీర్ణ ప్రభుత్వంలో మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ సోదరుడు షెహబాజ్ షరీఫ్‌ప్రధానిగా వ్యవహరిస్తున్నారు. ఆయన హయాంలోనే వచ్చిన ఈ ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణం దిశగానే నడుస్తున్నది. ఏపార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. సకాలంలో జరిగిన ఎన్నికలతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడితే పాకిస్థాన్‌ను వెంటాడుతున్న అనిశ్చితి మొత్తం తొలగిపోతుందని ప్రపంచస్థాయి నిపుణులందరూ పేర్కొంటున్న తరుణంలో ప్రస్తుతంనవాజ్‌షరీఫ్, పాకిస్థాన్ పీపుల్స్‌పార్టీ ఇతర మరో రెండు మూడు పార్టీలు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అప్పుడే సిద్ధమయ్యాయి. మరోపక్క ఇమ్రాన్‌ఖాన్ పార్టీ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీచేయడంతో వారుసైతం ఎన్నికల్లో గణనీయంగా గెలుస్తున్నారు. ఈనేపథ్యంలో ఎవరికి వారే మాదే మెజార్టీ, మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం అని ఘంటాపథంగా చెపుతున్నా పాక్ రాజకీయ పరిస్థితులు చూస్తుంటే మళ్లీ సంకీర్ణం దిశగానే అడుగులు పడుతున్నాయి. 265స్థానాలకు జరిగిన పోలింగ్‌లో 245స్థానాలకు లెక్కింపు పూర్తిచేసారు. వాటిలోనే ఇమ్రాన్ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీచేసినవారే 98 మంది గెలిచారని వారు చెప్పుకుంటున్నారు. అలాగే నవాజ్ పార్టీ 69స్థానాలు, పాక్ మాజీ ప్రధాని బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 51 స్థానాల్లో గెలిచినట్లు ప్రకటించుకున్నాయి. మిగిలిన స్థానాలు చిన్నపార్టీలు, ఇతర స్వతంత్ర అభ్యర్థులు గెలిచినట్లు సమాచారం. ఓపక్క ఎన్నికలు జరుగుతున్నా మరోపక్క మిలిటెంట్ దాడులు కూడాపెరిగిపోయాయి. పోలింగ్‌రోజునసే విధ్వంసం జరిగింది. దీనితోప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా మాకే ఉందంటూ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తన లాహోర్ నివాసం నుంచి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరోపక్క చిన్నపార్టీలన్నీ కలిసిరావాలని, దేశాన్ని సుడిగుండం నుంచి బయటపడేయాలంటే మళ్లీ మనమే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటూ పిలుపునిచ్చారు. గాయపడిన దేశం కోలుకునేలా అందరూ కలిసిరావాలని ఆయన ఇతరపార్టీల నేతలకు సూచిస్తున్నారు. వారం రోజుల్లోనే మూడుసార్లు శిక్షపడి ఎన్నికల్లో పోటీకి అనర్హతవేటు పడిన ఇమ్రాన్‌పార్టీ కూడా తమ అభ్యర్థులను స్వతంత్రులుగా బరిలోకి దించింది. వారుసైతం మెజార్టీస్థానాల్లో గెలుస్తూ నవాజ్‌పార్టీకి పోటీగా నిలిచారు. నాలుగేళ్లపాటు రాజకీయ శరణార్థిగానే లండన్‌లో ఉండిపోయిన నవాజ్‌షరీఫ్ ఎట్టకేలకు తన సోదరుడు ప్రధాని కావడంతో పాకిస్థాన్‌కు రాగలిగారు. క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఇప్పుడు మళ్లీప్రధాని పద



నవాజ్‌షరీఫ్

విని చేపట్టే లక్ష్యంతో ఉన్న నవాజ్ చిన్నపార్టీలతో అప్పుడే మంతనాలు ప్రారంభించారు. మరోపక్క ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులంతా సమావేశమై జైలులో ఉన్న ఇమ్రాన్‌ను కలిసి ఆయన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రాజకీయాలు గంటగంటకూ మారిపోతున్నాయి. ఎన్నికలు పూర్తయి ఎన్నికల కమిషన్ అధికారిక సంఖ్యను ప్రకటించాక మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు అంశం తెరపైకి రావాల్సినప్పటికీ ఇప్పటినుంచే నవాజ్, ఇమ్రాన్ మద్దతుదారులు ఎవరికివారు పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీన్ని బట్టిచూస్తే ఏపార్టీ అధికారంలోకి వచ్చినా సంకీర్ణప్రభుత్వమే పాక్‌లో మళ్లీ పగ్గాలు చేపడుతుందన్నది తేలిపోయింది. అయితే పాక్‌లో ఉన్నసంక్లిష్ట ఎన్నికల వ్యవస్థలో స్వతంత్రులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. ఎందుకంటే కొన్ని రిజర్వుడు స్థానాలు కూడా ఉంటాయి. వీటిని ఏపార్టీ ఎక్కువ స్థానాలు గెలిస్తే వారికే కేటాయిస్తారు. అయితే స్వతంత్రులకు ఏదేని పార్టీలోచేరే అవకాశం మాత్రం ఉంటుంది. పాక్‌లో ఉన్న అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు కూడా కుప్పకూలాయి. ఎన్నికల ఫలితాల జాప్యంకూడా కొంతకారణం అయింది. అణ్వాయుధ సామగ్రి దేశంగా ఉన్నపాక్‌ను మొత్తంగా చూస్తే మిలిటరీ నియంత్రిస్తుంటుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన 76ఏళ్లలో అధికభాగం మిలిటరీ ఆధిపత్యంతోనే నడిచింది. ఎన్నికల్లో పోటీచేసి ప్రభుత్వం ఏర్పాటుచేసినా అధికారపార్టీపై మిలిటరీ అజమాయిషీకూడా ఎక్కువే. ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్థాన్‌లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం వస్తే దేశాన్ని పట్టిపీడిస్తున్న కీలక సమస్యలు పరిష్కారం కూడా కష్టమవుతుందని నిపుణుల అంచనా. మరో మూడు వారాల్లోనే పాకిస్థాన్ ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజికి సంబంధించి మళ్లీ సంప్రదింపులు ప్రారంభించాలి. అందుకు తగిన మెజార్టీ ప్రభుత్వం ఏర్పడి తీరాలి. ఒకేపార్టీ ప్రభుత్వం ఏర్పాటైనపక్షంలో సమస్య కొంత సత్వరమే తీరుతుందన్న అంచనాలున్నాయి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో పాక్‌లో సంకీర్ణ ప్రభుత్వానికే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతపరిస్థితుల్లో 99 స్థానాలు పిటిఐ మద్దతుదారులకు వస్తే నవాజ్ పార్టీకి 71, పిపిపికి 53, ఇతరులు 27 స్థానాల్లో గెలిచారు. ఒకస్థానం ఎన్నిక వాయిదా పడింది. మరో 15స్థానాల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది. విదేశీ నిపుణుల అంచనాలను చూస్తే సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని, ఈ కూటమి ప్రభుత్వానికి ప్రస్తుతం పాక్ ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను అధిగమించడం కొంతకష్టమే అవుతుందని చెపుతున్నారు. మరోపక్క అమెరికా అయితే పాక్ ఎన్నికల్లో రిగ్గింగ్, మోసాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. పాక్‌లో జరిగిన ఎన్నికలను తాము గుర్తించడం లేదని కూడా ప్రకటించింది. మొత్తంగా చూస్తే పాక్‌లో జరిగే ఎన్నికలతో మళ్లీ సంకీర్ణం వైపే అడుగులు పడుతున్నట్లు స్పష్టం అవుతోంది. ●

# విలువలు పాటించని పాలక పార్టీలు!

**బొల్లిముంత సాంబశివరావు**

పాలక పార్టీలైన జాతీయ పార్టీలకు, ప్రాంతీయ పార్టీలకు, ఆ పార్టీల నాయకులకు కనీసం బూర్జువా విలువలు కూడా లేకుండాపోయాయి. ఎలాగైన తాముతమ పార్టీ అధికారంలో ఉండాలి. అందుకోసం ఏమైనా చేస్తాం. ఎవరితోనైనా కలుస్తాం, పార్టీలను విలీనంచేస్తాం. పార్టీలను మారుస్తామని జంకు లేకుండా వ్యవహరిస్తున్నాయి. వారు 'పవిత్రంగా' భావించే రాజ్యాంగానికే తూట్లు పొడుస్తున్నాయి. మతం, కులం, తెగలను, ప్రాంతీయతను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నాయి. బిజెపి నాయకత్వాన అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి హిందు మతం, హిందుత్వ అనే దాన్ని తన అధికారానికి సోపానంగా ఎంచుకుంది. భారత రాజ్యాంగాన్ని గొప్పలౌకిక, ప్రజాస్వామైనదిగా పాలక పార్టీలన్నీ కీర్తిస్తూ ప్రచారం చేస్తున్నాయి. మత వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఉండరాదని, అది ప్రజల విశ్వాసానికి సంబంధించిందని భారత రాజ్యాంగంలో చెప్పడం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణగా ఉన్న ప్రభుత్వం దాన్ని పాటించాలి. గత పాలకులు పరోక్ష పద్ధతుల్లో అందుకు తిలోదకాలు ఇవ్వగా, కేంద్ర ప్రభుత్వం పవిత్ర రాజ్యాంగాన్ని పక్కన పెట్టింది. ఒక మతానికి ప్రచారకలుగా ప్రాంతీయ పార్టీలు కూడా వ్యవహరిస్తున్నాయి. మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ఒక తప్పయితే వారు నమ్మే పార్లమెంటరీ 'ప్రజాస్వామ్యాన్ని' కూడా ఏమాత్రం పాటించడం లేదు. అధికారంలోకి ఎలారావాలి. ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకోవాలి. ప్రతిపక్ష ప్రభుత్వాలను ఎలా కూల్చాలి. ఇతర పార్టీల సభ్యులను ఎలా ప్రలోభ పెట్టి తమ పార్టీలో చేర్చుకోవాలి. ఒక కూటమిని మరొక కూటమి ఎలా విచ్ఛిన్నం చేయాలి అన్న కుట్రలు కుతంత్రాలతో మునిగి తేలుతున్నాయి. ప్రతిపక్ష, ప్రాంతీయ పార్టీల ఎంపిలను, ఎమ్మెల్యేలను ప్రలోభాలతో తనవైపుకి తిప్పుకుని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, వారి మద్దతుతో ప్రభుత్వాల ఏర్పాటు లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. పార్లమెంట్, శాసనసభ సభ్యులు మరొక పార్టీలోకి ఫిరాయిస్తే వారి సభ్యత్వం రద్దు అవుతుందని పార్లమెంట్ చట్టం చేయడం జరిగింది. స్పీకర్ని అడ్డం పెట్టుకుని అధికార పార్టీ దీన్ని తనకు అనుకూలంగా ఉన్న వారికి వర్తింపచేయకుండా అడ్డుపడుతున్నది. పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టం ప్రతిపక్షంలో ఉన్నపార్టీ సభ్యులకు మాత్రమే వర్తింపు జరుపుతున్నది. దీన్ని గమనిస్తే అధి కారంలో ఉన్న పార్టీ, పార్టీల ఫిరాయింపుల చట్టాన్ని ఎలా అపహాస్యం చేసేది తెలుపుతున్నది. ఎన్నికలు దగ్గర పడిన సమయంలో వివిధ పార్టీలతో కూడిన ఫ్రంట్‌లు ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటమిలో అదనంగా కొన్ని పార్టీలు చేరాయి. కాంగ్రెస్‌తో కలిసి 22 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడి ఎన్డీయేను ఎన్నికల్లో ఎదుర్కొంటామని ప్రకటించాయి. దీనికి సమన్వయ కర్తగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమారు వ్యవహరిం చారు. ఇండియా కూటమిలో ప్రాంతీయ పార్టీలే ఎక్కువగా ఉన్నాయి. ఈ కూటమిలో సిపిఐ, సిపిఎం పార్టీలు కూడా చేరాయి. ఈ కూటమి లక్ష్యం ఎన్డీయేను ఓడించడం. ఈ కూటమిలోని అనేక ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెస్‌కు మధ్య విభేదాలతో పాటు సీట్ల సర్దుబాటు తీవ్ర సమస్యగా ముందుకు వచ్చింది. అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పొత్తులు ఉండవని ప్రకటించాడు. కేజ్రీవాల్ ప్రకటన అలాగే ఉంది. మమతాబెనర్జి కాంగ్రెస్‌తో ఎన్నికల సర్దుబాటును వ్యతిరేకించింది. ఇండియా కూటమి రెండు, మూడుసార్లు సమావేశమై ఖర్గేను ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఎక్కువ మంది బలపర్చారు. మమత, కేజ్రీవాల్ కూడా ఖర్గేకి మద్దతు ప్రకటించారు. ఈ పరిణామానికి ముందు జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ సీట్లను కేటాయించకపోవడం, నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో ఇండియా కూటమిలో విభేదాలు తీవ్రమైనాయి. కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గేను ప్రకటించడం నితీష్ కుమార్‌కి ఏమాత్రం ఇష్టం లేదు. తనని ప్రధాని అభ్యర్థిగా



ప్రకటించాలన్నది ఆయన కోరిక. అది నెరవేరలేదు. దాంతో ఇండియా కూటమి నుండి బయటకు రావాలనే నిర్ణయానికి వచ్చాడు. ఎన్డీయే కూటమిని ఎదుర్కోవడానికి ఆ కూటమి నుండి బయటకు రావాలనే నిర్ణయానికి వచ్చాడు. ఎన్డీయే కూటమిని ఎదుర్కోవడానికి ఆ కూటమి నుండి బయటకు వచ్చి ఇండియా కూటమి ఏర్పాటుకు ముఖ్య భూమిక వహించిన నితీష్‌కుమార్ తిరిగి బిజెపి కూటమిలో చేరాలని నిర్ణయం తీసుకుని కాంగ్రెస్, ఆర్జెడీతో కలిసి ఏర్పాటు చేసిన ప్రభుత్వ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, ఇండియా కూటమి నుండి బయటకు వచ్చాడు. బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తిరిగి ముఖ్యమంత్రి అయ్యాడు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ కుమార్ పదవే పరమావధిగా భావిస్తూ అనేక పార్టీలతో కలిసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టాడు. ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి అభ్యర్థిగా తానే ఉంటాననే భావించించాడు. అది జరగక పోయే సరికి ఎన్డీయే పంచన చేరాడు. దీన్ని గమనిస్తే ఆయన ఊసరవెల్లి రాజకీయాలు, పదవీకాంక్ష, అవకాశ వాదం వెల్లడి అవుతుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ ఇందుకు మినహాయింపుకాదు. కాంగ్రెస్‌ని వ్యతిరేకించడం, సమర్థించడం అనే దొందవైఖరి అవలంభిస్తున్నాడు. నేడు కాంగ్రెస్‌లో పొత్తు ఉండదని ప్రకటించాడు. తన ప్రభుత్వంపై అనేక అవినీతి కుంభకోణాల కేసులు ఉన్నాయి. వాటి నుండి బయటపడటానికి కాంగ్రెస్‌తో పొత్తును వ్యతిరేకిం చడం. ఇంటియా కూటమిలో కాంగ్రెస్ పెద్దపార్టీ. ఇది ఇతర పార్టీలను కలుపుకుపోవడంలో వైఫల్యం చెందింది. ఒట్టెద్దు ధోరణితో వ్యవహరించింది. తన ప్రజా వ్యతిరేక విధానాలతో అధికారానికి దూరమైంది. అత్యంత బలహీనంగా మారింది. ఈ పార్టీలో అనైక్యత తరచూ వ్యక్తమవుతుంది. ఇండియా కూటమిని ముందుకు నడిపించే సామర్థ్యం కోల్పోయినా పెద్దన్న పాత్రను కోరుకుంటున్నది. భారత రాజ్యాంగ పరిధిలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా అధికారంలోకి వచ్చి సోషలిజాన్ని సాధిస్తామని చెబుతున్న సిపిఐ, సిపిఐఎం పార్టీలు అందుకోసమైనా స్వతంత్ర పార్లమెంటరీ విధానాలను ఎందుకు ఆచరించడం లేదు. స్వతంత్రంగా ఎందుకు పోటీ చేయడం లేదు. ఏదో ఒక పాలక పార్టీతో ముడివేసుకుని ఎందుకు నడుస్తున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గెలవటానికైనా ప్రజా ఉద్యమాలు ఎందుకు చేపట్టలేకపోతున్నాయి. ఎన్డీయే కూటమిని ఓడించాలనుకుంటున్న పార్టీలు, అందుకు అనుగుణంగా ఎందుకు వ్యవహరించ లేకపోతున్నాయి. ఎవరికి వారే అన్నవిధంగా ఎందుకు ఉంటున్నాయి. మోడీ నియతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు ఎందుకు చేయలేకపోతున్నాయి. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను ప్రజల ముందు ఎందుకు పెట్టలేకపోతున్నాయి. ప్రజలను పేదరికం నుండి బయటపడేందుకు వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తామని అన్ని పాలకపార్టీలు చెబుతున్నాయి. ఎలా మెరుగుపరిచేది చెప్పడం లేదు. దేశ సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుబడిఉంది. పాలక పార్టీల నాయకులు వేల కోట్ల రూపాయలకు అధిపతులుగా ఉన్నారు. బడా భూస్వాముల, ఎస్టేట్ దారుల వద్ద పెద్ద ఎత్తున భూములు ఉన్నాయి. సంపన్న వర్గాల వద్ద పోగుబడిన సంపదను, బడా భూస్వాముల వద్ద ఉన్న భూములను పేదలకు పంచినప్పుడే వారు పేదరికం నుండి బయటపడతారు. ఇలాంటి విధానాలు అమలు జరుపుతామని ఏ పాలక పార్టీ చెప్పడం లేదు. పేదరికం గురించి పాలక పార్టీలు మాట్లాడటమంటే వారిని మభ్యపెట్టి మోసగించడమే. జాతీయ పార్టీలైనా, ప్రాంతీయ పార్టీలైనా ఒకే ఆర్థిక, రాజకీయ విధానాలు అమలు జరుపుతున్నాయి. సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల, బడా భూస్వాముల దోపిడీకి అనుకూలమైన విధానాలనే అమలు జరుపుతున్నాయి. ఇందులో ఎటువంటి మినహాయింపులు లేవు. వారి ప్రయోజనాలు కాపాడటానికి మేమంటే మేము అధికారంలో ఉంటామని మాత్రమే తగవులు పడుతున్నాయి. ఈ వాస్తవాలను గమనించి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా అన్ని రకాల దేశ సహజ వనరులు, సంపదలు, భూములు తమకే చెందాలని ప్రజలు ఉద్యమించాలి. ●

## జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట

### 12 కేసుల్లో బెయిల్.. అయినా జైల్లోనే!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. గతేడాది మే 9 నాటి అల్లర్ల కేసులో తీవ్రవాద నిరోధకకోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన మద్దతుదారులు సైనిక కార్యాలయాలపై దాడికి తెగబడి ఆస్తుల ధ్వంసం చేశారు. దీంతో ఇమ్రాన్‌తోపాటు పాక్ మాజీ మంత్రి షా మెహమూద్ ఖురేషీలపై డజనుకు పైగా కేసులు నమోదైనాయి. ఈ కేసులో అరెస్టయిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ అధినేతకు రూ.5 లక్షల పూచీకత్తుపై ఎటిసి జడ్జి మాలిక్ ఇజాన్ అసిఫ్ బెయిల్ మంజూరు చేశారు.

పాక్ సైనిక జనరల్ ప్రధాన కార్యాల యాలు, ఆర్మీ మ్యూజియంపై దాడి సహా 12 కేసుల్లో మాజీ ప్రధానికి బెయిల్ లభించినట్లు పాక్ మీడియా పేర్కొంది. ఈ కేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ లభించినా ఆయనకు జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఎందుకంటే ఇప్పటికే తోషఖానా, అధికారిక రహస్యాల లీక్ కేసుల్లో దోషిగా తేలిన ఆయనకు 20 యేళ్ల జైలుశిక్షపడింది. పాక్ సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ బలపరిచిన స్వతంత్రులు సత్తా చాటిన విషయం తెలిసిందే. పిటిఐ మద్దతుతో దాదాపు 100 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన మర్నాడే ఇమ్రాన్‌కు ఊరట దక్కడం విశేషం.

ఇక, ఇదే కేసులో షా మొహమూద్ ఖురేషికి కూడా బెయిల్ లభించింది. ఇద్దరినీ కోర్టు ముందు హాజరు పరచగా మాజీ ప్రధాని తనను మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో అక్రమంగా అరెస్టు చేశారని న్యాయమూర్తికి తెలియజేశారు. అవినీతి కేసులో అరెస్టయిన తర్వాత చెలరేగిన మే 9 నాటి హింసాకాండకు సంబంధించి ఖాన్‌పై పలుకేసులు నమోదయ్యాయి. రావల్పిండిలో నమోదైన కేసుల్లో జనరల్ హెడ్‌క్వార్టర్స్ గేటుపై దాడి, కార్యాలయంలోఅల్లర్లు, ఇతర కేసులు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో తనపై చేసిన ఆరోపణలను ఖాన్ ఖండించారు. అంతకుముందు, అడియాలా జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ దాడికి సంబంధించిన కేసులో ఖురేషిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

# పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే!

## పొత్తుకు భుట్టో పార్టీ ఓకే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** రెండు రోజుల నుంచి ప్రక్రియ జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ ఇప్పటికీ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈ క్రమంలో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇటు పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) ..అటు పాకిస్థాన్ ముస్లిం లీగ్ వేటికవే విజయాన్ని ప్రకటించుకున్నాయి. ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపీల్స్ పార్టీ కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చాయి. దీనిలో భాగంగా ఇరు పక్షాలకు చెందిన నేతలు లాహోర్‌లో సమావేశమయ్యారు. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపింది. ఇదిలా ఉండగా.. తమ పార్టీ అగ్రనేత ఇమ్రాన్ ఖాన్ ఏఐ జనరిలేటెడ్ ప్రసంగాన్ని పిటిఐ పార్టీ విడుదల చేసింది. దేశప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించినట్లుగా ఆ వీడియోలో ఉంది. మీ ఓట్ల వల్ల లండన్ ప్లాన్ విఫలమైంది.పాకిస్థానీ ప్రజలు ఆయన్ను విశ్వసించడంలేదు.మీ ఓటు శక్తి ప్రతి ఒక్కరూ చూశారు. ఇప్పుడు ఇప్పుడు పోలింగ్ ఫలితాన్ని రక్షించుకోవాల్సి ఉంది. భారీగా నమోదైన పోలింగ్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. ఆయన 30 సీట్లు వెనుకబడినప్పటికీ విక్టరీ ప్రసంగాన్ని చేసిన తెలివితక్కువ నాయకుడు షరీఫ్'అని ఇమ్రాన్ అన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతమైదంటూ ఆర్మీఛీఫ్ జనరల్ ఆసీమ్ మునీర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు, ప్రజాస్వామ్యం ప్రజలకు సేవ చేయడానికేనని అన్నారు. 'స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. 25కోట్లమంది ప్రజల కోసం ఆరాచక పాలనకు దూరంగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి' అని వ్యాఖ్యలు చేశారు.మరోవైపు, కేంద్రం,రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్ పార్టీ కూడా మిత్రపక్షాలతో చర్చలు జరుపుతోంది.ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. ఇమ్రాన్ బలపరిచిన అభ్యర్థులు 99 సీట్లలో విజయం సాధించారు.

పీఎంఎల్-ఎన్ 71,పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 53,ఇతర చిన్న పార్టీలు 27 స్థానాలను దక్కించుకున్నాయి. ఇంకా 15సీట్లలో ఫలితం వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఓటింగ్ ముగిసి 40 గంటలు గడుస్తున్నా ఇంత వరకు ఎన్నికల ఫలితాలపై స్పష్టమైన ప్రకటన రాలేదు. దీనిపై అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.



## అన్నిస్థానాల్లోను ఆమ్ ఆద్మీ అభ్యర్థులే పోటీ

### పంజాబ్‌లో స్పష్టం చేసిన సిఎం అరవింద్ కేజ్రీవాల్



**ఖన్నా, ఫిబ్రవరి 10:** పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లోను ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులే పోటీచేస్తారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టంచేసారు. ఛండీఘర్‌లో ఉన్న ఒక పార్లమెంటరీ స్థానంలో కూడా ఆప్ అభ్యర్థి పోటీలో ఉంటారని స్పష్టంచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇంటికే రేషన్ కార్యక్రమంలో పాలొనగన్న ఆప్ జాతీయ కార్యదర్శి కేజ్రీవాల్‌మాట్లాడుతూ రెండేళ్ల క్రితమే మీరు మమ్మల్ని ఆశీర్వదించారని, 117 స్థానాలకు 92 స్థానాలల్లో ఆప్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు. మళ్లీ ఈరోజు కూడా లోక్‌సభ ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే ప్రజల అభీష్టాలకు అనుగుణంగా మా అభనయర్థులు నడుచుకుంటారని స్పష్టంచేసారు. పదినుంచి 15 రోజుల్లో ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తుందని, మొత్తం 14 స్థానాల్లోను పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్‌లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఎంతో అభివృద్ధిచేసిందని గుర్తుచేసారు. గడచిన 75 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక మంచిపని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అకాలిదళ్‌కూడా అనేక ఏళ్లుపాలించిందని, వారు కూడా చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలని ప్రశ్నించారు. అందుకోసమే ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారని, మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లోకూడా ఆప్‌ను ఆశీర్వదించాలని మరిన్ని ప్రజోపయోగ పనులుచేపట్టే వీలుంటుందని చెప్పారు.

## సల్మాన్‌కుర్షీద్ సతీమణికి ఇడి నోటీసులు!

**లక్నో, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ కుర్షీద్ భార్య లూయిస్ కుర్షీద్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేసారు. ఆమెస్థాపించిన ట్రస్టు ద్వారా ఇచ్చిన కృత్రిమ అవయవాల పంపిణీకింద ఇచ్చిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఆమెపై వచ్చాయి. ఇందుకోసం ఆమె ఈనెల 15వ తేదీ లక్నోలోని ఇడి కార్యాలయానికివచ్చి వాంగ్మూలం ఇవ్వాలని ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. అవినీతి నిరోధకచట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద కేసులు నమోదుచేసారు. ఇందుకు సంబంధించి తమ వివరణ ఇవ్వాలని ఇడి నోటీసులు జారీచేసింది. రెండురోజుల క్రితమే ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఉన్న ఎంపి ఎమ్మెల్యే కోర్టు లూయిస్ కుర్షీద్‌పై అరెస్టు వారంట్ జారీచేసింది. ఆమెతోపాటు మరో నిందితుడికి కూడా సమన్లు జారీచేసారు. అంతేకాకుండా ఈనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. యుపిఎ హయాంలో సల్మాన్ కుర్షీద్ కేంద్రమంత్రిగా పనిచేసారు. ఇడి కొత్త కేసును 2017లో రాష్ట్ర పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదుచేసారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అచింత్య ద్వివేది మాట్లాడుతూ 2009-10 సంవత్సరంలో వికలాంగులకు డా.జకీర్ హుస్సేన్ ఛారిటబుల్ ట్రస్టు కృత్రిమ అవయవాలు ఇతర ఉపకరణాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసింది.

భోజిపుర ప్రాంతంలో ఈట్రస్టు లూయిస్ కుర్షీద్ ఛైర్మన్‌గా నిర్వహిస్తున్నారు. ట్రస్టుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. నకలీ ముద్రలు, సంతకాలను ఉపయోగించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు నమోదయ్యాయి.

## కలుషిత ఆహారంతిని ఇద్దరుకార్మికులు మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్‌ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లో ఎస్‌విసి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 35 మంది కార్మికులు అస్వస్తతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 33 మందికి అస్వస్థత కాగా పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో ఇద్దరు కార్మికులు చంద్రశేఖర్ భారీహా (60) సంవత్సరాలు, లలితా మాజీ (26)లు మృతి చెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతుండగా వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో చంద్రకాంతి, పింగల్ ముండా, పోర్తంబిరియా, చెంచోరా ఉన్నారు. సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం చనిపోయిన మృతురాలు చంద్రశేఖర బారీహా మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఇటుక బట్టి యాజమానులు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ రాఘవాపూర్‌లోని కార్మికులు నివసిస్తున్న ఇటుకబట్టి స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి ఎప్పుడెప్పుడు ఏ ఆహార పదార్థాలు తిన్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అమీర్‌పేట్ దారిదోపిడీపై వీడిన మిస్టరీ

### ఆరుగురు నిందితుల అరెస్టు...చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగరంలోని అమీర్‌పేట్‌లో ఈ నెల నాలుగవ తేదీ రాత్రి జరిగిన దారిదోపిడీ కేసుపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడిన ఆ రుగురు నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు నిందితుల వద్దనుంచి చోరీసొత్తును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పంజాగుట్ట ఎపిపి మోహ న్ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. సంజీవరెడ్డి నగర్‌లో ఓ హాస్టల్‌లో చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటున్న నేపాల్‌కు చెందిన రాజ్గీర్‌కుమార్, బీహార్‌కు చెందిన దీపక్, శ్రీబచ్చన్‌లు ఈనెల నాలుగవ తేదీన రాత్రి 11 గంటల సమయంలో పది వేల రూపాయలను తమ మిత్రుడికి ఇచ్చేందుకు వెళుతుండగా కారులో వచ్చిన ఆ రుగురు నిందితులు వారిపై దాడిచేసి గాయపరిచి నగదుతో పాటు సెల్ ఫోన్లను దోచుకుని పారిపోయారు. దీనిపై బాధితుల ఫిర్యాదుమేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణచేబట్టారు. పోలీసుల విచారణలో పంజాగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జుబేర్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అ బ్దుల్ నదీం, షేక్ నవాజ్‌లు నిందితులుగా తేలింది. నిందితులు ఒక పథకంప్రకారం తప్పతాగి కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురిపై దాడికి పాల్పడి వారి వద్ద నుంచి పది వేల రూపాయల నగదును, సెల్‌పోన్లను దోచుకునిఉడాయించారు. పదివేలరూపాయల నగదులో తలాకొంత తీసుకున్నారు. నిందితులపై దారిదోపిడీ కేసు కింద కేసు నమోదు చేసి వారి వద్దనుంచి ఏడు వేల రూపాయల నగదుతో పాటు బాధితుల సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

## జీవిత ఖైదు శిక్షకు జీవితాంతం జైలేనా?

### సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జీవిత ఖైదు శిక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే జీవిత ఖైదు లేదా యావజ్జీవ కారాగార శిక్ష అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా చనిపోయే వరకు జైలులోనే ఉండాలా లేదా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్పిసి సెక్షన్ 432 కింద ఆ శిక్షను రద్దు చేయడంగానీ, ఆ శిక్షపై రెమిషన్ ఇవ్వవచ్చా అనే విషయంపై స్పష్టతకోరుతూ జీవిత ఖైదు శిక్షపడిన చంద్రకాంత్‌ఝా అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే దీనిపై స్పందన తెలియజేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. 2006,2007లలో తీహార్ జైలు బయట ముగ్గురిని హత్య చేసిన కేసులో చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి దోషిగా తేలడంతో అతనికి కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. ఈ క్రమంలోనే జీవితఖైదు గురించి సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రకాంత్ ఝా ఈ యావజ్జీవ కారాగార శిక్ష గురించి ప్రశ్నించారు. ఈ జీవితఖైదు అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా లేక సిఆర్‌పిసి సెక్షన్ 432ని ఉపయోగించుకుని ఆ శిక్షను తగ్గించడం లేదా రెమిషన్ మంజూరు చేయడం చేయవచ్చా అనే విషయాన్ని స్పష్టం చేయాలంటూ సుప్రీంకోర్టులో చంద్రకాంత్ ఝా పిటిషన్ దాఖలు చేశారు. చంద్రకాంత్ ఝా పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లాయర్ రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ఐపిసి సెక్షన్లు 302,201 కింద తనకు శిక్ష విధించినట్లు చంద్రకాంత్ ఝా తెలిపారు. మూడు హత్యలకు సంబంధించిన కేసుల్లో తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఐపిసిలోని సెక్షన్ 302, 2 శిక్షలను స్పష్టంగా పేర్కొందని, ఒకటి మరణశిక్ష, రెండోది యాజవజ్జీవ కారాగార శిక్ష అని చంద్రకాంత్ ఝా తెలిపారు. ఈ 2 మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదన్నారు. ఈ క్రమంలోనే యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పేర్కొంటే అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు రెమిషన్ కింద అందించే శిక్ష తగ్గింపు అవకాశాలను వారికి దక్కకుండా చేయడమేనని పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

## కళ్లికోట రాణి సుగుణకుమారిదేవ్ కన్నుమూత

### పదిపర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన రాజకుటుంబీకురాలు



**చెన్నై, ఫిబ్రవరి 10:** ఒడిశా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వి.సుగుణ కుమారి దేవ్ శనివారం తుదిశ్వాస విడిచారు. 1936 సంవత్సరంలో జన్మించిన సుగుణ కుమారి ఒడిశా బిజెడి రాజకీయాల్లోకీలకంగా వ్యవహరించారు. కబిసూర్యనగర్ నియోజక వర్గంనుంచే అమె ఆత్యధిక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. కళ్లికోట రాజవంశానికి చెందిన సుగుణకుమారి రాజా రామచంద్ర మర్దాజా దేవ్ కోడలుగా వచ్చారు. 15వ ఒడిశా అసెంబ్లీలో ఆమె ప్రొటెమ్ స్పీకర్‌గా కూడా పనిచేసారు. 87ఏళ్ల వయసులో ఆమె వృద్ధాప్యసమస్యలతోనే అస్వస్థతకు లోనయినట్లు చెపుతున్నారు. మొట్ట మొదటిసారిగా ఒడిశా అసెంబ్లీకి 1963లో ఎన్నికయిన ఆమె అప్పటినుంచి నిరంతరం ఎన్నికవుతూనే వచ్చారు. గంజామ్ రాజకీయాల్లో రాజకుటుంబాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అర్థశతాబ్దానికిపైగా ఆమె బిజెడి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. గంజామ్, గజపతినగరం జిల్లాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యత ఉన్నందున ముగ్గురు రాజకుంబీకులమధ్యనే పోటీ నడిచింది. కళ్లికోట, కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుగుణకుమారిదేవ్ పరపతి పలుకుబడి ప్రతిష్ట ఎంతోకీలకంగా పనిచేసాయి. అందువల్లనే ఎనిమిది సార్లు కళ్లికోటనుంచి రెండుపర్యాయాలు కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి పోటీచేసి గెలిచారు. ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమె చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం కన్నుమూసారు.

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మరో ఇద్దరు సీనియర్ మంత్రులు చెన్నైకు బయలుదేరి వెళ్లారు. ఆమె ఆరోగ్యంపై ఆసుపత్రి వర్గాలను వాకబుచేసారు. మంత్రిగా ఆఫర్ వచ్చినప్పటికీ ఆమె నిరాకరించారు. పార్టీరహితంగా ఆమెకు ప్రజానీకంలో ఎంతో గౌరవం ఉంది. కళ్లికోట రాణిగా ఆమెను పేర్కొంటుంటారు. అసెంబ్లీలోని స్పీకర్ ఆసనాన్ని ఈ రాజకుటుంబమే బహూకరించిందని చెపుతారు. సుగుణ కుమారి మద్రాస్ వర్సిటీనుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. స్టాంపుల సేకరణ, ఇంటీరియర్ డెకొరేషన్, డ్రైవింగ్, పుస్తకపఠనం, రచనా వ్యాసంగం అంటే ఎక్కువ మక్కువ చూపుతారు. టెన్నిస్, సైక్లింగ్, టేబుల్‌టెన్నిస్ క్రికెట్‌పట్ల ఎక్కువ ఆసక్తిచూపించేవారు. ఆమె మృతిపట్ల పార్టీరహితంగా ప్రముఖులు ఘననివాళి అర్పించారు.

## 'ఆయన్ను అవమానిస్తే సహించను': ఖర్గేపై ధన్‌ఖడ్ ఫైర్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10:** ఆర్‌ఎల్‌డీ అధినేత జయంత్ చౌదరి మాట్లాడడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేయడం రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగ్రహానికి కారణమైంది. అసలేం జరిగిదంటే.. భారత మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్‌కి కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించిన విషయం తెలిసిందే. తన తాను పురస్కారంతో గౌరవించిన కేంద్రానికి ఆయన మనవడు జయంత్ చౌధరి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నేటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతుండగా మధ్యలో మల్లికార్జున ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్నతో నాయకులను సత్కరించడంపై ప్రస్తుతం చర్చ జరగడం లేదు. సభలో సభ్యుడు ఒక అంశంపై మాట్లాడులనుకుంటే. దినికి ముందు మీరు ఏ నియమం ప్రకారం మాట్లాడుకుంటున్నారు అని అడుగుతారు. ఇప్పుడు జయంత్ ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నారు. అలాంటి అనుమతి మాకు ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాము,రూల్స్ అనేవి న్యాయబద్ధంగా ఉండాలి. మీకు నచ్చినట్లు అమలు చేయడం కాదు. ఆయన వ్యాఖ్యలపై జగదీప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు.

'మీరు చరణ్‌సింగ్‌ను అవమానించారు. ఆయన వారసత్వాన్ని కూడా అవహేళనచేశారు. ఆయన్ను అవమానిస్తే నేనుసహించను. సభలో ఇలాంటి భాషను వినియోగించడం ఆమోదయోగ్యం కాదు. చరణ్‌సింగ్ కోసం మీ వద్ద కాస్తసమయంకూడాలేదా. మీ ప్రవర్తనతో సభలో ఇటువంటి గందరగోళ వాతావరణం సృష్టించి దేశంలోని ప్రతి రైతును బాధపెడుతున్నారు. ఈ చర్యతో మనమంతా సిగ్గుతో తలదించుకోవాల న్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్ సహా శాస్త్రవేత్త ఎమ్ఎస్ స్వామినాథ్‌లను 'భారత రత్న' వరించడం గర్వించదగ్గ విషయమంటూ ముగ్గురికీ సెల్యూట్ చేశారు.

## బాండ్ల రూపంలోనే బిజెపికి రూ.1300 కోట్లు

### మొత్తం విరాళాలరూపంలో 2120 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల బాండ్లరూపంలో 1300 కోట్లరూపాయలు సమకూరాయి. 2022-23 సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలకంటే ఎక్కువ నిధులు సమకూరాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నిధులకంటే ఏడురెట్లు ఎక్కువ వచ్చినట్లు తేలింది. బిజెపికి మొత్తం విరాళాల రూపంలో 2022-23 సంవత్సరంలో 2120 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ మొత్తంలో 61 శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే అందినట్లు తేలింది. పార్టీ వార్షిక ఆడిట్ నివేదికను ఎన్నికల సంఘానికి నివేదించింది. అంతకుముందు ఏడాది పార్టీకి 1775 కోట్లరూపాయలు విరాళంగా వచ్చాయి. పార్టీ మొత్తం ఆదాయవనరులు 2022-23లో 2360.8 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 1917 కోట్లతోపోలిస్తే రెట్టింపు మొత్తం అందినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగాచూస్తే ఎన్నికల బాండ్లరూపంలో 171కోట్ల రూపాయలు సాధించింది. అంతకు ముందు ఏడాది వచ్చిన 236 కోట్లకంటే తక్కువ మొత్తం వచ్చింది. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా గుర్తింపు పొందిన జాతీయ పార్టీలే. ఇక సమాజ్‌వాదిపార్టీ 3.2కోట్లు ఎన్నికలబాండ్లరూపంలో సాధించింది. గత ఏడాది అయితే ఎలాంటి విరాళాలు రాలేదు. ఇక రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ టిడిపికి 34 కోట్లరూపాయలు ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. అంతకుముందు ఏడాదికంటే పదిరెట్లు ఎక్కువ నిధులు వచ్చినట్లు తేలింది. ఇక బిజెపికి వడ్డీరూపంలోనే 237 కోట్లరూపాయలు అందాయి. ఎన్నికలు, సాధారణ ప్రచారాలకు బిజెపి 78.2 కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ మొత్తంలో విమానాలు, హెలికాప్టర్లకు చేసిన చెల్లింపులే ఎక్కువ ఉన్నాయి. అంతకుముందు ఏడాది 117.4 కోట్లు చెల్లిస్తే 20న22-23లో మాత్రం మరింత ఖర్చును తగ్గించింది. అభ్యర్థులకు 76.5 కోట్లరూపాయలు ఆర్థికసాయం అందించింది.

### 'ఆర్యన్‌ఖాన్ కేసు'లో లంచం ఆరోపణలు

### సమీర్‌వాంఖడేపై ఇడి కేసు

**ముంబయి, ఫిబ్రవరి 10:** బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్ కుమారుడు అర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు లంచం అడిగారంటూ ఎన్‌సిబి మాజీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఆ వివరాల ఆధారంగా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసింది. వాంఖడేపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. అంతేగాక, పలువురు ఎన్‌సిబి మాజీ అధికారులకు సమన్లు జారీ చేసినట్లు తెలిపాయి. వాంఖడే ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 2021 అక్టోబరులో డ్రగ్స్ పార్టీకి సంబంధించిన కేసులో ఆర్యన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అది అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ కేసులో ఆర్యన్ ఖాన్‌కు ఎన్‌సిబి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఆ తర్వాత వాంఖడేపై పలు ఆరోపణలు రావడంతో జోనల్ డైరెక్టర్ పదవి నుంచి బదిలీచేసి, విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు వాంఖడేతో పాటు మరో నలుగురు షారుక్ నుంచి రూ.25 కోట్లు లంచం డిమాండ్ చేశారని సాక్షిగా ఉన్న వ్యక్తులు బయటపెట్టారు. దీంతో అంతర్గత దర్యాప్తుచేపట్టిన ఎన్‌సిబి ఆ వివరాలను సిబిఐకి అందించింది. అనంతరం వాంఖడేపై కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అతడికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని దర్యాప్తులో తేలింది.




### కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఇడి దాడులు

**బెంగళూరు, ఫిబ్రవరి 10:** మనీలాండరింగ్ కేసులో భాగంగా బళ్లారి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డితో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. కర్ణాటకలోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో శనివారం ఇడి ఈ దాడులు జరిపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యేపై కర్ణాటక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భరత్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు కర్ణాటక, తెలంగాణలోని ఆయన సన్నిహితుల ఇళ్లల్లోను సోదాలు జరుగుతున్నాయన్నారు. బళ్లారి, బెంగళూరులోని ఆయన నివాసాల్లో దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. భూ ఒప్పందాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం ఇడి వద్దఉన్నాయి. ఆయనతో సంబంధమున్న పలు మైనింగ్, క్వారీ సంస్థలపైనా ఏజెన్సీ విచారణ జరుపుతోంది. గతంలో ఆయన తన పుట్టినరోజు సందర్భంగా బళ్లారి నగరమంతా కుక్కర్‌లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

### నికిల్‌వాగ్లేపై దాడికేసులో పుణే పోలీసుల ఎఫ్ఐఆర్

**పుణే, ఫిబ్రవరి 10:** జర్నలిస్టు నిఖిల్ వాగ్లే కారుపై దాడికేసులో పోలీసులు బిజెపి కార్యకర్తలపై కేసునమోదుచేసారు. నిషేధపుటు త్తర్వులు ఉల్లంఘించారని కేసులోపేర్కొన్నారు. ప్రధాని మోడీ, ఎల్‌కె అద్వానిలపై నిఖిల్ వాగ్లే చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ బిజెపి కార్యకర్తలు ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. అద్వానికి భారతరత్న పురస్కారం నేపథ్యంలో వాగ్లే చేసిన వ్యాఖ్యలపై కార్యకర్తలు రెచ్చిపోయారు. కారుపై ఇంకును జల్లారు. కారులో వాగ్లేతోపాటు అసీమ్ సరోద్, విశ్వంభర్ చౌదరి ఉన్నారని, పోలీస్ రక్షణతో నిర్భయ్‌భానో కార్యక్రమానికి హాజరవుతుండగా బిజెపికార్యకర్తలు అడ్డుకుని దౌర్జన్యంచేసినట్లు పోలీసులు ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. పార్వతి పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగినందున ఐపిసి 147, 336 సెక్షన్లకింద కేసులునమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

# ఫలించిన కొవ్వలి కృషి

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## జాబ్ మేళాలో 2000 మందికి ఉద్యోగాలు- ఇంటర్వ్యూకు హాజరైన పదివేల మంది




ప్రభాతవార్త : నరసాపురం : కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కొవ్వలి ఫౌండేషన్ ద్వారా నరసాపురం తెలగా కాపు కళ్యాణమండపం లో జరిగిన మెగా జాబ్ మేళా లో రాష్ట్రం నలుమూలల నుండి విశేషంగా 10 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. అందులో అర్హత గల సుమారు 2 వేల మంది నిరుద్యోగులకు వివిధ బహుళజాతి కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ముందుగా కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మెగా జాబ్ మేళా ను డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, పొత్తూరి రామాంజనేయరాజు, కోటిపల్లి వెంకటేశ్వరరావు లు ప్రారంభించి నిరుద్యోగ యువతకు వివిధ బహుళజాతి కంపెనీల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు సేవలను అభినందించారు.





## వైభవంగా చంద్ర ప్రభ వాహనోత్సవం
### ప్రారంభమైన ఆగిరిపల్లి తిరునాళ్ళు.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త. : శ్రీ శోభనాచల వ్యాఘ్రం లక్ష్మీనరసింహస్వామి వారి రథసప్తమి కల్యాణోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఉదయం ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి వార్లకు నవ కలిస పంచామృత స్నపన అష్టోత్తర శత రజిత తులసార్చన అమ్మవార్లకు రజత పుష్పార్చన లక్ష్మీనృసింహ మూలమంత్ర సహిత సుదర్శన హెూమము నిర్వహించారు సాయంత్రం స్వామివారు చంద్రప్రభ వాహనంపై స్థానిక పెద్దకోటాయమునకు వేంచేసి పెళ్లి కుమారుని ఉత్సవము అలంకారము వైభవంగా నిర్వహించారు. అనంతరం నిత్య కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకటా ప్రతాప అప్పారావు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైస్సార్ ఆసరా చెక్కు అందచేసిన మంత్రి కారుమూరి



అత్తిలి – ఫిబ్రవరి 10( ప్రభాత వార్త ):వైయస్ ఆర్ ఆసరా నాలుగో విడత సంబరాల్లో భాగంగా తణుకు జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఐదు కోట్ల యాభై ఏడు లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విడుదల చేశారు. దీని ద్వారా 7821 మంది డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు లబ్ది చేకూరుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ , నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గూడూరి ఉమాబాల ,పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య రాష్ట్ర యంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పేంద్ర వీరన్నవైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గాంధీ కన్న కలలు నిజం చేసిన సీఎం జగన్
### మంత్రి కారుమూరి



అత్తిలి – ఫిబ్రవరి 10( ప్రభాత వార్త ): గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమన్న గాంధీజీ కన్న కలలను సచివాలయాలు ఏర్పాటు చేయటం ద్వారా ముఖ్యమంత్రి జగన్ నిజం చేసారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ముద్దాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి నాగేశ్వరరావు ప్రారంభించారు. గ్రామం లో 5 కోట్లతో రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఇంత వరకు 30 కోట్ల మేర అభివృద్ధి పనులు గ్రామం లో చేయగా టీడీపీ ప్రభుత్వం కేవలం కోటి 80 లక్షల అభివృద్ధి పనులు చేసిందని విమర్శించారు. ముద్దాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి కారుమూరి ప్రారంభించారు. ముద్దాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్నిమంత్రి కారుమూరి ప్రారంభించారు.ముద్దాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన "హెల్త్ సెంటర్ ను, ముద్దాపురం గ్రామంలో నాడు–నేడు పనులతో చేపట్టిన పాఠశాల భవనమునుమంత్రి కారుమూరి ప్రారంభించారు. ముద్దాపురం గ్రామంలో సుమారు 5 కోట్లతో దువ్వ నుండి ఆరుళ్ళ వెళ్ళు రహదారి కి మంత్రి కారుమూరి శంకుస్థాపన చేశారు. తణుకు ఎంపిపి రుద్రు ధనరాజు , మండల వైసీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు , ఎంపిడిఓ డి . శ్రీలలిత తదితరులు పాల్గొన్నారు.



## మురుగు కాల్వల ఆధునికరణకు ప్రభుత్వ కృషి :తిరుపాల్ రెడ్డి



భీమవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : జిల్లాలో మురుగు కాలువల ఆధునీకరణ పనులకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఎల్ ఆర్ తిరుపాల్రెడ్డి చెప్పారు. జిల్లాలో తన అధికారిక పర్యటనలో భాగంగా శనివారం సాయంత్రం భీమవరం ప్రాంతంలో పర్యటించారు. కాళ్ల మండలం మండలంలోని బొండాడ మురుక్కాలవ పనులను పరిశీలించారు. మగదిండి డ్రైన్ పనులను కూడా చూశారు.. రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి అధ్యక్షుడు పాతపాటి మురళీ రామరాజు వీటిని తిరుమల రెడ్డికి వివరించారు. ఆధునికరణ పనులు చాలా బాగున్నాయి అని అభినందిస్తూ , వీటి అభివృద్ధికి కృషి చేసిన కలెక్టర్ ప్రశాంతి ,మంత్రి కార్మూరు నాగేశ్వరరావు, పివిఎల్ నరసింహారాజు లను అభినందించారు. ఈ పనులను బాధ్యతగా చేపట్టినందుకు మురళీ రామరాజును కూడా ఆయన అభినందించారు.. ఈ సందర్భంగా పలువులు రైతులు మురుగు కాలువల ఆధునికరణ కోసం ఆయనకు వినతిపత్రం అందజేశారు.. ఆయన వెంట కమలాకర్ శర్మ, తమ్మినిడి నాగేశ్వరరావు రైతు నాయకులు ఉన్నారు.

## సమర్ధుడైన ప్రధాని మోడీ
### తపన చౌదరితో అభివృద్ధి సాధ్యం -సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్

మండవల్లి... (ప్రభాతవార్త) : కేంద్రంలో 3వ సారి నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని,బిజెపి నేత గారపాటి చౌదరిని ఏలూరు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నుకుంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మండవల్లి మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు ప్రచారం చేశారు.మండలంలో చింతపాడు, లోకమూడి, భైరవపట్నం, పెరికేగుడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన జబర్దస్త్ బృందం మోడీ నేతృత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది. మొదట చింతపాడు గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు ద్వారా స్థానికులను అలరించారు. సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలను ఉర్రూతలూగించారు. చదువు విలువ తెలిసిన ఒక రైతు బిడ్డగా తపన ఫౌండేషన్ ద్వారా 2008 నుండి పేద విద్యార్థుల చదువుకు స్కాలర్షిప్ లను అందించడం, నీటి ఎద్దడి ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను అందించడం, మహిళలు తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడే విధంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో చేస్తున్న గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేసి చూపెడతారని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ గురించి, తపన చౌదరి గురించి పలు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులను అందజేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, మండల అధ్యక్షులు ఎస్.ఏసుబాబు, సైదా ఆనంద్ బాబు, ఘంటసాల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.






## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై శనివారం అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న దృష్ట్యా, ఎన్నికల నిర్వహణకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు నియమించే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, రవాణా సౌకర్యాలు, తదితరాలు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణపై తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి వివిధ అంశాలలో ప్రాథమిక శిక్షణను అందించడం జరిగిందని, ఈ నెలాఖరులోగా పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తామన్నారు. జిల్లాలోని 1191 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఐటిడిఏ పరిధిలోని మారుమూల గ్రామాలైన వేలేరుపాడు, గెడ్డపల్లి వంటి గ్రామాలకు వాహనాల ద్వారా పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు అన్నింటిలోనూ విద్యుత్, టాయిలెట్లు, మంచినీటి సదుపాయం వంటి కనీస ప్రాథమిక వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికలలో నియమావళి ఉల్లంఘన అంశాలను పరిశీలించేందుకు 502 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, అవసరమైతే మరింతమందిని నియమిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణలో భద్రతా ఏర్పాట్లకు 9874 మంది పోలీసు సిబ్బంది అవసరం అవుతారని, ఇందుకు జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్య తేజ, డిఆర్ఓ పుష్పమణి, ఆర్డీఓలు ఎన్ఎస్.కె.ఖాజావలి, అద్దయ్య, భవాని శంకరి ప్రభృతులు పాల్గొన్నారు.

## రూ 50 లక్షల తో కంసాలిబేతపూడి లో అభివృద్ధి పనులు



నరసాపురం రూరల్... ప్రభాతవార్త :కె .బేతపూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మండలంలోని కంసాల బేతపూడి గ్రామంలో శనివారం రూ:20.80 లక్షలు నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, రూ:14, లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం,రూ:13, లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సమైక్య భవనమును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం గ్రామ మహిళసమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీరు రోడ్లు తోపాటు అన్ని మౌలిక సదుపాయాలు ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు. మహిళలును ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం అందించే రుణ సదుపాయంలును మహిళలకే ప్రాధాన్య ఇస్తుందని ఆయన అన్నారు. ప్రతి నెల సమైక్య మీటింగులు జరుపుకుని సమస్యలు ఏమన్నా ఉంటే సరి చేసుకోవాలని ఆయన సూచించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి 2 వేల 5,వందల జనాభా కు ఒక వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ను నిర్మాణం చేయడం జరిగిందని ఆయన అన్నారు. వైద్యరంగంలో సరికొత్త విప్లవమును తీసుకొచ్చామని అన్నారు. గ్రామీణ ప్రజలకు వారి సొంత ఊర్లలోనే ప్రాథమిక వైద్య చికిత్సలను వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన అన్నారు. ఈ విలేజ్ క్లినిక్ లో 24 గంటలు ఏ ఎన్ ఎం లు అందుబాటులో ఉంటారని చెప్పారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా పిల్లలకు గర్భవతులకు మంచి పౌష్టికాహారమును ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు పిల్లలు ఆరోగ్య పోషకారము అందించుటలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అనంతరం వైయస్సార్ శాశ్వత భుహక్కు భూ రక్ష పథకం ధ్రువపత్రాలను359 మందికి ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ జెడ్ పి టి సి బొక్క రాధాకృష్ణ ఎంపీపీ మైలా బత్తుల సోనీ వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు ,గ్రామ సర్పంచ్ బెల్లపు శ్రీ రోజా రాణి, ఎంపీటీసీ ఇంజేటి రత్నకుమారి, దొంగ మురళీకృష్ణ ,మైలా బత్తుల శ్రీను, చిన్నమిల్లి చందు, ఏ ఈ వైవిఆర్ నాగేశ్వరరావు,ఉపసర్పంచ్ జవ్వాది హనుమంత్, పంచాయతీ బోర్డు సభ్యులు గండికోట శ్రీను, ముచ్చర్ల సాంబమూర్తి, కటికల ధనలక్ష్మి, పాతి మంగ తాయారు, బెల్లపు రాజేష్ కె, .శర్వాణి, యూత్ ప్రెసిడెంట్ కొండేటి రవి, గ్రామ సమాఖ్య ప్రెసిడెంట్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ కి రాజ్యసభ టిక్కెట్ పట్ల హర్షం

అత్తిలి – ఫిబ్రవరి 10( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి బలహీన వర్గాలు ఆర్థిక, రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా ఆయా వర్గాలకు రాజకీయంగా ఉన్నత పదవులు అందిస్తున్నారని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు అన్నారు.అత్తిలి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెంకట్రావు మాట్లాడుతూ ఆర్థిక స్థితిమంతులకు సైతం అరుదుగా దొరికే భారత దేశ అత్యున్నతమైన రాజ్యసభ స్థానాన్ని ఒక సామాన్య దళిత నేత పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావుకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.విజయవాడ నగరంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డా,,బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యావత్తు దళిత జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఏనాడూ బలహీన వర్గాల అభ్యున్నతి ఆలోచన చేయలేదని, కేవలం వారిని ఓటు బ్యాంకుగా వాడుకుని, ఎన్నికల అయిపోయిన తర్వాత వారిని అవహేళన చేసేవారని గుర్తుచేశారు. దళిత వర్గానికి చెందిన టిడిపి నేత వర్ల రామయ్యను రాజ్యసభ పేరుతో అనేక సార్లు చంద్రబాబు మోసం చేసిన సంఘటనలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీలో ఉన్న దళిత నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, చంద్రబాబు మాయమాటలకు మోసపోయి మరోసారి బలిపశువులు కావద్దని హితవు పలికారు.రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి వల్ల కాదనే సంగతి చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడడం చూస్తుంటే సుస్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు మోసపూరిత తెలివితేటలు దేశంలో ఉన్న ప్రతి రాజకీయ నేతకు తెలుసునని,అందుకే చంద్రబాబును నమ్మలేక ఢిల్లీలో కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

# శంఖారావం విజయవంతం అవుతుంది : ఆరిమిల్లి

అత్తిలి – ఫిబ్రవరి 10( ప్రభాత వార్త ):జగన్ మోహన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాధమే శంఖారావం అని తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా 227 రోజులు పాటు 3132 కిలో మీటర్లు అనేక నియోజకవర్గాల్లో యువగళం పాదయాత్ర జరిపి జగన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు గురైన బాధితులందరికీ భరోసా కల్పించి నవ శకానికి నాంది పలికారని చెప్పారు. శంఖారావం" కార్యక్రమం ద్వారా జగన్మోహన్ రెడ్డి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలకు ఒక భరోసా కల్పించే విధంగా పర్యటిస్తారన్నారు . రాష్ట్రంలో 120 నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అన్నివేళలా కార్యకర్తలకు కొండంత అండగా ఉంటుందని ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు ప్రజలకు వివరిస్తారని తెలిపారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ఈ శంఖారావం కార్యక్రమం ద్వారా లోకేష్ ప్రజలకు వివరిస్తారన్నారు . ఇండియాటుడే సర్వేలో తెలుగుదేశం పార్టీ ఏకపక్షంగా ఏకైక పార్టీగా 45 శాతం అంచనాతో ముందు స్థానంలో ఉందని,జనసేన పార్టీతో కలిసి 52 శాతం ఓట్లు వస్తాయని , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో వచ్చినటువంటి 52 శాతం ఓట్లు 41 శాతానికి పడిపోయిన పరిస్థితి గమనించాలన్నారు . 17 స్థానాల్లో తెలుగుదేశం జనసేన కూటమి గెలిచే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలియజేసిందన్నారు. అద్వాని కి, పీవీ నరసింహారావు కి, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాధన్ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగువాడు పీవీ నరసింహారావు కి భారతరత్న అవార్డు రావడం రాష్ట్ర ప్రజలందరికీ కూడా గర్వకారణం. అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్ , తణుకు మండల అధ్యక్షులు పితాని మోహన్ రావు, అత్తిలి మండలం అధ్యక్షులు ఆదినారాయణ , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి అబ్బుదాసులాజర్,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురాసాహెబ్, తణుకు నియోజకవర్గ రైతు అధ్యక్షులు నల్లా భాస్కరరావు ,తణుకు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చదలవాడ నాని, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, గుమ్మల్ల హనుమంతు,తాతపూడి మారుతీ రావు, కడియాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొన్న ప్రమాదంలో స్కూటరిస్ట్ కు గాయాలు .

అత్తిలి – ఫిబ్రవరి 10( ప్రభాత వార్త ): తణుకు పాత బెల్లం మార్కెట్ వద్ద కారు ప్రమాదంలో స్కూటరిస్ట్ కు తీవ్ర గాయాలు కాగా తణుకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం కోసం తరలించారు. గాయపడ్డ వ్యక్తి కలవల పల్లికి చెందిన మట్ట శ్రీనివాస్ గా గుర్తించారు. అత్తవారి ఇంటి వద్ద నుండి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రమాదానికి గురిచేసిన కారు విజయవాడ నుండి కొత్తపేట వెళ్ళుతోంది. తణుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనంలోకి జనసేన కార్యక్రమం



ప్రభాతవార్త నిడమర్రు : నిడమర్రు మండలం బెనే పల్లి. ఆముదాలపల్లి గ్రామాల ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతుంటే నాయకులలో కనీస స్పందన లేదు జనంలోకి జనసేన కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు నేటికీ 25 ఏళ్ళు గడిచిన కొల్లేరు వాటర్ ప్రాజెక్ట్ స్కీం ద్వారా ఏర్పాటు చేసిన పైప్ లైన్ శిథిలావస్థకు చేరుకొని పైప్ లైన్ చిల్లులు పడటంతో త్రాగునీరు సకాలంలో ఈ ప్రాంత ప్రజలకు అందటం లేదని పేర్కొన్నారు. జనంలోకి జనసేనకార్యక్రమంలో భాగంగా మంగళవారం నిడమర్రు మండలం బైనేపల్లి మరియు ఆముదలపల్లి గ్రామల్లో పత్సమట్ల ధర్మరాజు పర్యటించారు స్థానిక జనసేన నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తు పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను వారికీ వివరించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ సాగు నీరుకు, త్రాగు నీరు కి ఒకే కాలువలో నీరు రావటంతో వీరికీ మంచినీరు లభించక బోర్ల మీద ఆధారపడుతున్నారని తెలిపారుజగన్ రెడ్డికి జనసేన – టీడీపీ కలయికతో వెన్నులో వణుకు పుడుతుందని పైకి మాత్రం మేకపోతు గంబీర్యన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు ధర్మరాజు స్థానికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జనసేన – తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రాగానే వారి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని హామీ ఇచ్చారుసంక్షేమం తో పాటు అభివృద్ధి కూడా చేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు ఉంగుటూరు జనసేన పార్టీ అధ్యక్షులు పంది రాంబాబు ,గ్రామ అధ్యక్షులు తాడి లక్షణరావు ఉంగుటూరు నియోజకవర్గం %×ు –ఔ×చీ+% కో ఆర్డినేటర్ అయితం ప్రసాద్ ,జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి గంగుమోలు చిన రత్తయ్య మీసాల రంగరావు మీసాల శివ కుమార్ లుగాలపు అంజి వంజరాపు లోకేష్ విశాఖ బాలాజీ లుగాలపు సింహాచలం నందిగన శివ మణికంఠ ,గంటేటి హేమంత్ తాడి సాయి ప్రకాష్ తానేటి జోగేశ్వరావు ఇల్లిందల సురేష్ చిన్నం ఆనంద్ , కొండా దుర్గరావు, బ్రహ్మం సూరత్తుల అయ్యప్ప ఇంటి మంగరాజు మద్దాల ఉమ సింగిరెడ్డి సూర్య నారాయణ లంక రాంబాబు మీసాల హరి బాబు , కోటి శ్రీను వెజ్జు బాబు నాయుడు కళ్యాణ్ వర్మ ముదునూరి ప్రసాద్ మర్రిపూడి బంటీ పెద్ద చీరంజీవి గౌతు వెంకన్న పప్పోప్పుల శ్రీను మరియు నియోజకవర్గ జనసేన నాయకులు,గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# తణుకు లో జనసేనలో చేరికలు



అత్తిలి – ఫిబ్రవరి 10( ప్రభాత వార్త ):తణుకు పట్టణంలోని పలువురు యువకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు , సేవా కార్యక్రమాలు నచ్చి జనసేన పార్టీలో చేరారు. వీరికి తణుకు నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, తణుకు టౌన్ యూత్ ప్రెసిడెంట్ గర్రె తులసీరామ్, జనసేన పార్టీ కార్యకర్తలు చివటం శ్రీను, చివటం శివ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకున్న టిటిడి సభ్యులు



కైకలూరు ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటమ్మ అమ్మవారిని శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నెరుసు నాగ సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రథమంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి గోపాలరావు నేరుసు సత్యంకు స్వాగతం పలికి దర్శనం అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఆయనతోపాటు సర్పంచులు భలే సముద్రుడు,జయమంగళ కాసులు.ఆముదాలపల్లి వీరబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




నిడమర్రు ప్రభాతవార్త : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల.సమస్యలు పరిష్కరించాలని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు డిమాండ్ చేశారు శనివారం.నిడమర్రు. ప్రజాసంఘాల. కార్యాలయంలో మధ్యాహ్నము. కార్మికులసమావేశముమైలవరపునాగలక్ష్మి. అధ్యక్షతన. జరిగింది.సమావేశంలోజిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు. మాట్లాడుతూ. మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు కు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా. పాదయాత్రలో. పదివేల వేతనం పెంచుతానని. ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. మడమ తిప్పని మాట తప్పని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని. కనీసవేతనాలు చట్టాలు అమలు చేయాలని.ప్రభుత్వాన్ని.డిమాండ్.చేశారు మెనూ చార్జీలు. తలకు ఐదు రూపాయలు ఇస్తున్నారని. మెనూ తలకుచార్జీలు 20 రూపాయలకు పెంచాలని. ప్రభుత్వమే గ్యాసు ఇవ్వాలని. మండల కమిటీ సభ్యులు. కోరాడ వెంకటరమణ. తూ తుకు నాగమణి గంగాభవాని.దోసనపూడి వరలక్ష్మి. ఆరి మిల్లి చిన్న పద్మ. దొడ్డిపట్ల శ్రీలక్ష్మి. వీరబంది లక్ష్మి.నందిగానపార్వతి. ఇండిగా.మిల్లీముత్యాలు. ప్రభుత్వాన్ని కోరారు

## జగన్ అరాచకాలను తెలియజేయడానికే శంఖారావం



కైకలూరు ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం అని టిడిపి నేతలు తెలిపారు. శనివారం ఆటపాకలోని కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం (మాగంటి నిలయం) నందు మండల పార్టీ అధ్యక్షుడు పెనుమత్స త్రినాధ రాజు అధ్యక్షతన నారా లోకేష్ చేపట్టిన శంఖారావంపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరమల్లు నరసింహారావు, బొమ్మనబోయిన విజయలక్ష్మిలు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇందులో భాగంగా రానున్న 40–50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని,ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని వివరించారు. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పోలవరపు లక్ష్మిరాణి, వీరాబత్తిన సుధా, ఎండి జానీ, పడమట వాసు, కారుణ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనబేరి పాదయాత్రలో జనసేనలో చేరిన కానుకొల్లు గ్రామస్తులు



మండవల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సిపి బి.వి రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనభేరి పాదయాత్రలో పలువురు జనసేనలో చేరారు. శనివారం మండలంలోని కానుకొల్లు గ్రామంలో జనసేన జనబేరి పాదయాత్ర బివి రావు చేస్తుండగా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి గ్రామంలోని పలువురు జనసేనలో చేరగా వారికి కండువా కప్పి బి వి రావు ఆహ్వానించారు. అనంతరం పాదయాత్ర చేస్తూ గ్రామ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలలో మార్పు మొదలైందని, ప్రజాస్వామ్య విలువలు కాపాడడానికి జనసేన పార్టీ ముందు ఉంటుందని పేర్కొన్నారు. కానుకొల్లు గ్రామానికి బస్సు షెల్టర్ లేకపోవడం దారుణమని,నేషనల్ హైవే రోడ్ విస్తరణ పనుల్లో ఇళ్ళు కోల్పోయిన కొందరికి ప్రత్యామ్నాయంగా ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు.మంజూరైన సిసి రోడ్లను కూడా అధికార ప్రతినిధుల జాప్యంతో ఇప్పటి వరకు వేయకపోవడతో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండవల్లి మండల జనసేన నాయకులు తణుకుల రవితేజ, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గూడవల్లి కోటేశ్వరరావు, టిడిపి యూత్ ప్రెసిడెంట్ బి.రాంబాబు, కే నాని, బి .కోటేశ్వరరావు ,కే మాణిక్యాలరావు,నియోజకవర్గ సీనియర్ నాయకులు కోట విప్లవవర ప్రసాద్, కొల్లేరు ప్రజాసమితి అధ్యక్షులు మోరు విజయరామరాజు, కైకలూరు యాదవ సంఘ వ్యవస్థాపక కార్యవర్గసభ్యులు & కైకలూరు నియోజకవర్గ జనసేన మీడియా ఇన్చార్జ్ నాగనబోయిన విజయ్ కుమార్, జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశి రెడ్డి సొంత నిధులతో రోడ్డుకు మోక్షం



చాట్రాయి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : ఎంతో కాలంగా మరమ్మతులకు నోచుకోని చిత్తపూరు కమ్మటూరు నుండి సూరేపల్లి వెళ్లే రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి సొంత నిధులతో మరమ్మతులు చేయించేందుకు ముందుకు రావడంతో శనివారం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా దేశి రెడ్డి మాట్లాడుతూ సూరేపల్లి వెళ్లే రోడ్డు ముళ్ళకంపతో నిండిపోవడంతో పాటు గోతులమయంగా తయారవడంతో గ్రామస్తులు మరమ్మతులు చేయించాలని కోరారని అందువల్ల మనుమతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు సర్పంచి తిరువీధి రమేష్, మాదల సత్యనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో చేసిన మంచి పనులే తనకు శ్రీరామరక్ష

### - మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య - ప్రజా సభకు తరలి రండి



చాట్రాయి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త : గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నూజివీడు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తాను చేసిన మంచి పనులే తనకు శ్రీరామరక్ష అవుతాయనే విశ్వాసంతోనే బరిలోకి దిగానని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య స్పష్టం చేశారు. 2009నుండి 2014 వరకు తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసి పనులు చేశానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ విధంగా పని చేశానో ప్రజలందరికీ తెలుసు అని ఆ నమ్మకంతోనే రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధిస్తానని విశ్వాసం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 11న చాట్రాయిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సభ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన ఆయన ఈ విధంగా స్పందించారు. రాబోయే ఎన్నికల్లో తాను విజయం సాధిస్తే నూజివీడు నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దటంతో పాటు వీటి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తాను స్వతంత్ర అభ్యర్థిని అయినప్పటికీ నియోజకవర్గానికి కేటాయించిన నిధులు పోరాడి తీసుకొచ్చే సత్తా తనకు ఉందని చెప్పారు.ప్రజలు ఆశీర్వదిస్తే తన సొంత నిధులతో కూడా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మూడు మాసాలగా నూజివీడు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటించానని మంచి ఆదరణ లభిస్తోందని అందువల్ల విజయం తధ్యమని చెప్పారు. చాట్రాయి లో నిర్వహించే బహిరంగ సభ ద్వారా నూజివీడు నియోజకవర్గం లో తాను చేయబోయే ప్రణాళికను కూడా స్పష్టం చేస్తానని తెలియజేశారు. నూజివీడు నియోజకవర్గం గత పది సంవత్సరాల క్రితం ఏ విధంగా ఉందో ప్రస్తుతం కూడా అదే విధంగా ఉందని ఎటువంటి అభివృద్ధి కానరావడం లేదని ఆయన చెప్పారు. జగన్ సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు అందే సొమ్ముతో తిరిగి విజయం సాధిస్తానని నమ్మకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉందని ఆ పరిస్థితి గ్రామాల్లో లేదని చెప్పారు. తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలతో కొట్టి మిట్టాడుతోందని ఆ పార్టీకి అభ్యర్థులు ఎవరో తెలియని పరిస్థితిలో ఉన్నారని అందువల్ల ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిస్తారని విశ్వాసం ఉందని ఆయన చెప్పారు. అవినీతి, అహంకారం, ఆధిపత్యం తో ప్రస్తుతం పరిపాలన సాగుతుందని దానికి చరమగీతం పడతానని అవినీతి లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల చందు, గోళ్ళ సురేష్, దారా సుందరం, అత్తునూరి సుబ్బారెడ్డి, కొమ్ము ప్రసాద్, కోట జోజి, ఓబిళ్ళనేని సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లోవచ్చే సీజనల్ నాయకులను నమ్మవద్దు - ఎమ్మెల్యే నిమ్మల





ప్రభాతవార్త... పాలకొల్లు : యలమంచిలి మండలం కంచు స్తంభం పాలెం గ్రామం నుంచి ప్రారంభమయ్యే మన ఎమ్మెల్యే మన రామానాయుడు పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కోరారు. ఆయన శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పార్టీ సమన్వాయకర్తలు, ముఖ్య నాయకుల విస్తృత సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో చాలామంది సీజనల్ నాయకులు వస్తుంటారు వెళుతుంటారని అటువంటి వారిని నమ్మవద్దని తెలిపారు. ఎమ్మెల్యేగా తాను ఏనాడు భావించలేదని ప్రజా సేవకుడిగా ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమవుతూ పని చేశానన్నారు.కోవిడ్ సమయంలో పాజిటివ్ బాధితులకు వైద్య సేవలు వివిధ ఆసుపత్రుల్లో అందేలా చూడడంతో పాటు వారిని స్వయంగా పలకరించి భరోసా ధైర్యం కల్పించడం జరిగిందన్నారు. గోదావరి వరదల్లోనూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పిల్లలు మహిళలకు మంచినీళ్లు కూడా అందని పరిస్థితుల్లో అండగా తోడుగా నిలిచి అధికారుల ద్వారా సక్రమంగా సాయం అందించడంతోపాటు దాతలు, సొంతంగానూ నిత్యావసర సరుకులు, కూరగాయలు వంటివి అందజేయడం కూడాజరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే తనకు అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు కోసమే పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు.జగన్, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా పూరించిన నాదమే శంఖారావమన్నారు. నారా లోకేష్ జరిపిన యువగళం పాదయాత్రలో జగన్ ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు కార్యకర్తలకు శంఖారావం ద్వారా వివరించినట్లు ఎమ్మెల్యే నిమ్మల తెలిపారు. నిరుద్యోగంతో యువత, ధరల పెరుగుదలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చేట్టి బాబు, పాలకోల్లు పట్టణ అధ్యక్షుల మండల అధ్యక్షులు కోడి విజయభాస్కరరావు కార్యదర్శి పాముల రజిని,పోడూరు మండలం అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు , గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు గారు, జనసేన నాయకులుబోణం నరసయ్య, ఎలమంచిలి మండలం అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళజోళ్ళు పంపిణీ



ప్రభాత వార్త నిడమర్రు : ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామంలో పాతూరి శివన్నారాయణ ఉచిత కంటి వైద్యశాల నందు ఎల్వి ప్రసాద్ ఐ టెక్నీషియన్ సింధు మోహిని కంటి సమస్యలు పరిశీలించి వారికి కళ్ళజోళ్ళు పడిన యెడల తక్కువ ఖరీదు కి కళ్ళజోళ్ళు వేయడం జరుగుతుందని ఇచ్చి చత్వారం ఉన్నవారికి తక్కువ రేటుకు కళ్ళజోళ్ళు వేయించి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితముగా చేయించుగల వైద్య పరీక్షలు చేసి కంటికి సంబంధించిన స్కానింగ్ లు చేయుటం జరుగుతుందని పాతూరి వంశీకృష్ణ తెలియజేశారు

## లఘు శ్యామలాదేవిగా దర్శనమిచ్చిన శ్రీ శ్యామలాంబ



కైకలూరు ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్యామలాంబ అమ్మవారు శనివారం లఘు శ్యామలాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నెల 18 వరకు అమ్మవారి శ్యామలా నవరాత్రులు అత్యంత ఘనంగా నిర్వహిస్తారని కావున యావన్మంది భక్తులు ఈ 9 రోజులు అమ్మవారి శ్యామలా నవరాత్రుల కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి తరించవలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వి ఎన్ కే శేఖర్ కోరారు. అమ్మవారి పుష్పాలంకరణ మరియు ప్రసాద వితరణ గ్రామస్తులు సమ్మెట సాంబశివరావు అందజేసి ప్రత్యేక పూజలు చేశారు.

## సూపర్ సిక్స్తో సూపర్ రిజల్ట్ ఖాయమ్ రామరాజు



నరసాపురం.... ప్రభాతవార్త : నర్సాపురం పట్టణం 21వ వార్డు లో బాబు షురిటి భవిష్యతుకు గ్యారింట్రీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు మాట్లాడుతూ రేపటి నుండీ యువగళంతో నారా లోకేష్ నవ్యాంధ్రలో నవశకానికి నాంది పలకనున్నారని దగా పడిన జనం కోసం శంఖారావం పూరించబోతున్నారని ఈ శంఖారావం కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నారని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలపై లోకేష్ అవగాహన కల్పించనున్నారని అన్నారు. బాబు సూపర్ 6 పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పులు రాబోతున్నాయో వివరిస్తారని భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల్లో భాగంగా నిరుద్యోగులు, మహిళలు, రైతులు, బీసీలకు చేయూతనివ్వాలని చంద్రబాబు నిర్ణయించారని అంతేకాకుండా ఈ శంఖారావం ద్వారా ప్రజలకు భరోసా దక్కనుంది. కేడర్కు కొంతంత బలం చేకూరనుందని బాబు సూపర్ 6 పథకాలు ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఇంటికి చేరేలా చేద్దామని టీడీపీ కుటుంబంగా ఈ లక్ష్యంలో మనమూ సహృదయంతో చేతులు కలిపి పార్టీ కి ఎప్పుడు తోడుంధమని నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు గారు అన్నారు ఈ కార్యక్రమ%శీ%లో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు మండలాధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు శంకు భాస్కర్ నాయుడు భోగిరెడ్డి ముత్యం ముస్కుడి రవి మల్లాడి మూర్తి అందే రామకృష్ణ రేవు పద్మారావు షేక్ హుస్సేన్ బర్రె మురళి ఆకుల భుజంగరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పలువురుని పరామర్శించిన ధర్మరాజు

ప్రభాత వార్త నిడమర్రు : భీమడోలు మండలం పలువురను పరామర్శించిన జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గం ఇన్చార్జి పచ్చమట్ల ధర్మరాజు పూళ్ల గ్రామంలో జనసైనికులు నిమ్మల సాయి తండ్రి నిమ్మల నాగేశ్వరరావు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో కాళ్లు ఫ్యాక్చర్ కారణంగా పరామర్శించిన ధర్మరాజు అనంతరం పాతూరు గ్రామా నికి చెందిన షేక్ సైదు సాహెబ్ భార్య పేరమ్మ ఇటీవల మృతి చెందిన కారణంగా పరామర్శించారు. అనంతరం భీమడోలు గ్రామానికి చెందిన మొయ్య రాంబాబు తండ్రి ఇటీవల కాలంలో మృతి చెందిన కారణంగా పరామర్శించారు అనంతరం నిడమర్రు మండలం నిడమర్రు గ్రామానికి చెందిన ఒగ్గోల సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన కారణంగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పచ్చమట్ల ధర్మరాజు ఆయన వెంట వంగా రఘు చేలం శెట్టి రమేష్ మీసాల హరిబాబు కొట్టేసాయి కూచిపూడి సుబ్బారావు

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ గృహనిర్బంధం. హేయమైన చర్య..



ఉండి. ఫిబ్రవరి 10 .ప్రభాతవార్త : ఏఐవైఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొడవర్తి రమేష్ కు పోలీసులు నోటీసు జారీ చేసి ఉండి పోలీస్ స్టేషన్లో నిర్బంధించటం హేయమైన చర్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి కోణాల భీమా రావు విమర్శించారు. డీ ఎస్ సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు చలో విజయవాడ, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్ళనీయకుండా అరెస్టు చేసి నిర్బంధించటం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మీడియాతో మాట్లాడుతూ జగన్ తన ఎన్నికల సందర్భంగా తాను అధికారం చేపట్టిన తర్వాత ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నిరుద్యోగులను నమ్మబలికి అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. తమ సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగ యువత ప్రభుత్వాన్ని నిలదీయడానికి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడించడానికి వెళుతుండగా అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను నియంత్రంచలేరని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి ప్రచారం



పెనుమంట్ర, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: కేంద్రంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని మండల బిజెపి అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడితే "గావ్ చలో అభియాన్ " పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నరేంద్ర మోడి ప్రభుత్వం అందించే పథకాల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల సందర్శన, కేంద్ర పథకాల లబ్దిదారులతో సమావేశం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-కన్వీనర్ కొత్త భాస్కర నాగ భూషణం, గరగ వెంకటేశ్వరరావు, ఆదిమూలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల ఐక్యతే అందరికీ స్ఫూర్తి



పెనుమంట్ర, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: ఉద్యోగులు, కార్మికుల ఐక్య పోరాటాలకు అంగన్వాడీల పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. ఈనెల 10, 11 తేదీల్లో సిద్ధాంతం గ్రామంలో అంగన్వాడీల జిల్లా శిక్షణా తరగతులకు హాజరైన ఆయనమాట్లాడారు. ఈ శిక్షణ తరగతులకు ఎం విజయలక్ష్మి, దివ్య స్వరూప అధ్యక్షులుగా వ్యవహరించారు. రాష్ట్రంలో 42 రోజుల అంగనవాడీ లు నిరవధిక పోరాటం చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక రంగం చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు . రానున్న కాలంలో ఉద్యోగుల కార్మికుల ఐక్యతకు అంగన్వాడిల పోరాటం దిక్సూచిగా ఉంటుందన్నారు. వారి పోరాట పటిమ అసంఘటిత రంగంలో పెద్ద మార్పు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఇతర రంగాల కార్మికులు కూడా ఐక్యమవుతున్నారని అన్నారు. కార్మికలోకానికి సిఐటియు అండదండలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే ఝాన్సీ లక్ష్మి, డి కళ్యాణి, పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కే తులసి, పెనుగొండ మండల లీడర్ పిడి పరమేశ్వరి, సిఐటియు నాయకులు కప్పల రత్నరాజు, కదలి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వద్ద 25వ వార్షికోత్సవ వేడుకలు



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 10 : సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఐ. రాజకుమార్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి యొక్క జీవితాలలో స్థిరపడ్డారని తెలిపారు. ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించాలనిఆయన పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు, డాన్సులతో, పాటలతో, చిత్ర విచిత్ర వేషాధారణలతో, చూపరులను అబురా పరిచారు.ముందుగా విద్యార్థినిలు వందేమాతరం గీతాలాపనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. ఆనందరావు,స్వామి,ప్రముఖులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయంలో కోలాటం నృత్య ప్రదర్శన



కాళ్ల ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ధార్మిక పరిషత్ దేవదాయధర్మాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ స్వామివారి దేవాలయంలో విశేష కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మంతెన రామ రాజు అన్నారు. మండలంలోని కాళ్ళకూరు శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ఎమ్మెల్యే రామరాజు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యనిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. విశేష పూజలు నిర్వహించారు. ధార్మిక పరిషత్ దేవదాయధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోలాట నృత్య ప్రదర్శనను తిలకించారు. నృత్య ప్రదర్శన చేస్తున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ 400 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయంలో ప్రతివారం ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల సేవ నిర్వహించడం గర్వించదగిందన్నారు. ఈ సందర్భంగా జువ్వలపాలెం శ్రీ సీతారామాంజనేయ కోలాట భక్త సమాజంచే కోలాట నృత్య ప్రదర్శన నిర్వహించారు.సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల సేవ కార్యక్రమాలు జరిపారు. కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించారు.


## వాగ్ధానాలు నెరవేర్చి ప్రజలకు అండగా నిలిచాం : ఆళ్ళ నాని

**-ఏలూరులోనే నాలుగేళ్లలో 110.70 కోట్ల లబ్ధి**
**-3,619 ఎస్ హెచ్ జి గ్రూపులకు రూ.27.80 కోట్లు అందచేత**
**-ఏఎస్ ఆర్ స్టేడియంలో నాలుగో విడత ఆసరా సంబరాలు**



ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు డ్వాక్రా రుణమాఫీ చేసి లక్షలాది మహిళల జీవితాల్లో వెలుగులు నింపామని ఆళ్ల నాని పేర్కొన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో శనివారం ఏలూరు నియోజకవర్గ పరిధిలో 3619 స్వయం సహాయక సంఘాలలోని 33 వేల సభ్యులకు 27 కోట్ల 80 లక్షల డ్వాక్రా రుణమాఫీ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చంద్రబాబు మహిళలను మోసం చేశాడని, అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళలను సభలకు తీసుకు వెళ్ళి వారు చెప్పే ఉపన్యాసాలను వినడానికే పరిమితం చేశారని విమర్శించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశారన్నారు. ఒక ఏలూరులోనే 3,619 గ్రూపులలోని 33 వేల మంది సభ్యులకు రూ. 110 కోట్ల 70 లక్షలు రుణ మాఫీ చేసి, మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత వైయస్సార్సీపిదే అన్నారు. ఏలూరు నియోజకవర్గాన్ని ఎప్పటికీ అన్ని విధాలా అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరో 500 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు రానున్న ఎన్నికల్లో ప్రజలను మరోమారు మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి మాయ మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మహిళల సుస్థిరాభివృద్ధి వైఎస్ఆర్సిపితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో జగన్ కు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ మహిళల పేరు మీదే మంజూరు చేస్తున్నారని, ఇచ్చిన ప్రతీ హామీని ముఖ్యమంత్రి నెరవేర్చారన్నారు. ఏలూరు నగరంలోని ప్రతీ డివిజన్లోనూ 3 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. విద్యా, వైద్యానికి ప్రాధాన్యతను ఇస్తూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కింద ప్రజలకు ఉచిత వైద్య సేవలందిస్తున్నారన్నారు. తొలుత సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సమావేశానికి ఏలూరు నగరపాలక కమీషనర్ ఎస్.వెంకటకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, మెప్మా పీడీ ఇమ్మానుయేల్, ఏలూరు నగరపాలక సంస్థలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ళ నానిని గజమాలతో సత్కరించారు. అనంతరం 27 కోట్ల రూపాయల రూపక చెక్కును మహిళలకు ఆళ్ళ నాని అందజేశారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో వివిధ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను నాని ప్రారంభించారు.

## నెల 28 వ తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



పెనుమంట్ర, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 28 వ తేదీన నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ చినబాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41 రోజుల గోవింద మాల ధరించే భక్తులు మొన్న సోమవారం అనగా 05వ తేదీన మాల ధరించారు. 21 రోజులు గోవిందా మాల ధరించే భక్తులు వచ్చే సోమవారం అనగా 12వ తేదీన గోవిందా మాల ధరించే కార్యక్రమం జరుగునని తెలిపారు. కావున మాల ధరించాలనుకునే భక్తులు ఆలయంలో సంప్రదించవలసిందిగా కోరుచున్నామని దేవస్థానం చైర్మన్ చినబాబు తెలిపారు. మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :- 8121912377 సంప్రదించాలని చినబాబు కోరారు.



## నివాళులు



పెనుమంట్ర, ఫిబ్రవరి-10, ప్రభాతవార్త: పెనుమంట్ర గ్రామం వైకాపా నాయకులు గాదిరాజు వెంకట సాయి రామ రాజు మామ కీ.శే రుద్రరాజు సత్యనారాయణ రాజు ఇటీవల స్వర్గస్తులైనారు. శనివారం (పెద్ద కార్యం) సందర్భంగా ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు వారి నివాస గృహానికి విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

## సిపిఐ జిల్లా సమితి సభ్యులు

### - గుబ్బల పెద్దిరాజు ఆకస్మిక మృతి



పోడూరు, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త : మండలంలోని గుమ్మలూరు గ్రామానికి చెందిన సి పి ఐ జిల్లా సమితి సభ్యులు మండల సి పి ఐ మాజీ కార్యదర్శి గుబ్బల పెద్దిరాజు (60 ) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. పెద్దిరాజు మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. సీతారాం ప్రసాద్ జిల్లా సమితి సభ్యులు పి సీ జోషి శనివారం ఉదయం గుమ్మలూరులోని పెద్దిరాజు నివాసానికి వెళ్లి పెద్దిరాజు మృతదేహం పై పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిటీ పార్టీ నిర్మాణానికి ప్రజా సంఘాల నిర్మాణానికి పెద్దిరాజు ఎంతో కృషి చేసారన్నారు. నిజాయితీ, నిబద్దత కలిగిన పెద్దిరాజు అంకితభావంతో పార్టీలో పనిచేసారన్నారు. కొంతకాలం పోడూరు మండల కార్యదర్శిగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా పని చేశారని తెలిపారు. పిసీ జోషి మాట్లాడుతూ మండలంలోని ప్రజా సంఘాల సభ్యులకు ఎవరికీ ఏ ఆపద వచ్చిన ముందుండి పరిష్కరించేవారన్నారు. గుమ్మలూరు గ్రామానికి సంఘ పెద్దగా కొంతకాలం పనిచేసారని అయన తెలిపారు.కమ్యూనిస్టు పెద్దిరాజుగా పేరు పొందిన ఆయన ఎక్కడ పార్టీ బహిరంగ సభలు మీటింగులు జరిగిన ఎర్ర టవలు వేసుకుని హాజరయ్యేవారు.ఆయనకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సానియా రమేష్, పంచాయతీ నాయకులు కుక్కల నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కడలి చంద్రావు, కుడిపూడి నాగరాజు ,కుదుపూడి రత్నరాజు, కడలి సత్యనారాయణ ,వి .పుల్లయ్య, కడలి జయరాజు గ్రామంలో వివిధ పార్టీల కార్యకర్తలు పెద్దిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## డ్రైన్లను పరిశీలించిన ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్



భీమవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, ఉండి నియోజకవర్గాల లో శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ ముఖ్య సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి పర్యటించారు. ఉండి నియోజకవర్గంలోని ఈల%శీ%పూడి, మాలవానితిప్ప గ్రామాలలో మురుగు కాల్వలలో అడ్డుపడిన గుర్రపుడెక్క, కిక్కిస నిర్మూల న పనులను పరిశీలించి పనులుజరిగిన తీరును అభినందించారు.ఈ కార్యక్రమం లో రైతు కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి మురళి రామరాజు, రైతు నాయకులు కె . కమలాకర్ శర్మ, కె . గోపాల కృష్ణ రాజు, రైతులు, సంబంధిత వ్యవసాయ, నీటి పారుదల శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

## ఉండి నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తా:

### మాజీ ఎమ్మెల్యే వేటూరి వెంకట శివరామరాజు

కాళ్ల ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థిగా తాను పోటీ చేస్తానని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన గణపతి పూజ గణపతి హోమం నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాభిమానాన్ని పొందానన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచనల ప్రకారం నరసాపురం నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యానన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగాపోటీ చేయడానికి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడున్ని కోరానన్నారు.



తాను సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల అభిమానం పొందానని దాంతో తనను తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ టికెట్ ఇచ్చి సహకరించడంతో పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందానన్నారు. తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలకు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. వైసిపి అరాచక పాలన కొనసాగుతుందన్నారు. వైసీపీ పాలనలో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడిందన్నారు.రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ గ్రామంలో చూసిన సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. నిరంకుశ పాలన చేస్తున్న ఇటువంటి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేనపార్టీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజలు సమస్యలు తీరుతాయన్నారు. తెలుగుదేశం జనసేన పొత్తుతో వైసిపి పాలనకు స్వస్తి పలకాలన్నారు.

## భీమవరం టిడిపిలో ఎస్సీ నాయకుల భారీ చేరిక




భీమవరం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :పశ్చిమగోదావరిజిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి సమక్షంలో భీమవరం పట్టణం గునుపూడి 11వ వార్డ్ దళితులు భారీగా తెలుగుదేశంపార్టీలో చేరారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరు సుబ్రహ్మణ్యరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు మరియు తటస్థ దళిత స్త్రీలు,నాయకులు 70 మంది టిడిపిలో చేరగా వారికి తోట సీతారామలక్ష్మి టిడిపి కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ల అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన టిడిపి అధినేత చంద్రబాబు కృషి దేశానికే ఆదర్శవంతంగా నిలిచిందని గుర్తుచేస్తూ చంద్రబాబును తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుడైన బాలయోగిని లోక్ సభ అధ్యక్ష స్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ వాడలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి జీవనస్థితిగతులను మెరుగుపరచడానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను బడ్జెట్ నందు భారీగా కేటాయించి వారి అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు మాట్లాడుతూ జగన్ పాలనలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నిలిపివేసి తన అడ్డగోలు హామీలైన నవరత్నాలకు మళ్లిస్తున్నారని ఎస్సీ ఎస్టీ ప్రాంతాలలో అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బండి రాజేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీల స్వయం ఉపాధికి సహకరించలేదని సబ్సిడీలోన్లు గాని, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్లు లేవని బ్యాక్ లాగ్ పోస్టులు ఇప్పటి వరకూ విడుదల చేయనందున నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మరికొందరు గంజాయి మత్తులో తప్పుడుదారుల వైపు వెళుతూ వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.

## పాములపర్రు గ్రామంలో సీపీఐ నిధి సేకరణ



ఉండి. ఫిబ్రవరి10. ప్రభాత వార్త : సీపీఐ నిర్వహించే ప్రజా పోరాటాలకు ప్రజలు విరాళాలిచ్చి సహకరించాలని సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం ఉండి మండలం పాములపర్రు గ్రామం లో సీపీఐ కార్యకర్తలు ఇంటి ఇంటికీ తిరిగి విరాళాలు సేకరించారు. ఈసందర్భంగా కలిశెట్టి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్న పార్టీ ఉద్యమావసరాలకు ప్రజలు తమ సహాయ సహకారాలందించాలని కోరారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్,కోన గొల్లయ్య,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొడవర్తి రమేష్, ఒంటెద్దు వెంకన్న, ఎన్.దర్గయ్య,కంచాడ రామారావు సీపీఐ ఉద్యమనిధి సేకరణలో పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించిన ద్వారకాతిరుమల ఈవో



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని శనివారం ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికానిరి వేండ్ర త్రినాథరావు దర్శించుకున్నారు. తొలుత ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మద్ది ఆంజనేయస్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయనను మద్ది దేవాలయ ఈవో ఆకుల కొండలరావు శాలువా, స్వామివారి చిత్రపటంతో సత్కరించారు. ఆయన వెంట ఏఈవో వాసు ఉన్నారు.

## విద్యార్థికి విద్యాప్రోత్సాహకం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ వారు రాజమహేంద్రవరం కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఆర్.సుచిత్ర అనే విద్యార్థినికి రూ.30వేలు విద్యాప్రోత్సాహకాన్ని అందజేశారు. జంగారెడ్డిగూడెంకు చెందిన డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వ్యక్తిగత సహకారంతో ఈ మొత్తాన్ని రోటరీ క్లబ్ ప్రతినిధి దాకారపు కృష్ణ వ్యక్తిగత కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దాత కాకర్ల రామచంద్రబాబుకు రోటరీ ప్రతినిధులు దాకారపు కృష్ణ, రొంగల దేవీప్రసాద్, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ ఇన్‌ఛార్జ్ విజయరాజుకు సత్కారం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గ వైసీపీ ఇన్ఛార్జ్ కంభం విజయరాజును జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం సొసైటీ అధ్యక్షుడు దల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విజయరాజు నాయకత్వంలో నియోజకవర్గంలో వైసీపీ మరింత ముందుకు దూసుకుపోతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫొటో, వీడియోగ్రాఫర్ల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఫొటో, వీడియోగ్రాఫర్లు, మిక్సింగ్ యూనిట్ నిర్వాహకుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జంగారెడ్డిగూడెం ఫొటో, వీడియో, మిక్సింగ్ యూనిట్ల యూనియన్ అధ్యక్షుడు కానుమూరి సోమరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బుట్టాయగూడెం రోడ్డులోని రాజాన పండు గార్డెన్స్‌లో డివిజన్ స్థాయిలో యూనియన్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కానుమూరి సోరాజు అధ్యక్షత వహించారు. తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోమరాజు మాట్లాడుతూ శుభకార్యాల నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్ళే ఫొటో, వీడియోగ్రాఫర్లు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు సూరిబాబు, కోశాధికారి బాలు, కాగితాల శ్రీను, నాగసూరి బాలసుబ్రహ్మణ్యం, చింతపల్లి శ్రీను, ల్యాబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్ లు ముందస్తు నోటీసులతో విప్లవాన్ని ఆపలేరు

### -ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర మధు



వేలేరుపాడు, ఫిబ్రవరి 10ప్రభాత వార్త : ఛలో అసెంబ్లీ ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు నోటీసులు ఇచ్చి ప్రభుత్వం పోరాటాలను అడ్డుకోవాలని చూస్తుందని, బంధం నాగేశ్వరావు ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎర్ర మధు అన్నారు. పార్టీ కార్యాలయం లో అయన మాట్లాడుతూ నేటి ముఖ్యమంత్రి ఆనాడు ఎన్నికల్లో హామీల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాలీగా ఉన్న టీచర్ పోస్ట్ లను పరిగణలోకి తీసుకుని మెగా డి ఎస్ సి నిర్వహిస్తామని తెలిపారు. అది అమలు చేయకుండా కేవలం 6100 పోస్టులతో డి ఎస్ సి తీయడం నిరిద్యోగ యుతను మోసంచేయడమేనన్నారు. మెగా డి ఎస్ సి నిర్వహిస్తారని ఈ రోజు 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం వారి భవిష్యత్తును నష్టపరచటమేనన్నారు. తక్షణం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి 23 వేల పోస్టులలో మెగా డి ఎస్ సి నిర్వహించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## శ్రీ జ్ఞాన సాయిబాబా ఆలయంలో బండారు కు ఘన సత్కారం



మొగల్తూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త : మండలంలోని కాళీ పట్టణం వెస్ట్ గ్రామ పంచాయితీలో శ్రీ జ్ఞాన సాయిబాబా ముడోవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాచేసిన అఖండ అన్న సమారాధనలో నరసాపురం మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న సమారాధన లో పాల్గొన్నారు ముందుగా శాలువాతో మాధవ నాయుడు గారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వయసును తగ్గిద్దామా !

యవ్వనంలోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశపారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..



**చన్నీటి స్నానం :** ఈ కాలంలో చన్నీటి స్నానం ఏంటంటారా.. సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఉపవాసం..** కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ ఈటింగ్.. అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట. ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.

**కళలతో..** మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్లు శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలో ప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకీ ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట. □

---

పెద్ద చదువు, ఉన్నత ఉద్యోగం చాలు.. అనుకోలేదామె. ఆంత్రప్రెన్యూర్ అవ్వాలని కలలు కన్నారు. వ్యాపార నేపథ్యం లేకపోయినా నిరూపించుకోవడమే కాదు. రూ.వందల కోట్ల ఆడియో బ్రాండ్‌ని నెలకొల్పారు. తోటి మహిళలకు ఉపాధినీ చూపిస్తూ.. అంతర్జాతీయ ప్రమాణాలున్న సంస్థగా తీర్చిదిద్దారు. మిధుల దేశభక్తిని. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..



# ఇబ్బందే వందల కోట్ల వ్యాపారమైంది !

వ్యాపారవేత్త అవ్వాలి.. ఎనిమిదో తరగతిలో ఏర్పరచుకున్న కల ఇది. అలాగని మాదేమీ వ్యాపార నేపథ్యమున్న కుటుంబం కాదు. మాది విజయవాడ, నాన్న విద్యాసాగర్, అమ్మ అన్నపూర్ణ ఇద్దరూ ఉద్యోగులే. కంప్యూటర్స్‌లో మాస్టర్స్, ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీ నుంచి ఎంబిఏ పూర్తయ్యాక అమెరికాలో అయిదేళ్లు ఉద్యోగం చేశారు. మావారు విశ్వనాథ్ అక్కడే పరిచయమయ్యారు. ఇద్దరినీ కలిపిందీ వ్యాపారంపై ఆసక్తే. కానీ ఏం చేయాలన్నదే త్వరగా తట్టలేదు. ఓసారి భారత్‌కి వచ్చినప్పుడు ఛార్జింగ్ కేబుల్ కోసం చాలా వెదికామంటే నమ్ముతారా? ఒక్కటీ సరిగా లేదు. పైగా విదేశీ సంస్థలచే హవా. అవేమో మనకి నప్పేలా లేదు. ఆ ఇబ్బందే మా వ్యాపార ఆలోచనకు స్పష్టత తెచ్చింది. ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చి భారత్‌కి వచ్చేశాం. మా ఆలోచన విని ఇంట్లోవాళ్లు మంచి ఉద్యోగం మాని, ఈ సాహసం అవసరమా' అన్నా.. చివరకు కాదనలేకపోయారు. ఇక మేమూ పరిశోధన మొదలుపెట్టాం. మనకు దొరికే ఛార్జింగ్ కేబుల్స్ అన్నీ పక్కదేశాల్లో తయారైనవే. ఇక బ్రాండెడ్‌వేమో ఖర్చెక్కువ. మన అభిరుచులు, సంస్కృతే కాదు, వాతావరణ పరిస్థితులూ భిన్నమే. మనకు ప్లగ్ పాయింట్లు గోడకే ఉంటాయి. మార్కెట్లో దొరికే కేబుల్సేమో చిన్నవి, పిన్‌లూ వేరుగా ఉంటాయి. అంతేకాదు. మనదగ్గర ఓల్టేజ్‌లో తేడాలెక్కువ. అందుకే ఛార్జింగ్ సరిగా కాకపోవడం, త్వరగా పాడవడం వంటి సమస్యలని గుర్తించాం. ఇవన్నీ తట్టుకునేలా ఎక్కువ కంట్రోలర్స్‌తో మామూలు దానికంటే రెట్టింపు పొడవులో కేబుల్స్, ఛార్జర్లను ప్రవేశపెట్టాం. దీనికోసం ఆరునెలలు చైనా వెళ్లి, డిజైన్ చేయించుకున్నాం. అలా 2016లో మా ఇద్దరి పేర్లమీదుగా 'మివి' ప్రారంభమైంది. 2020లో హైదరాబాద్‌లో తయారీనీ మొదలుపెట్టాం. దేశంలో ఈ కేటగిరీలో మాన్యుఫాక్చరింగ్ చేస్తోన్న తొలి సంస్థ మాదే. అమ్మకాలేమో ఈ-కామర్స్‌లో! కొత్తలో ఒకే వ్యక్తి వెంటవెంటనే రెండు కారు ఛార్జర్లు కొన్నారు. అప్పట్లో ప్రతిదీ నేనూ, మావారే చూసుకునేవాళ్లం. దీంతో ప్రొడక్ట్ పాడైందేమోనని కంగారుపడ్డాం. అప్పటికి రోజుకు 3,4 ఆర్డర్లే వచ్చేవి మరి. ఫోన్‌చేస్తే 'గతంలో కొన్నవేమీ పనిచేయలేదు. ఇది చాలా బాగా పనిచేస్తోందని మా ఆవిడ కోసం మరొకటి కొన్నా' అన్నారు. అది విని ఎంత సంతోషించామో. ఇప్పుడు మా వ్యాపారం రూ.300 కోట్లు. దేశీ ఉత్పత్తి అంటే నమ్మలేకపోతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలు ఉపయోగిస్తున్నా'రన్న కామెంట్లే మాకు ఎక్కువ సంతృప్తినిస్తాయి. ప్రస్తుతం 1500 మంది ఉద్యోగులున్నారు. కానీ తొలిరోజుల్లో ఈ తరహా సంస్థలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. ఎక్కువ జీతాలు, బెనిఫిట్స్ ఇచ్చి తీసుకున్నాం. ఛార్జర్లు, కేబుళ్లతో మొదలై ఇయర్ బడ్స్, ఇయర్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్, స్మార్ట్‌వాచ్ వంటి ఉత్పత్తులెన్నో తీసుకొచ్చాం. గత ఏడాది మాన్యుఫాక్చరర్ అవార్డు సహా ఎన్నో పురస్కారాలూ అందుకున్నా. అమెరికాకి యాపిల్, దక్షిణ కొరియాకు శాంసంగ్ అలా భారత్ అనగానే మివి గుర్తొచ్చేలా చేయాలననది నాకల. ఈ ఏడాది ఆఫ్‌లైన్ అమ్మకాలూ ప్రారంభించబోతున్నాం.




**తక్కువ చేసుకోవద్దు....** వ్యాపారమనే కాదు, ఏం చేయాలన్నా అమ్మాయిలకు మీవల్ల కాదు అన్న మాట వినిపిస్తుంది. అంతేందుకు 'మివి' కోఫౌండర్‌ని అన్నప్పుడు చాలామంది పేరుకే అనుకునేవారు. కానీ మార్కెటింగ్ నయవహారాలన్నీ చేసుకునేది నేనే. అందుకోసం కొన్నేళ్లు పిల్లల్నీ వద్దనుకున్నా. వాదించడం నా నైజం కాదు. నా ప్రెజెంటేషన్, ఆలోచనలు విన్నాక అవతలివాళ్లే అభిప్రాయం మార్చుకునేవారు. మా సంస్థలో 80 శాతం ఉద్యోగులు మహిళలే! ఎలక్ట్రానిక్ వస్తువులను అమర్చడానికి చాలా ఓపిక కావాలి. అది మనలోనే ఎక్కువ. ఇప్పటివరకూ ఉతనపత్తి ఏ కంప్లైంట్లూ లేవు. ఈ ఉదాహరణ చాలదా.. మనపై మనకు నమ్మకం ఉంటే ఎలాంటి పనికైనా మనం అర్హులమే అని చెప్పడానికి. □

---

ఒంటరిగా ఉంటూ ఉద్యోగం చేసే అమ్మాయిలు వంటరాదనో లేదా

# బయట తిన్నారా?



వండుకునే తీరిక లేదనో.. తరచూ బయట దొరికే ఆహారంపై ఆధారపడుతుంటారు. ఇవి ఎక్కువగా జంక్, నూనె పదార్థాలు కావడం వల్ల అజీర్తి అధికబరువు వంటి వాటితో పాటు గొంతు, కడుపులో చికాకులూ తలెత్తుతాయి. అలాకాకూడదంటే..

★ నూనె సంబంధిత పదార్థాలు ఎక్కువగా తింటే వెంటనే గోరువెచ్చని నీళ్లను తాగండి. ఇవి జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి. గ్రీన్‌టీని తాగండి. ఇందులో ఫ్లేవనాయిడ్లు జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చేస్తాయి.

★ ఆయిల్ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి పదార్థాలు తింటే కడుపు, కాలేయం, పేగులపై ఒత్తిడి పెంచుతాయి. దీంతో తిన్న ఆహారం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ★. కొవ్వు పదార్థాలున్న ఆహారం తీసుకుంటే. ఆ తర్వాత కనీసం అరగంటైనా తప్పక నడవండి. అప్పుడే ఒంట్లో అదనపు కొవ్వులు పేరుకోకుండా ఉంటాయి. జీర్ణ క్రియా సక్రమంగా జరుగుతుంది. ఫలితంగా బరవూ తగ్గొచ్చు. ★. ఆయిల్ ఎక్కువగా ఉన్న ఫుడ్ తీసుకున్నాక ఒక వెల్లుల్లిని తింటే మంచిది. ఇందులో అలిసిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత సమస్యలను నివారించడమే కాదు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. □

---

# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా



కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకెదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. □

---

## చెలి చిట్కా

చేపలు బురదవాసన, నీచువాసన రాకుండా వాటిని ముక్కలుగా తరగటానికి ముందు ఒక గంటపాటు ఉప్పునీటిలో వేసినతర్వాత శుభ్రమైన నీటితో కడగండి.

---

# చికెన్‌తో కొత్త రుచులు.

ఇంట్లో చికెన్ ఉంటే.. దాంతో పులుసు పెట్టాలా లేదా వేపుడు చేయాలా అని ఆలోచిస్తాం లేదా గబగబా బిర్యానీ వండేస్తాం. కానీ చికెన్‌తో అవే కాదు మరికొన్ని రుచులూ చేసుకోవచ్చు.

## అచారీ చికెన్

**కావలసినవి :** చికెన్ : అరకేజీ, ఎండుమిర్చి: నాలుగు, ధనియాలు: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: పావు టేబుల్‌స్పూను, జీలకర్ర : టేబుల్‌స్పూను, మెంతులు: పావు చెంచా, సోంపు : ఒకటిన్నర చెంచా, ఉల్లిముక్కలు-కప్పు, టొమాఇటో ముక్కలు: ముప్పావుకప్పు, నూనె : రెండు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, పసుపు: పావుచెంచా, కారం: ఒకటిన్నర చెంచా, చక్కెర: ఒకటిన్నర చెంచా, పెరుగు: అరకప్పు, ఆవకాయ గుజ్జు: టేబుల్‌స్పూను, కొత్తిమీర తరుగు: పావుకప్పు, అల్లం తరుగు-చెంచా.



**తయారీ విధానం :** ఎండుమిర్చి ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, సోంపు నూనె లేకుండా వేయించి తీసుకోవాలి. చల్లారాక మిక్సీలో పొడి చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి నూనె వేసి, వేడయ్యాక ఉల్లిముక్కలు అల్లంవెల్లుల్లి ముద్ద, ముందుగా చేసుకున్న పొడి వేయాలి. రెండు నిమిషాలయ్యాక టొమాటో గుజ్జు, కారం, పసుపు, తగినంత ఉప్పు, చక్కెర వేసి బాగా కలిపాలి. అన్నీ వేగాక గిలకొట్టిన పెరుగు, దాని తరువాత చికెన్ ముక్కలు, అరకప్పు వేణ్నీళ్లు పోయాలి. చికెన్ పూర్తిగా ఉడికాక ఆవకాయ గుజున, కొత్తిమీర తరుగు అలనం తరుగు వేసి బాగా కలిపి దింపేయాలి.

## చెట్టినాడ్ పెప్పర్ చికెన్..

**కావలసినవి :** చికెన్: అరకేజీ, జీలకర్ర: చెంచా, ధనియాలు: రెండు చెంచాలు, ఎండుమిర్చి: అయిదు, మిరియాలు: మూడుచెంచాలు, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: నాలుగు, సోంపు: చెంచా, ఎండుకొబ్బరిపొడి:పావుకప్పు. అల్లం: చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు: పది, నూనె: అరకప్పు, బిర్యానీ ఆకులు: రెండు, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ ముక్కలు : రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు : చెంచాకరివేపాకు రెబ్బలు : రెండు, టొమాటోగుజ్జు: ఒకటిన్నర కప్పు, ఉప్పు : తగినంత, కారం: రెండు చెంచాలు, పసుపు: చెంచా, చింతపండుగుజ్జు: రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు : రెండు చెంచాలు.



**తయారీ విధానం :** జీలకర్ర, ధనియాలు, ఎండుమిర్చి, మిరియాలు, దాల్చినచెక్క, యాలకులు, సోంపు, ఎండుకొబ్బరి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేయించి, చల్లారాక అన్నీ మిక్సీలో గ్రైండ్ చేయాలి. అదే బాణలిలో బిర్యానీ ఆకులు, ఆవాలు వేసి వేగాక ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి వేయించాలి. చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించి రుబ్బిన మసాలా టొమాటో గుజ్జు, ఉడికించి దించేముందు కొత్తిమీర చల్లాలి.

## చికెన్ రోస్ట్

**కావలసినవి :** చికెన్: కెజి, పసుపు-పావుచెంచ్చా, కారం: పావు చెంచా, ధనియాలపొడి: పావుచెంచా, వెల్లుల్లి ఎంబ్బలు అయిదు, పచ్చిమిర్చి : అయిదు, ఉప్పు: తగినంత, ఉల్లిపాయలు: మూడు, టొమాటో : ఒకటి (పేస్టులా చేసుకోవాలి) కరివేపాకు రెబ్బలు : మూడు, గరంమసాలా: పావుచెంచా, మిరియాలపొడి పావుచెంచా, నిమ్మకాయ: ఒకటి, నూనె : వేయించేందుకు సరిపడా.



**తయారీ విధానం :** చికెన్ కడిగి చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రానినన చికెన్ ముక్కలపైన వేసి బాగా కలపాలి. గంటతరువాత స్టౌమీద బాణలి పెట్టి టేబుల్ స్పూను నూనె వేసి ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో కప్పు నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి తీసుకోవాలి. మో బాణలిట రెండు టేబుల్‌స్పూన్ నూనె వేసి మిగిలిన పచ్చిమిర్చి, కరివేపాకు వేయించాలి. నిమిషం తరువాత టొమాటో గుజ్జువేసి, ముందుగా వేయించుకున్న చికెన్ ముక్కల్ని వేయాలి. చికెన్ ముక్కలకు టొమాటో గుజ్జు పట్టాక ఉల్లిపాయ ముక్కలు గరంమసాలా, మిరియాలపొడి మిలిగిన నిమ్మరసం చేసి బాగా కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి.

## చిల్లీ చైనీస్ చికెన్

**కావలసినవి :** చికెన్: అరకేజీ, మొక్కజొన్నపిండి: రెండు టేబుల్‌స్పూన్లు, సోయాసాస్ : నాలుగు టేబుల్‌స్పూన్లు, గుడ్డు : ఒకటి, ఉల్లిపాయలు, రెండు, నూనె : కప్పు, ఎండుమిర్చి:ఆరు, వెల్లుల్లి తరుగు: రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం తరుగు: చెంచా, టొమాటో కెచప్: రెండు టేబుల్‌స్పూన్లు, క్యాప్సికం : రెండు, ఉప్పు: తగినంత.



**తయారీవిధానం :** చికెన్‌ని చిననన ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఓ గిన్నెలో చికెన్ ముక్కలు, మొక్కజొన్నపిండి, సోయాసాస్, గుడ్డు సొన వేసి అనినసంటినీకలిపి పెట్టుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేసి ఎండుమిర్చి ఉల్లిపాయ ముక్కలు అల్లం-వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. అవి వేగాక టొమాటో కెచప్. తగినత ఉప్పు వేసి ఓసారి కలిపి దింపేయాలి. మరోబాణలిని పొయ్యిమీద పెట్టి మిగిలిన నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి టొమాటోసాస్‌లో వేయాఇ. తరువాత అన్నింటినీ కలిపి స్టౌమీద పెట్టి క్యాప్సికం ముక్కలు, కప్పు వేసి నీళ్లుపోసి స్టౌని సిమ్‌లో పెట్టాలి. మిశ్రమం కాస్త చికబడ్డాక

---

# భయభక్తులతో దేవుడిని సేవిద్దాం

అంతర్వాణి

'నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతో గొప్పది, నరులయెదుట నిన్ను ఆశ్రయించువారి నిమిత్తము నీవు సిద్ధపరచిన మేలు ఎంతో గొప్పది' (కీర్తన 31:19). దేవునియందు భయభక్తులు చూపించేవారికి దేవుడు దాచి ఉంచిన మేలు ఎంత గొప్పది అంటే అది మాటలకందని మేలు. దేవుడిపై భయం అంటే ఏదో కీడు జరుగుతుందని కాదుకానీ, ఆయనను మనస్ఫూర్తిగా ప్రేమిస్తూ, నా తండ్రిని నేను ఘనపరచకపోతే ఎవరు ఘనపరుస్తారు, నా దేవుడికి



నేను భయపడకపోతే ఎవరు భయపడతారు, ఆయన తన పరిశుద్ధరక్తంతో నాకు మహాగొప్ప 'రక్షణ'ను దయచేసిన దేవుడిని మహిమపరచడం నా కనీసకర్తవ్యం అని భావించేవారు ప్రభువుపై తమ భయభక్తులను తప్పక చూపిస్తారు. 'ఎవని మనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు' (యెషయా 26:3). మన మనసు నిత్యం దేవుడిని ఆనుకుని ఉంటే హృదయంలో సంతోషం ఉప్పొంగిపోతూ ఉంటుంది. దీంతో ప్రభువుకు ఇష్టమైన పనులనే మనం చేసేందుకు ప్రయత్నిస్తాం. అయితే దేవుడిపై భయభక్తులు కలిగి ఉండడం అంటే అదేదో చేతకాని వారు, బలహీనులు, నిస్సహాయులే చేస్తారు అనుకునేవారు లేకపోలేదు. మేం బలవంతులం, జ్ఞానవంతులం, డబ్బు, హోదా..ఉన్నవారం కాబట్టి మాఇష్టానుసారంగా జీవిస్తాం. దేవుడిని ఆశ్రయించాల్సిన అవసరం లేదని విర్రవీగేవారు లేకపోలేదు. మనం దేవుడిపై భయాన్ని, భక్తిని చూపిస్తున్నాం అంటే ఆయన శక్తిని, ప్రేమను, కృపను అనుభవిస్తున్నామని అర్థం. భవిష్యత్తులో కలిగే మేలు గురించే కాదుకానీ, మనం, మన కుటుంబాలు, సంఘాలు క్షేమాంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రభువుపై భయభక్తులను చూపాల్సిన అవసరం ఉంది. ఆయనలో తప్ప మనకు భద్రత ఎక్కడా లేదు. ఆయనలో తప్ప మనకు క్షేమం, రక్షణ మరొక నామంలో లేదు. అయితే ప్రస్తుతం మనం చాలా క్లిష్టపరిస్థితుల గుండా పయనిస్తున్నాం. క్రైస్తవులను ద్వేషించేవారు, వారిని హింసించేవారి సంఖ్య పెరిగిపోతున్నది. భవిష్యత్తులో మరిన్ని దాడులు క్రైస్తవులపై జరగవచ్చు. సువార్తను ప్రకటించేవారిని హతమార్చేందుకు వెనుకాడరు. అయినా ఈలోకంలో తాత్కాలికమైన క్షేమం, భద్రత మనకు లేకపోవచ్చు. కానీ దేవుడి కృపాబలం మనకుంది. మనం హింసించబడడం దేవుడి చిత్తమైతే దేవుడే ఆ పరిస్థితులను అనుమతిస్తాడు. కారణం ఆయనపై మన విశ్వాసాన్ని పెంచేందుకు మాత్రమే. మన గురి, నిరీక్షణ పరలోకంలో సదాప్రభువు సన్నిధిలో నిలిచి, ఆయనను ఆరాధిస్తాం. ఈ భావనతో మనం నిత్యం దేవుడిపై భయభక్తులతో ముందుకు సాగుదాం.

-పి.వాణిపుష్ప

---

# పిల్లల గది ఎలా ఉంది ?

ఈ రోజుల్లో ఎంత చిన్ని ఇంట్లో ఉంటున్నా పిల్లలకోసం విడిగా కొంత స్థలమో, గదో ఉంచుతున్నారు. దీన్ని వారికి సౌకర్యంగానే కాదు.. సృజనాత్మకంగానూ, అందంగానూ సర్దితేనే వాళ్లూ హ్యాపీగా ఉంటారు. అందుకోసం ఏం చేయాలంటే..

**సాయం తీసుకోండి..** ఇంట్లో పిల్లలున్నప్పుడు గదులన్నీ బొమ్మలతోనే నిండిపోతాయి. ఆటలాడి వాటిని ఏ పార్ట్‌కి ఆ పార్ట్ విడదీసి పెట్టేస్తుంటారు. అమ్మలేమో! తర్వాత వాటిని తిరిగి యథాస్థానంలో పెడతారు. మర్నాడు షరామామూలే! ఎన్నాళ్లిలా.. అందుకే ఓ నెలరోజుల పాటు వారి ఆటలు ముగిశాక గదిని శుభ్రం చేసేటప్పుడు చిన్నారుల్నీ భాగస్వాముల్ని చేయండి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే.. ఆడుకున్నా పాడు చేయరు. తీసినచోటే భద్రంగా పెట్టేస్తారు. ఇంతకీ పిల్లల ఆట వస్తువులన్నీ దాచిపెట్టడానికి ఆరనగనైజర్ ఉన్నాయి కదూ! లేదంటే ఇల్లంతా చిందరవందరగా కనిపిస్తుంది మరి.

**తక్కువ వస్తువులతో..** చిన్నారుల గదుల్లో వీలైనంత తక్కువ వస్తువులూ, ఫర్నిచర్‌ని ఉంచండి. మంచం లాంటివే అవసరం లేదు. కింద ఓ పరుపు, ఫోమ్ మ్యాట్స్ వంటివి వేస్తే.. దెబ్బలూ తగలవు. పాడవ్వవు కూడా.

**బ్లాక్‌బోర్డ్ ఏర్పాటు..** ఎదిగే పిల్లలు తమ క్రియేటివిటీనంతా గోడలమీదే చూపిస్తుంటారు. అందుకే అవన్నీ బుజ్జాయిల గీతలతో నిండిపోతుంటాయి. ఈ ఇబ్బంది లేకుండా వారికందే ఎత్తులో బ్లాక్‌బోర్డ్ తగిలించడమో, లేదా షీట్ ఏర్పాటు చేయడమో చేయండి. మీ ఆంక్షలు లేకుండా సంతోషంగా కావలసింది చేస్తారు. తుడిచేస్తే ఎన్నిసార్లైనా




## విండీస్ యంగ్‌స్టార్‌కు ఐపిఎల్ ఆఫర్!

**బ్రిస్బేన్:** గబ్బా వేదికగా ఆసీస్‌తోముగిసిన టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి 27 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై విండీస్‌కు విజయం అందించిన యువ కిశోర్ షెమార్‌జోసెఫ్‌కు మరోక్రేజీ ఆఫర్ వచినచంది. ఈ కరీబియన్ కుర్రాడికి ఐపిఎల్ 2024లో ఛాన్స్ వచినచంది. వచ్చేసీజన్‌లో కెఎల్ రాహుల్ సారథ్యంలోని లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడుతున్నట్లు లక్నో జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్ స్థానంలో షెమారును తీసుకుంది. ఇందుకుగాను ఎల్ఎస్జీ యాజమాన్యం ఆతడికి మూడు కోట్లు చెల్లించనున్నది. షెమర్‌కు ఇదే తొలి ఐపిఎల్‌కావడం గమనార్హం. షెమర్‌ను జట్టులోకి తీసుకున్న లక్నో వుడ్‌ను ఎందుకు రీప్లేస్‌చేస్తున్నారనేదిమాత్రం చెప్పలేదు. 2022 సీజన్‌లో వుడ్‌ను ఏడు కోట్లకు కొనుగోలుచేసిన లక్నో జట్టు గత సీజన్‌లోనూ ఆతడి సేవలు కోల్పోయింది. ఏడాది ఆరంభంలో కొన్ని మానయచ్‌లు ఆడిన వుడ్ తర్వాత గాయంతో ఇంగ్లండ్‌కువెళ్లిపోయాడు. గబ్బాటెస్టులో మిచెల్‌స్టార్క్‌వేసిన యార్కర్‌కు కాలికి గాయమైనా నొప్పితోనే బౌలింగ్‌చేసి కంగారూలను పడగొట్టిన షెమర్‌ప్రస్తుతం వెస్టిండీస్‌లో ఉన్నాడు. గబ్బా మ్యాచ్ తర్వాత షెమర్‌కు ఆఫర్లు క్యూకడుతున్నాయి. ఇంటర్నేషనల్ లీగ్ టి20లో ఆతడు ఢిల్లీకి ఆడుతున్నాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోకూడా ఆతడికి ఆఫర్‌వచినచంది. వరుసలీగ్స్‌లో ఆడుతున్న షెమర్‌ఐపిఎల్‌లో ఏంమ్యాజిక్‌చేస్తాడో చూడాలి.

## సీఎస్కేతో ఎతిహాద్ ఎయిర్‌వేస్ టైఅప్




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌కు కొత్త స్పాన్సర్‌సంస్థ వచ్చింది. ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో సీఎస్కే యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు సీఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీ ఏడోనెంబరు జెర్సీని ఫ్రాంచైజీ విడుదలచేసింది. ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గత ఏడాది సీజన్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఐదుసార్లు సీఎస్కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్‌తో సమంగా నిలిచాడు. ఇప్పటికేధోనీ ప్రాక్టీస్‌నుప్రారంభించాడు. మరో నెలన్నరోజుల్లో ఐపిఎల్ 2024 కూడా ప్రారంభం కానున్నది. ఇప్పటికే వేలంప్రక్రియ అన్నీ ముగిసి జట్లతో ఆయా ఫ్రాంచైజీలు సన్నద్ధం అవుతున్నాయి.

# శ్రేయాస్ అయ్యర్‌ను వెంటాడుతున్న వైఫల్యాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో మిగిలి ఉన్న మూడు టెస్ట్ మ్యాచ్‌లకు బిసిసిఐ 17 మంది సభునయలతోకూడిన జట్టునుప్రకటించింది. ఈ జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను చేర్చకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైజాగ్ టెస్టు సందర్భంలో మళ్లీ తనకు వెన్నునొప్పి బాధపెడుతున్నదని సెలక్టర్లకు అయ్యర్‌చెప్పినట్లు వార్తలువచ్చాయి. గాయం కారణంగానే అయ్యర్‌ను సెలక్టర్లు పక్కనపెట్టారని వినిపించినా అది నిజయం కాదట. టెస్టుల్లో అయ్యర్ వరుస వైఫల్యాలతో విసిగిపోయిన సెలక్టర్లు బిసిసిఐ ఎన్నిసార్లు చెప్పినా ఆతడిలో మార్పురాకపోవడంతో ఇంగ్లతండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు వేటు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాక ఇదే ఫామ్ కొనసాగిస్తే ఇకపై ఇండియాకు టెస్టుల్లో ఆడటంకూడా కష్టమేనని అయ్యర్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. బిసిసిఐ అధికారి ఒకరు మాట్లాడుతూ ఒకవేళ అయ్యర్‌కు గాయమైతే బిసిసిఐ మెడికల్ బులిటెన్ రిలీజ్‌చేస్తుందని ఆతడి గాయంపై అప్‌డేట్ ఇస్తుందని చెప్పారు. వైఫల్యం వల్లనే అయ్యర్‌పే వేటుపడిందని ఆయన అన్నారు. ఇంగ్లండ్ టెస్టుల్లో అయ్యర్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయానయడు. గడచిన రెండుటెస్టుల్లో ఆతడి స్కోర్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకూ భారత్ తరపున 14 టెస్టులు ఆడినన రశేయస్ 36.86 సగటుతో 811 పరుగులుసాధించాడు. ఇందులో ఒక్క సెంచరీ, ఐదు అర్ధసెంచరీలున్నాయి. గత 13 టెస్టు ఇన్నింగ్స్‌లలో అయ్యర్‌ప్రదర్శన దారుణంగా ఉంది. అయ్యర్‌కోసం సెలక్టర్లు అజింక్యా రహానేను డ్రాప్‌చేసి పదేపదేఛాన్స్ లిచ్చినా కెకెఆర్‌సారథి మాత్రం వాటిని వినియోగించుకోలేక పోయాడని తెలుస్తోంది.



## యశస్వితోనే ఇంగ్లండ్‌కు డేంజర్
### మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** భారతయువ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్‌మైఖేల్ వాన్‌ప్రశంసలు కురిపించాడు. భారత్‌లోజరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌కు జైస్వాల్‌నుంచేప్రమాదం పొంచి ఉందని అన్నాడు. గత ఏడాది ఐపిఎల్ సందర్భంగా ఆతడితో మాట్లాడిన విషయాలు గుర్తుచేసుకున్నాడు. యశస్వితో ఇంగ్లండ్‌కు సమస్య అని చెపుతాను ఆతడినినేను ముంబయిలో కలిసిన మరుసటిరోజు ఐపిఎల్‌లో సెంచరీ సాధించాడు. అద్భుతమైన ఆటగాడు. ప్రపంచంలో అత్యుత్తమ జట్టుపై ఇపుడు డబుల్ సెంచరీ సాధించాడు అని వాన్ అన్నాడు. గత ఏడాది వెస్టిండీస్ గడ్డపై అరంగేట్రమ్యాచ్‌లోసెంచరీ సాధించిన జైస్వాల్ భారత్‌లోనూ అదేజోరు కొనసాగించాడు. ఈనెల 3న జరిగిన రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసి ఈఫీట్‌సాధించిన మూడో అతిచిన్న వయసున్న భారతీయుడిగా నిలిచాడు. బానయటర్లు అందరూ విఫలం అయినా ఇంగ్లండ్ బౌలర్లను తట్టుకుని జైస్వాల్ 19 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 209 పరుగులుచేసాడు. మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ 80 పరుగులుచేసిన జైస్వాల్ నాలుగు ఇన్నింగ్స్‌లోకలిపి 80 సగటుతో 321 పరుగులుసాధించాడు.

## ఇంగ్లండ్ సిరీస్‌లోమూడు టెస్టులకు టీమిండియా



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో మిగిలిన మూడు టెస్ట్‌మ్యాచ్‌లకు బిసిసిఐ సెలక్టర్లు జట్టునుప్రకటించారు. అనుకున్నట్లుగానే విరాట్‌కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. గాయం కారణంగా రెండోటెస్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు జట్టులోకి వచ్చారు. సిరాజ్‌కూడా మిగిలిన టెస్టులకు వచ్చేసాడు. కొత్తగా ఆకాశ్‌దీప్ టెస్టుల్లోకి ఎంపికయ్యాడు. రజత్‌సర్ఫరాజ్‌ఖాన్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. గాయం కారణంగా శ్రేయస్‌ను ఎంపికచేయలేదు. ఇషాన్‌కిషన్,మహ్మద్‌షమీని పరిగణనలోనికి తీసుకోలేదు. రెండో టెస్టు స్క్వాడ్‌లో ఉన్న ఆవేశ్‌ఖాన్, సౌరభ్‌కుమార్‌ను సెలెక్టర్లు పక్కనపెట్టారు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇపుడు భారత్ ఇంగ్లండ్‌లు సమంగా ఉన్నాయి. వ్యక్తిగత కారణాలతో టెస్టుసిరీస్‌కు దూరం అయిన కోహ్లీనిర్ణయాన్ని గౌరవిసానతమని బిసిసిఐ ప్రకటించింది. కెఎల్‌రాహుల్,జడేజాలపరంగా తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని అన్నారు. మూడో టెస్టునాటికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే ఇద్దరిని తుదిజట్టులోఆడించే ఛాన్స్ ఉంటుందని తెలిపింది. బిసిసిఐ వైద్యబృందం నివేదికలు రావాలని చెప్పింది. మూడోటెస్ట్‌మ్యాచ్ రాజ్‌కోట్ వేదికగా 15నుంచి ప్రారంభం అవుతుంది. నాలుగో టెస్టు ఫినరబవరి 23నుంచి రాంచీలెట జరగుతుంది. ఐదోమ్యాచ్ మార్చి ఏడున ధర్మశాలలో మొదలవుతుంది. ఇక జట్టుపరంగాచూస్తే కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌గా జస్‌ప్రీత్‌బుమ్రా, యశస్విజైస్వాల్, శుభమన్‌గిల్, కెఎల్‌రాహుల్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్, కెఎస్‌భరత్,రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్‌దీప్‌లుంటారు.

## భారత్ వేదికగా నిర్వహణకు ప్రత్యేక కారణాలేమీ లేవు
### విమర్శలకు చెక్‌పెట్టిన బిసిసిఐ మాజీ బాస్

**న్యూఢిల్లీ:** అండర్19 ప్రపంచకప్‌ను భారత్ వేదికగా నిర్వహించకపోవడానికిప్రత్యేక కారణాలు ఏమీ లేవని, ఇతర మెగా టోర్నీలన్నీ ఇక్కడ జరిగాయని, నాలుగేళ్లకోసారి వచ్చే సీనియర్ వరల్డ్‌కప్‌లకంటే అండర్19 కప్ జరగకపోతే నష్టమేమిటన్నది అంతుబట్టడంలేదని మాజీ బిసిసిఐచీఫ్ సౌరభ్ గంగూలీ అన్నాడు. మనదేశం కాకపోతే వేరేదేశాలకు నిర్వహించే ఛాన్స్ వస్తోందని, అపుడు క్రికెట్ విస్తరించేందుకు వీలుంటుందని, చాలా మంది ఈటోర్నీని నిర్వహించడం వల్ల బిసిసిఐకి ఆదాయం రాదనే కోణంలో విమర్శలుచేస్తున్నారని, సీనియర్‌జట్లు పాల్గొనే వరల్డ్‌కప్‌లవల్లకూడా కొన్నిసార్లు ఆదాయం ఉండదని, ఆలాగని నిర్వహించకుండా ఉండలేదని గుర్తుచేసారు. భవిష్యత్తులో తప్పకుండా అండర్19 ప్రపంచకప్ భారత్‌లోజరుగుతుందని భావిస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రస్తుతం బెనోనిలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య దక్షిణాఫ్రికాలోని బెనోని వేదికగా మ్యాచ్ జరుగుతుంది. అండర్19లో భారత్‌ఇప్పటివరకూ ఐదుసార్లు విజేతగా వచ్చింది. మహ్మద్‌కైఫ్ నాయకత్వంలో 2000వ ఎడిషన్ చాంపియన్‌గా వచ్చింది. 2008లో విరాట్‌కోహ్లీ, 2012లో ఉన్ముక్త్‌చంద్, 2018లో పృథ్వీషా, 2022లో యశ్‌ధుల్‌భారత్‌కు కప్ అందించారు. ఇపుడు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ఫైనల్‌కు చేరింది.

# వాణిజ్యం

## యేడాదిలో 60 కంపెనీలకు రెట్టింపయిన నికరలాభాలు
### ఆర్థిక స్థిరత్వంతో 'బై' రేటింగ్ ఇచ్చిన ఈక్విటీస్

**ముంబై, ఫిబ్రవరి 10:** స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా అయిన కనీసం 60సంస్థలు వరుసగా నాలుగు త్రైమాసికాల పాటు లాభాలను పెంచుకోగలిగాయి. మూడో త్రైమాసికంలో కూడా ఈ కంపెనీల లాభాలు ఆశాజనకంగా మెరుగయ్యాయి. విభిన్న రంగాలు అంటే ఫైనాన్స్, రైల్వేలు, ఐటి రంగాలకు చెందిన కంపెనీలు ఈజాబితాలో అధికలాభాలు పొందినవాటిలో ఉన్నాయి. దీనితో మార్కెట్‌నిపుణులు జొమాటో, టిటాఘర్ రైల్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్ల పట్ల సానుకూలంగా ఉన్నారు.డిసెంబరు త్రైమాసికం ఈ ఏడాదిలో ఈ కంపెనీలకు మంచి లాభాలను తీసుకువచ్చింది. అందువల్లనే ఈ 60 కంపెనీల లాభాలు భారీస్థాయిలో నమోదయినట్లు ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఫైనాన్స్, ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేలు, ఐటి, ఫార్మా, సిమెంట్, ఫుడ్ డెలివరీ, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన షేర్లు వేగంగా పెరుగుతూ వచ్చాయి. ఈ జాబితాలో ఐసిఐసిఐబ్యాంకు మరింత దూసుకుపోతోంది. కంపెనీ నికరలాభాలు 11,052.60 కోట్లుగా నమోదయ్యాయి. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు అంతకుముందు త్రైమాసికంలో 10,896.13కోట్లుగా నమోదుచేసింది. అదే గత ఏడాది ఇదే త్రైమాసికంలో 8792 కోట్లుగా ఆర్జించింది. జులియస్‌బేర్ ఈక్విటీరీసెర్చి కంపెనీ ఐసిఐసిఐబ్యాంకు లాభాలు ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా టార్గెట్‌ప్రైస్‌ను 1240గా నిర్ణయించింది. అంతకుముందు 1180 మాత్రమే ఉంది. బ్యాంకు నిరంతరం ఆర్థికపరిపుష్టితో కొనసాగుతున్నట్లు జులియస్ ఈక్విటీ అంచనావేసింది. ఇక బజాజ్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బజాజ్ హోల్డింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, ఐడిబిఐబ్యాంకు, బ్యాంక్‌ఆఫ్‌మహారాష్ట్ర, ఎల్‌అండ్‌టిఫైనాన్స్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, కరూర్ వైశ్యాబ్యాంకు, ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ఈక్విటాస్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఆప్టస్ వాల్యూ హౌసింగ్‌ఫైనాన్స్ ఇండియా సంస్థలు నికరలాభాల్లో పెరుగుదలను నమోదుచేసాయి. ఇవన్నీ కూడా గత నాలుగు త్రైమాసికాలుగా లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ మూడో త్రైమాసికంలో నిర్వహణ పనితీరు ఆరోగ్యకరంగా ఉంది. ఇతర కంపెనీలతో పోలిస్తే కంపెనీ ఆర్థికస్థిరత్వంతో ఉందని, రిటర్నుల తీరు కూడా మరింతగా మెరుగుపడిందని సిస్టెమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ అంచనావేసింది. ఫైవ్‌స్టార్ బిజినెస్ సుమారుగా 44శాతం వార్షికవృద్ధిని నమోదుచేస్తూ నికరలాభం 216.76కోట్లు ఆర్జించింది. అలాగే ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ కూడా స్థిరమైన వృద్ధితో ఉంది. రెల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కెపిఐటి టెక్నాలజీస్‌కు సమాంతరంగా వృద్ధి నమోదుచేస్తోంది. నికరలాభాలు 1168.90కోట్లుగా మూడవత్రైమాసికంలో ఆర్జించింది. ఇక హెల్త్ కేర్ రంగంలో లూపిన్, ఫైనాన్స్ పరంగా ఐఐఎఫ్ఎల్‌ఫైనాన్స్, జెకెసిమెంట్, బిర్లా సాఫ్ట్, పిసిబిఎల్, జొమాటో, స్పందనస్ఫూర్తి ఫైనాన్షియల్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, హిమాద్రి స్పెషాలిటీ కెమికల్, ఎలెకాన్ ఇంజినీరింగ్‌కంపెనీ, కంప్యూటర్ ఏజ్‌మేనేజ్‌మెంట్ సేవలు, యాక్షన్ కన్‌స్ట్రక్షన్‌ఎక్విప్‌మెంట్‌కంపెనీ, సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్, వంటివి చెప్పుకోదగిన వృద్ధితో పని చేస్తున్నాయి.



## చిప్‌ల కోసం 7 లక్షల కోట్ల నిధుల వేట

**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** గ్లోబల్ సెమీ కండక్టర్ పరిశ్రమను పునర్నిర్మించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ సామ్ ఆల్ట్‌మాన్ లక్షల కోట్ల డాలర్ల నిధులను సేకరించే పనిలో ఉన్నారు. దీని కోసం తాజాగా యుఎఇ ప్రభుత్వం, ఇతర పెట్టుబడిదారులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్టిఫిషిల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తుంది. దీనికి ప్రధానంగా చిప్‌ల కొరత ఎక్కువగా ఉంది. చాట్‌జిపిటి వంటి పెద్ద భాషా మోడల్‌లకు శక్తినిచ్చే ఖరీదైన కంప్యూటర్ చిప్‌ల తయారీకి ఓపెన్‌ఏఐ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చిప్‌ల కొరత వల్ల చాలా దేశాల్లో కంపెనీలు తమ ఉత్పత్తులను నెమ్మదిగా డెలివరీ చేస్తున్నాయి. ఏఐ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ వేగవంతమైన చిప్‌ల తయారీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో చిప్‌ల కొరత ముఖ్యమైనది. అందుకే ఈ సమస్యను పరిష్కరించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టాలని చూస్తున్నారు. నివేదికల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం దాదాపు 7 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉండవచ్చు. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద కంపెనీలు ఆపిల్, మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ కంటే దాదాపు లక్షల కోట్ల డాలర్లు ఎక్కువ.



 ప్రపంచ చిప్ పరిశ్రమలో ప్రస్తుతం తైవాన్ సెమీకండక్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, యుఎస్-ఆధారిత నివేదియాతో సహా కొన్ని సంస్థలు సెమీకండక్టర్ తయారీలో ప్రధానంగా ఉన్నాయి. ఆల్ట్‌మాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు సాఫ్ట్‌బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మసయోషి సన్, టిఎస్ఎంసి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడైంది. ఒకవేళ అతని చర్చలు ఫలించి ఆయన ప్రాజెక్ట్ కోసం నిధులు సమకూరినట్లయితే సెమీకండక్టర్ పరిశ్రమ తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



## 12 నుంచి గోల్డ్ బాండ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయంగా ఎంతో ఆదరణ చూరగొన్న పసిడి బాండ్లు మరోసారి సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. ఫిబ్రవరి 12 సోమవారం నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో గ్రాము ధరను రూ.6,263గా ఆర్‌బిఐ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వస్తున్న నాలుగో సిరీస్ ఇది. ఈయేడాది జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తారు. అంటే ఒక్కో గ్రాము రూ.6,213కే లభిస్తుంది. దేశంలో బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015నవంబర్‌లో ఈపథకాన్ని తీసుకొచ్చారు. సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారానికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రామురేటును నిర్ణయిస్తారు. కనీసం ఒకగ్రాము ఒకయూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు గరిష్టంగా 4 కేజీల వరకు కొనుగోలు చేయొచ్చు. ట్రస్టులైతే 20కేజీల వరకు కొనొచ్చు. ఈ బాండ్ పీరియడ్ 8 యేళ్లు. గడువు ముగిశాక అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగవచ్చు. భౌతికబంగారం కొనుగోలుకు ఉన్న కెవైసి నిబంధనలే దీనికీ వర్తిస్తాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపుపొందిన స్టాక్ ఎక్ఛేంజీల ద్వారా ఎస్‌జిబి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిపైవడ్డీ ఇష్యూతేదీ నుంచి ప్రారంభమవుతుంది. బాండ్ నామమాత్రపు విలువపైసంవత్సరానికి 2.50శాతం ఫిక్స్‌డ్ రేటుతో అర్ధ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి 8 యేళ్లు.

## భారీగా క్షీణించిన విప్రో మార్జిన్స్..
### వందలాది మందికి లేఆఫ్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయ టెక్ ఇండస్ట్రీలో మరోసారి కలవరం మొదలైంది. విదేశాల్లోని క్లయింట్స్ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుండడం మన కంపెనీల వృద్ధికి విఘాతంగా మారింది. దీంతో మార్జిన్స్ పెంచుకునేందుకు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించక తప్పని పరిస్థితి ఏర్పడింది. తాజాగా ప్రముఖ దిగ్గజ ప్లేయర్ విప్రో సిబ్బందికి ఉద్వాసన పలికేదిశగా అడుగులు వేస్తోంది. దాదాపు 245 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి పరిశ్రమలో తొలగింపుల సీజన్ ప్రారంభమైనట్లు కొన్ని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఐటి మేజర్ విప్రో వందలాదిమంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్జిన్లను మెరుగుపరుచుకోవాలని చూస్తున్నందున ఆన్‌సైట్‌లో పనిచేస్తున్న మిడ్-లెవల్ సిబ్బందిపై ఈ నిర్ణయం ప్రభావం ఎక్కువగా ఉండనున్నట్లు తెలిసింది. విశ్లేషణల ప్రకారం విప్రో ఆఫ్‌షోర్, ఆన్‌సైట్ నిష్పత్తి దాదాపు 80:20గా ఉంది. ఆదాయం విషయానికి వస్తే విభజన 55:45గా చెప్పుకోవచ్చు. స్థానిక ఉద్యోగులతో పోలిస్తే ఆన్‌సైట్ సిబ్బంది జీతం ఖర్చులు గణనీయంగా ఎక్కువగా ఉంటాయి. తద్వారా వారిని తొలగించి ఖర్చులు మిగుల్చుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మారుతున్న మార్కెట్ వాతావరణానికి అనుగుణంగా తమ వ్యాపారాన్ని, ప్రతిభను సమం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. దేశంలోని నాలుగు అతి పెద్ద ఐటి సంస్థల్లో విప్రో అతి తక్కువ మార్జిన్‌ను కలిగి ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కేవలం ఇది 16శాతంగా నమోదైంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్ కంటే తక్కువగా ఉంది. గతేడాదిగా డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఐటి కంపెనీలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే ఖర్చులను



మేనేజ్‌చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. పలు ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసే ప్రమాదం కూడా ఉంది. 2024 మొదటి 9 నెలల్లో భారత దేశంలోని టాప్ 4 కంపెనీలు దాదాపు 50,875 మంది సిబ్బందిని తొలగించాయి.

## ఎంఆర్ఎఫ్ లాభం 191శాతం జంప్

**ముంబై, ఫిబ్రవరి 10:** చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి ప్రముఖ టైర్ల తయారీ కంపెనీ ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ అక్టోబర్-డిసెంబరు 2023 త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం రూ.509.71 కోట్లుగా ఉందని పేర్కొంది. ఇది గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.174.83 కోట్ల లాభాన్ని నమోదు చేయగా, ప్రస్తుతం ఇది 191 శాతంత పెరగడం విశేషం. అలాగే సమీక్ష కాలంలో కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ.6,240.08 కోట్లకు పెరగ్గా, ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.5,715.91 కోట్లకు చేరుకుంది. సమావేశమైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు మార్చి 31, 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ షేర్‌కు రూ.3 చొప్పున రెండవ మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. రికార్డు తేదీని ఫిబ్రవరి 21, 2024గా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపు మార్చి4, 2024 లేదా ఆ తర్వాత ఉంటుంది.




## ఇపిఎఫ్ఒ వడ్డీరేటు 8.25శాతం

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశవ్యాప్తంగాప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని ఉద్యోగుల భద్రత కోసం నిర్దేశించబడిన ఇపిఎఫ్ చందాదారులకు ట్రస్ట్ గుడ్‌న్యూస్ అందించింది. ఈక్రమంలో 2023-24ఆర్థిక సంవత్సరానికి ప్రకటించబడిన వడ్డీరేట్లను ఇప్పుడు గమనిద్దాం. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ప్రతి యేటా మాదిరిగానే ఈ సారి కూడా తన వడ్డీరేట్లను ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగులు దాచుకుంటున్న మొత్తంపై 8.25శాతం వడ్డీని చెల్లించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన వివరాలను శనివారం ప్రకటించింది. మార్చి 2023లో ఇపిఎఫ్ఒ అంతకుముందు ఉన్న వడ్డీరేటు 8.10 శాతం నుంచి స్వల్పంగా 8.15 శాతానికి పెంచిన విషయం విదితమే. వాస్తవానికి మార్చి 2022లో ఇపిఎఫ్ఒ 2021-22కి పిఎఫ్ చందాదారులు దాచుకునే డబ్బుపై వడ్డీని 2020-21లో 8.5శాతం నుంచి ఆరుకోట్ల మంది సబ్‌స్క్రైబర్‌ల కోసం నాలుగు దశాబ్దాల కనిష్టమైన 8.1శాతానికి తగ్గించడం గతంలో చాలా మందిని నిరుత్సాహానికి గురి చేసింది. వాస్తవానికి 1977-78లో 8శాతంగా ఉన్న వడ్డీరేటు తర్వాత అతి తక్కువ రేటు మోడీ ప్రభుత్వ హయాంలో ప్రకటించబడింది. తాజా వడ్డీరేట్లలో మార్పులను ప్రకటించిన 6 నెలల తర్వాత రానున్న కాలంలో 6 కోట్ల మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ సొమ్ము జమకానుంది. మార్చి 2020లో ఇపిఎఫ్ఒ ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీరేటును



2018-19కి అందించిన 8.65 శాతం నుంచి 2019-20కి యేడేళ్ల కనిష్ట స్థాయి 8.5 శాతానికి తగ్గించిన విషయం విదితమే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.